


www.aksharamtelugudaily.com

# సుఖ అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

మంగళవారం 8 జూలై 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 102 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

### ఉమ్మడి జిల్లాలకు పార్టీ ఇన్‌చార్జీల నియామకం

పేర్లనుప్రకటించిన పిసిసి చీఫ్ మహేశ్ గౌడ్



# ప్రతి ఒక్కరూ రెండు మొక్కలు నాటాలి





### వనం పెంచితేనే మనం క్షేమంగా ఉంటాం వనమహోత్సవ కార్యక్రమంలో సిఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్,జూలై 7(: ప్రతి ఒక్కరూ విధిగా రెండు మొక్కలు నాటాలని, తల్లిలా వాటిని కాపాడడం వల్ల రాష్ట్రం పచ్చదనం సంతరించుకుంటుందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. వనం పెంచితేనే మనం క్షేమంగా ఉండగలుగుతామని చెప్పారు. రాజేంద్రనగర్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం బొటానికల్ గార్డెన్స్‌లో రుద్రాక్ష మొక్కనాటి వనమహోత్సవం కార్యక్రమాన్ని సిఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ రెండు మొక్కల చొప్పున నాటి వాటిని సంరక్షించాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. ప్రధానంగా తల్లులు మొక్కలు నాటితే తమ పిల్లలను చూసుకున్నట్లే జాగ్రత్తగా చూసుకుంటారని చెప్పారు. పిల్లలు కూడా తమ తల్లుల పేరుమీద మొక్కలు నాటి సంరక్షించాలన్నారు. మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దే కార్యక్రమం చేపట్టామని తెలిపారు. వెనుకబడిన

# పేదల సంక్షేమం లక్ష్యంగా పథకాలు

### పదేళ్లలో పేదలను విస్మరించిన కెసిఆర్
### సొంత ప్రయోజనాలు కాపాడుకున్న నేత
### జుక్కల్ పర్యటనలో మంత్రి కోమటిరెడ్డి



నిజామాబాద్,జూలై7: తెలంగాణ లో అమలు చేస్తున్న పథకాలు దేశానికే ఆదర్శమని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. ఈ పథకాలు పేదలకు చేరడంతో వారి జీవితాల్లో వెలుగులు నింపుతున్నాయని అన్నారు. గతంలో లాగా కాకుండా పేదలకు నేరుగా పథకాలు అందుతున్నాయని అన్నారు. నిజామాబాద్ జిల్లా కామారెడ్డి జుక్కల్ నియోజక వర్గంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన..పక్కనే కేసీఆర్ ఫార్మ్ హౌస్ ఉన్నా ఈ ప్రాంతం అభివృద్ధి జరగలేదని విమర్శించారు. డబుల్ బెడ్ రూంలు..



# నాకు కేటాయించిన శాఖలన్నీ ఆగమైనవే

### గత పదేళ్లలో అవినీతితో దోచుకున్నారు
### మంత్రి వాకిటి శ్రీహరి అసక్తికర వ్యాఖ్యలు

కరీంనగర్,జూలై7: తనకు కేటాయించిన శాఖలపై మంత్రి వాకిటి శ్రీహరి ఆశ్చర్యర వ్యాఖ్యలు చేశారు. గత పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో ఆగమైన శాఖలను తనకు ఇచ్చారని అన్నారు. ఐదు శాఖలూ ఆగమాగంగానే ఉన్నాయన్నారు. సోమవారం మీడియాతో ఆయన మాట్లాడుతూ.. 'ఇది అదృష్టమో.. దురదృష్టమో తెలియదు. పశుసంవర్ధక శాఖ గందరగోళంగా ఉంది. యువజన సర్వీసులు ఇస్తే నేనేం చేసుకోవాలి? గొర్రెలు, బర్రెలు ఇస్తే ఏం చేసుకోవాలి?అని అన్నారు. ఈ శాఖల్లో ఎంతగా అవినీతి జరిగిందో ప్రజలకు తెలియంది కాదు. ఇప్పుడీ శాఖలను సంస్కరించాలా లేక..అభివృద్ధి చేయాలా అన్నది



# కేసిఆర్ తెలంగాణ జాగీరా

### ఎందుకీ అహంకారం అంటే బండి ప్రశ్న
### మీడియాపై దాడి చేస్తే సహించమని హెచ్చరిక

జగిత్యాల,జూలై7: తెలంగాణ కేసీఆర్ జాగీరా అంటూ కేంద్ర మంత్రి బండి సంజయ్ ప్రశ్నించారు. కేసీఆర్ కొడుకు కెటిఆర్‌కు అహంకారం తగ్గలేదన్నారు. అధికారం పోయినా నిజాలు గుర్తించకుండా ఇంకా అహంకారం ప్రదర్శిస్తే కుదరదని అన్నారు. వాడు వీడు అని తిడితే కేసీఆర్ కుటుంబం కార్లను కూడా తిరగనివ్వమన్నారు. రాధాకృష్ణ రాసింది ముమ్మాటికీ వాస్తవమని బండి సంజయ్ స్పష్టం చేశారు. ఆంధ్రజ్యోతి సంస్థలపై బీఆర్ఎస్



# గర్భిణికి ఆర్మీ డాక్టర్ డెలివరీ

రైల్వే ప్లాట్‌ఫామ్‌పైనే డెలివరీ పూర్తి
డాక్టర్‌ను అభినందిస్తూ పలువురు ప్రశంసలు



# ఆస్పత్రుల ఆధునీకరణకు నిర్ణయం

### అధికారులతో సమీక్షలో మంత్రి దామోదర

హైదరాబాద్,జూలై7: తెలంగాణ ప్రభుత్వం ఆరోగ్య రంగాన్ని బలోపేతం చేయడంపై మరింత దృష్టి సారించింది. ముఖ్యంగా కొత్తగా నిర్మితమవుతున్న టిమ్స్ హాస్పిటల్స్‌తో పాటు- వరంగల్ సూపర్ స్పెషాలిటీ- హాస్పిటల్‌కి అత్యాధునిక వైద్య పరికరాలు, డయాగ్నస్టిక్ ఎక్విప్‌మెంట్, ఫర్నీచర్ కొనుగోలుకు సంబంధించి ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనరసింహ కీలక ఆదేశాలు జారీ చేశారు. సోమవారం సచివాలయంలో వైద్యశాఖ ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించిన మంత్రి, భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టు-కొని కొత్త -టె-క్నాలజీతో కూడిన ఎక్విప్‌మెంట్ కొనుగోలు చేయాలని సూచించారు. పేషెంట్లు- అధిక సంఖ్యలో వచ్చే నేపథ్యంలో, వారి అవసరాలకు తగ్గట్లు-గా ఫర్నీచర్, మెడికల్ పరికరాలు సమృద్ధిగా ఉండేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ప్రస్తుతం సీజనల్ వ్యాధులు ఎక్కువగా వ్యాపిస్తున్న తరుణంలో, పేషెంట్ల సంఖ్య పెరిగే అవకాశం ఉన్నందున, మెడిసిన్ నిల్వలు ముందుగానే సిద్ధంగా ఉంచాలని మంత్రి అధికారులకు స్పష్టంగా చెప్పారు. కనీసం మూడు నెలలకు



# ప్రతి ఒక్కరూ రెండు మొక్కలు నాటాలి

తరగతులకు మహిళలను ఆర్థికంగా ఎదగడమే తమ లక్ష్యమన్నారు. మహిళలు ఆర్థికంగా రాణిస్తేనే వారికి ఇంటితోపాటు రాష్ట్రంలో, దేశంలో ప్రాధాన్యత ఉంటుందని వెల్లడించారు. వారు ఆత్మ గౌరవంతో రాణిస్తే రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. ఈ క్రమంలో రాష్ట్రంలో ప్రతి తల్లి తమ ఇంట్లో రెండు మొక్కలు పెంచాలని సీఎం రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. వనం పెంచితేనే మనం క్షేమంగా ఉంటామన్నారు. తల్లులు మొక్కలు నాటితే పిల్లలను చూసుకున్నట్లే జాగ్రత్తగా సంరక్షిస్తారని చెప్పారు. పిల్లలు కూడా తమ తల్లుల పేరు మీదుగా మొక్కలు నాటి రక్షించాలని పేర్కొన్నారు. మహిళా సంఘాలతో బస్సులు కొనుగోలు చేయించి.. ఆర్టీసీలో అద్దెకు తీసుకున్నాం. స్వయం సహాయక సంఘాల్లో కోటి మందిని చేర్చాలని లక్ష్యం పెట్టుకున్నాం. ఒకప్పుడు సోలార్ పవర్ ప్రాజెక్టులు అంబానీ, అదానీ వంటి వారే ఏర్పాటు చేసేవారు. రాష్ట్రంలో మహిళలు ఈ ప్రాజెక్టులు ఏర్పాటు చేసే అవకాశం కల్పిస్తున్నాం. భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం మహిళలను చిన్నచూపు చూసింది. ఐదేళ్ల పాటు రాష్ట్ర మంత్రివర్గంలో ఒక్క మహిళకు కూడా చోటు- ఇవ్వలేదు. రాజీవ్‌గాంధీ తెచ్చిన మహిళా రిజర్వేషన్ల బిల్లు వల్లే మహిళలు అవకాశాలు అందిపుచ్చు కుంటున్నారని అన్నారు. భవిష్యత్తులో వారికి ఎమ్మెల్యే టికెట్లు ఇచ్చి గెలిపించే బాధ్యత కూడా తీసుకుంటామని రేవంత్‌రెడ్డి తెలిపారు.  జీవ వైవిధ్యాన్ని కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందని మంత్రి కొండా సురేఖ అన్నారు. మొక్కలు నాటి వాటిని రక్షిస్తేనే మానవాళికి మనుగడ ఉంటుందని చెప్పారు. దీంతో తర్వాత తరాలకు కూడా ఉపయోగం ఉంటు-ందని తెలిపారు. వన మహోత్సవాన్ని ఒక ఉద్యమంలా ముందుకు తీసుకెళ్లాలని కోరారు. కార్యక్రమంలో మంత్రి కొండ సురేఖ, స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, నాగర్ కర్నూల్‌ఎంపీ మల్లు రవి తదితరులు పాల్గొని మొక్కలు నాటారు. యూనివర్సిటీలోని అధికారులు స్థానిక ప్రజాప్రతినిధులు విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని ఇతర ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున మహిళలను తరలించారు.

# గర్భిణికి ఆర్మీ డాక్టర్ డెలివరీ

లక్నో,జూలై7(ఆర్ఎన్ఎ): ఉత్తర ప్రదేశ్‌లోని ఝాన్సీలో మనసుకు హత్తుకునే సంఘటన ఒకటి చోటు
చేసుకుంది. రైల్వే స్టేషన్‌లో నొప్పులతో బాధపడుతున్న గర్భిణికి ఓ ఆర్మీ డాక్టర్ డెలివరీ చేశాడు. అది కూడా హెయిర్ క్లిప్, కత్తి ఉపయోగించి ఆమెకు డెలివరీ చేశాడు. సదరు మహిళ పండంటి ఆడ బిడ్డకు జన్మనిచ్చింది. వివరాల్లోకి వెళితే.. ఓ గర్భిణి శనివారం పన్వేల్ – గోరఖ్‌పూర్ ఎక్స్‌ప్రెస్ రైలులో బరబంకీకి వెళుతోంది. రైలు ఝాన్సీ రైల్వే స్టేషన్‌కు సమీపిస్తున్న సమయంలో ఆమెకు నొప్పులు మొదలయ్యాయి.
ఈ విషయం రైల్వే అధికారుల దృష్టికి వెళ్లింది. ఈ నేపథ్యంలోనే ఓ లేడీ చెకింగ్ స్టాఫ్, ఆర్మీ డాక్టర్ రోహిత్ బచ్‌వాలా గర్భిణికి సాయం చేయడానికి రంగంలోకి దిగారు. వీరితో పాటు మరికొంతమంది కూడా సాయం చేయడానికి ముందుకు వచ్చారు. గర్భిణిని ఝాన్సీ రైల్వే స్టేషన్‌లో కిందకు దింపారు. ఆలస్యం చేస్తే ఇబ్బంది అవుతుందని భావించిన డాక్టర్.. గర్భిణికి ప్లాట్ ఫామ్‌పైనే కాన్పు చేయటం మొదలెట్టాడు. ఓ హెయిర్ క్లిప్, కత్తి సాయంతో విజయవంతంగా ఆమెకు ఆపరేషన్ పూర్తి చేశాడు. దీంతో ఆ గర్భిణి పండంటి ఆడబిడ్డకు జన్మనిచ్చింది. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఆ ఫొటోలపై స్పందిస్తున్న నెటిజన్లు.. గర్భిణికి కాన్పు చేసిన ఆర్మీ డాక్టర్‌పై ప్రశంసలు కురిపిస్తున్నారు. ఇక, రోహిత్ బచ్‌వాలా మీడియాతో మాట్లాడుతూ.. 'సరైన వైద్య పరికరాలు లేకపోవటంతో.. అందుబాటులో ఉన్న వాటితోటే డెలివరీ చేయాల్సి వచ్చింది. హెయిర్ క్లిప్, కత్తి సాయంతో డెలివరీ పూర్తయిందని చెప్పుకొచ్చాడు. అనంతరం తల్లీబిడ్డను అంబులెన్స్‌లో ఆస్పత్రికి తరలించారు. హైదరాబాదీ అయిన ఆర్మీ డాక్టర్  రోహిత్ బచ్‌వాలాను ఇండియన్ ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది మెచ్చుకున్నారు. రోహిత్ బచ్‌వాలా వృత్తికి సంబంధించి సమయస్ఫూర్తిని ప్రదర్శించారని, విధి నిర్వహణపట్ల తనకున్న నిస్వార్థమైన నిబద్ధతను చాటుకున్నారని కొనియాడారు. రోహిత్ బచ్‌వాలా ఈ నెల 5న ఝాన్సీలోని మిలిటరీ ఆస్పత్రిలో విధులు ముగించుకుని తన స్వస్థలం హైదరాబాద్‌కు వచ్చేందుకు ఝాన్సీ రైల్వేస్టేషన్‌కు చేరుకున్నారు. అక్కడ హైదరాబాద్‌కు వెళ్లే రైలు కోసం వేచి ఉండగా.. ఓ మహిళ పురిటి నొప్పులు భరించలేక అల్లాడుతుండటాన్ని గమనించి డెలివరీ చేశారు. ఎలాంటి పరికరాలు లేకున్నా కేవలం హెయిర్ క్లిప్, పాకెట్ నైఫ్‌తో డెలివరీ చేసి తల్లీబిడ్డల ప్రాణాలు కాపాడారు. దాంతో వైద్యుడిపై ప్రశంసల జల్లు కురుస్తోంది. తర్వాత తన రైలు రావడంతో డాక్టర్ రోహిత్ బచ్‌వాలా హైదరాబాద్‌కు బయలుదేరాడు. సమయానికి స్పందించి తల్లీబిడ్డల ప్రాణాలు నిలబెట్టిన ఆర్మీ డాక్టర్‌పై రైల్వే సిబ్బంది, ప్రయాణికులు ప్రశంసలు కురిపించారు. ఈ విషయం తెలుసుకున్న ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది కూడా తాజాగా ఆయనను మెచ్చుకున్నారు.

# మొక్కల పెంపకం మన బాధ్యత కాదా ?

మొక్కలు నాటడం, సంరక్షించడం నిత్యకృత్యంగా కావాల్సిన కార్యక్రమాన్ని ప్రజలు మరిచి పోయారు. గతంలో చెరువుల,పొలంగట్లు, ఖాళీ ప్రదేశాల్లో మొక్కలు నాటడం విధిగా భావించేవారు. రైతులు నిత్యం ఏదో ఒక మొక్కను నాటుతూపచ్చదనానికి పాటుపడేవారు. కానీ కాలం మారింది. ప్రజల జీవన విధానం మారింది. దీంతో పర్యావరణ రక్షణకు అవసరమైన మొక్కలను పెంచడం మానేశారు. దీనికితోడు వెనకటికి పెంచిన మొక్కలను తెగనమ్ముతున్నారు. దీంతో గ్రామాలన్నీ ఎడారులుగా మారుతు న్నాయి. మొక్కలు పెంచడం కూడా ప్రభుత్వానిదే బాధ్యత అన్నట్లుగా తయారయ్యింది.ఇందులో తమ ప్రమేయం లేదన్నట్లుగా ప్రజలు మిన్నకుండిపోతున్నారు. వాతవరణ ప్రతికూలతలు అనుభవంలోకి వస్తున్నా..మొక్కలను పెంచడం, చెరువులను సంరక్షించడం వంటి పనులు మానేశారు. సముద్రతీరంలో ఉండే మడ అడవులను కూడా ధ్వంసం చేసిన చరిత్రకొందరిది. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ప్రజలు మొక్కల పెంపకంపై పెద్దగా శ్రద్ధ చూపడం లేదు. అడవుల నరికివేత కారణంగా గ్రామాల్లో కోతులు స్వైర విహారం చేస్తున్నాయి. పంటలను నాశనం చేస్తున్నాయి. దీంతో పంటలను కాపాడుకునేందుకు రైతులు నానా తంటాలు పడుతున్నారు. మొక్కలు పెంచితే కొతులు వస్తాయని కొత్త సిద్దాంతం ఇప్పుడు వల్లె వేస్తున్నారు. దీంతో పొలంగట్ల వద్ద కూడా ఉన్నచెట్లు మాయం అవుతున్నాయి. అడవులతో పాటు, కొండలు,గుట్టలను కూడా నేలమట్టం చేసేస్తున్నారు. దీంతో పర్యావరణ విధ్వంసం జరుగుతున్నా పట్టించుకోవడం లేదు. ఈ కక్రమంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన  వనమహోత్సవం సోమవారం నుంచి మొదలు అయ్యింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అటవీశాఖ మంత్రి కొండా సురేఖతో కలిసి హైదరాబాద్‌లోని రాజేంద్రనగర్‌లో అధికారికంగా ప్రారంభించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనూ హరితహారం విరివిగా చేపట్టారు. ఎవు కార్యక్రమం చేపట్టినా మార్పు రావడం లేదు. ఎందుకంటే ఉద్యమంగా మొక్కల పెంపకం సాగితే తప్ప మార్పు కనిపించదు. ఇకపోతే వన మహోత్సవానికి అటవీశాఖ అధికారులు నెల రోజుల నుంచి తీవ్ర కసరత్తు చేస్తున్నారు. ఇతర శాఖల ఉన్నతాధికారుల సమన్వయంతో మొక్కలు నాటే కార్యక్రమాన్ని విజయ వంతంగా పూర్తిచేయాలని ప్రణాళికలు రూపొందించారు. వర్షాలు కురుస్తున్న ప్రాంతాల్లో మొక్కలు నాటే నాటేందుకు సిద్ధమయ్యారు. ఈ ఏడాదిలో వనమహోత్సవంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 18.02 కోట్ల మొక్కలు నాటాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. గతంలో మాదిరిగా కాకుండా నాటిన ప్రతి మొక్కను బతికించడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని ముందస్తు ప్రణాళికలు తయారు చేశారు. ముఖ్యంగా నాటిన మొక్కలకు నీటి సదుపాయం విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని భావిస్తున్నారు. గతంలో నాటిన మొక్కలు చనిపోతే వాటి స్థానంలో కొత్త మొక్కలు నాటేవారు. ఒకప్పుడు ఎక్కడ చూసినా వేప, తుమ్మ, మామిడి, మర్రి,రావి ఈత వంటి చెట్లు ఎక్కడపడితే అక్కడ దర్శనం ఇచ్చేవి. కానీ కాలక్రమంలో ఉన్నవి నరికివేయగా, కొత్తగా మొక్కలునాటే పద్ధతని ప్రజలు మరచిపోయారు. ఇరు తెలుగు రాష్ట్రాల్లో అను వృక్ష జాతులకు చోటు లేకుండా చేశాయి. కలుపు మొక్కలు, విదేశీ జాతులను తొలగించి, కొత్తగా మళ్లీ మన నేలలకు అనువైన మనజాతి మొక్కలను నాటాల్సిన అవసరం ఎంతైనా ఉంది. సాంప్రదాయ స్థానిక మొక్కలను పునరుద్ధరించడానికి, బదులు ఏటా నిర్లక్ష్యం చేస్తున్నారు. కలప, అటవీ పండ్లు, అటవీ పూల జాతులు, వివిధ రకాల వెదురు జాతులను నాటాలని ప్రణాళిక రూపొందించినా అమలు కావడం లేదు.  ఇకపోతే తెలంగాణలో రైతులకు వ్యక్తిగత ఆదాయానిచ్చే పండ్ల మొక్కలు పెద్ద ఎత్తున నాటేందుకు పంపిణీ చేస్తున్నారు. ఇంటి ఆవరణంలో పెంచే మొక్కలకు ప్రాధాన్యత ఇవ్వనున్నారు. ప్రధానంగా పండ్ల మొక్కల
ను ఎక్కువగా పంపిణీ చేయనున్నారు. ప్రభుత్వ స్థలాల్లో పూల మొక్కలు నాటేందుకు చర్యలు తీసుకో నున్నారు. జూలై, ఆగస్టు మాసాల్లో మొక్కలు నాటే లక్ష్యం పూర్తి చేస్తేనే, వర్షాకాలం పూర్తయ్యేనాటికి నాటిన మొక్కలు దాదాపు 90 శాతంకు పైగా బతుకుతాయని అటవీ అధికారులు అంచన వేస్తున్నారు. ఈ సారి వంద శాతం మొక్కలు నాటాలని టార్గెట్ పెట్టుకున్నట్లు అధికారులు పేర్కొంటున్నారు. నాటే మొక్కలను ఇతర ప్రాంతాల నుంచి తీసుకొచ్చి నాటకుండా అదే గ్రామంలో వన నర్సరీల ద్వారా పెంచిన మొక్కలు నాటే అలవాటును ప్రజల్లో ప్రోత్సహించడం అవసరం. మొక్కలు నాటే కార్యక్రమం, వాటిని పెంచేందుకు స్థానిక ప్రజా ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు, ప్రకృతి ప్రేమికులను భాగస్వాములుగా కాలవాల్సి ఉంది. ప్రతి ఒక్కరు మొక్కలు నాటే విధంగా ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమాలు చేపట్టాలి. ఇంటి పేరట్లో గులాబీ, మందార, సీతాఫలం, జామ, ఉసిరి, అల్లనేరేడు, మునగ, కానుగ, తులసి, ఈత మొక్కలతో పాటు- పలు ఔషద మొక్కలు, పూల మొక్కలను పంపిణీ చేసి ప్రజలు పెంచేలా చేయాలి. పూల మొక్కలను ప్రభుత్వ స్థలాలు, రహదారులకు ఇరువైపులా, పొలం, చెరువు గట్లు-, ప్రభుత్వ కార్యాలయాలు, ప్రైవేటు సంస్థలు, పరిశ్రమలు, కమ్యూనిటీ కేంద్రాలు, వైద్య శాలలు, అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ, ప్రైవేటు- పాఠశాలలు, కళాశాలల ఆవరణల్లో వివరివిగా నాటాలి. ముఖ్యంగా విద్యార్థులను మొక్కలు నాటేలా కార్యక్రమం చేపట్టాలి.  ఈత, తాటి, వేప, చింత, కుంకుడు మొక్కలు నాటించేందుకు ఏటా చర్యలు చేపట్టాలి. పెద్ద ఎత్తున మొక్కలు నాటిన వారిని గుర్తించి



ప్రోత్సాహకాలు ఇవ్వడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు పెద్దపీట వేయవచ్చు. ఇకపోతే తెలంగాణలో వనమహోత్సవంలో గ్రామీణాభివృద్ధి శాఖ ఇతర శాఖల కంటే ఎక్కువ మొక్కలు నాటనుంది. ఈ శాఖ పరిధిలో 7 కోట్ల మొక్కలు నాటేందుకు లక్ష్యంగా పెట్టుకుంది. ఇప్పటి వరకు 2.30 కోట్ల మొక్కలు నాటేందుకు కావాల్సిన గుంతలను సిద్ధం చేసి ఉంచారు. ఇంటింటికి ఆరు మొక్కల చొప్పున మొక్కలు పంపిణీ చేయనున్నారు. ఆగస్టు చివరి నాటికి మొక్కలు నాటే కార్యక్రమాన్ని పూర్తి చేయాలని ఆ శాఖ మంత్రి సీతక్క అధికారులను ఆదేశించారు. ఈ సారి తాటి, ఈత మొక్కలు నాటేందుకు పెద్దపీట వేశారు. అత్యధికంగా ఈ సంవత్సరం 25 లక్షల మొక్కలు తాటి, ఈత మొక్కలు నాటనున్నారు. అంతే కాకుండా రైతులకు వ్యక్తిగతంగా ఆదాయాన్ని సమకూర్చే పండ్లతోటల మొక్కలు నాటేందుకు తొలి ప్రాధన్యత కల్పించారు. 22 వేల ఎకరాల విస్తీర్ణంలో మొక్కలు పెంచనున్నారు. ప్రజల్లో చైతన్యం తీసుకుని వచ్చేందుకు గ్రామాల వారీగా కార్యక్రమలు చేపడితే మంచి ఫలితం ఉంటుంది. తెలుగు రాష్ట్రాల్లో ఇందుకు కార్యచారణ తో ముందుకు సాగాలి.

### అటవీ సంపదను పునరుద్దరణ

### ప్రతి ఒక్కరూ కనీసం 20 మొక్కలు నాటాలి

రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం ప్రకారం పచ్చదనాన్ని 33 శాతానికి చేరాలంటే జిల్లాలో ప్రతి ఒక్కరూ 20 మొక్కలు నాటాల్సి ఉంటుందని అధికారులు తెలిపారు. ఈసారి వర్షాలు అంచనాలకు తగ్గట్లుగా కురిస్తే నాటిన మొక్క ల్లో 70నుంచి 80శాతం మొక్కలు బతికే వీలుంది. ఈసారి భారీగా మొక్కలు నాటేందుకు నర్సరీల్లో మొక్కల పెంపకాన్ని ప్రభుత్వం భారీగా చేపట్టింది. గ్రామాలు, పట్టణాల్లో చైతన్యవంతులైన ప్రజలు మొక్కలు నాటే కార్యక్రమంలో భాగస్వాములైతే సంకల్పం నెరవేరినట్లేనని అధికారులు భావిస్తున్నారు. కేవలం ప్రభుత్వం ద్వారానే ఇది విజయవంతం కాదని, ప్రజల
భాగస్వామ్యం కూడా అవసరమని అటవీ అధికారులు అన్నారు. అటవీశాఖ అధికారుల నిర్లక్ష్యం మూలంగా చాలా చోట్ల అడవి తగ్గిపోయింది. పచ్చదనం కాస్తా కనుమరుగై మైదానాలను తలపిస్తోంది. కామారెడ్డి జిల్లా అంటే ఒకప్పుడు సువిశాల అటవీ ప్రాంతం ఇప్పుడు కాస్తా అడవి హరించుకుపోవడంతో వర్షాలు లేక ఏటా అక్కడక్క డ అల్ప వర్షాపాతం సైతం నమోదు అవుతోంది. అటవీ సంపదను పునరుద్ధరించి ఇలాంటి పరిస్థితులను అధిగమించడానికి ప్రభుత్వాలు మొక్కలు నాటే కార్యక్రమాలను అమలు చేస్తున్నాయి. ఏటా లక్షలాది మొక్కలను నాటుతూ పల్లెల్లో పచ్చదనం వెల్లివిరిసే లా చూస్తోంది. టేకు మొక్కలతో పాటు వివిధ రకాల పూలు, పండ్ల మొక్కలు, యూకలిప్టస్, కానుగ, వేప, జామాయిల్ తదితర రకాల మొక్కలు కొద్ది రోజుల్లోనే నాటేందుకు సిద్ధం కానున్నాయి.  మొక్కలు నాటడంలో కొన్ని శాఖలు విఫలం అయ్యాయనే ఆరోపణలు ఉన్నాయి. ఈసారి మా త్రం అలాంటివి పునరావృతం కాకుండా పటిష్టవంతమైన
చర్యలు తీసుకుంటున్నారు. నాటిన మొక్కలను బతికించుకునేందుకు ప్రభుత్వం ఈసారి ప్రత్యేకంగా దృష్టి సారించింది. వానలు సంవృద్ధిగా కురిసే అవకాశం ఉందన్న అంచనాల నేపథ్యంలో నాటిన మొక్కలకు జీవం పోసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్లకు ప్రభుత్వం నుంచి ఆదేశాలు వచ్చాయి.

## ఆస్పత్రుల ఆధునీకరణకు నిర్ణయం

సరిపడా మందులు సెంట్రల్ మెడిసినల్ స్టోర్లలో నిల్వ ఉండేలా చూడాలని టీ-జీఎంఎస్ఐడీసీ అధికారులకు సూచించారు.
ప్రతి పీహెచ్‌సీలో పేషెంట్ల నుంచి శాంపిల్స్ సేకరించి, 24 గంటల్లోగా రిపోర్టులు అందించే విధంగా -టె-స్టింగ్ వ్యవస్థను బలోపేతం చేయాలని మంత్రి ఆదేశించారు. ఒక్కో పరీక్ష కోసం పేషెంట్లు- బయటికి వెళ్లాల్సిన పరిస్థితి ఉండకూడదన్నారు. డయాగ్నస్టిక్స్ హబ్‌లలో అన్నిరకాల -టె-స్టులు, స్కాన్ల సౌకర్యం అందుబాటు-లో ఉండాలని మంత్రి స్పష్టం చేశారు. ప్రతి మెడికల్ కాలేజీలో సీటీ- స్కాన్ యంత్రాలు ఇప్పటికే అందుబాటు-లోకి తీసుకురాగలిగామని, ఇప్పుడు ఎంఆర్ఐ యంత్రాల ఏర్పాటు- కోసం ప్రభుత్వం నిధులు కేటాయించిందని మంత్రి గుర్తు చేశారు. వీటి కొనుగోలు, ఇన్‌స్టాలేషన్ పక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఇప్పటికే ప్రతి జిల్లాలో మెడిసినల్ స్టోర్లను ఏర్పాటు- చేశామని, వాటికి శాశ్వత భవనాల నిర్మాణం కోసం నిధులు కేటాయించామని మంత్రి వెల్లడించారు. నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

## పేదల సంక్షేమం లక్ష్యంగా పథకాలు

దళితుణ్ణి సీఎం చేస్తానని నమ్మించి కేసీఆర్ పదేళ్లు మోసం చేశారని ఫైర్ అయ్యారు. సొంత కుటుంబం బాగు చూసుకున్న కెసిఆర్,ప్రజల బాగోగులను విస్మరించారని అన్నారు. ఉద్యోగాలు ఇస్తానన్న కేసీఆర్ గత పదేళ్లు.. తన కుటుంబ సభ్యులకు మాత్రమే కొలువులు ఇచ్చుకున్నారని అన్నారు.   రేవంత్ నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ సంవత్సరంలోపే  60 వేల ఉద్యోగాలు ఇచ్చింది. రానున్న రెండేళ్లలో 2 లక్షల ఇందిరమ్మ ఇళ్ల నిర్మిస్తాం. తెలంగాణ స్కింలు దేశానికి ఆదర్శం. హరీష్ రావువి తప్పుడు ప్రచారాలు.  ఇది పేదల ప్రభుత్వం అన్నారు. వెనుకబడ్డ  జుక్కల్ నియోజక వర్గాన్ని అభివృద్ధి చేస్తాం. జుక్కల్ నియోజక వర్గంలో రూ.165 కోట్లతో పూర్తి స్థాయి రోడ్లు నిర్మిస్తాం.  వెనుకబడ్డ జుక్కల్ నియోజక వర్గం అభివృద్ధి అయితేనే నిజమైన అభివృద్ధి జరిగినట్లు అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి భాగోలేకపోయినా అభివృద్ధి పనులు చేస్తున్నాం. విద్యా, వైద్యంపై దృష్టిపెట్టాం. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమం కోసం పని చేస్తుంది. సీఎం రేవంత్, మంత్రి ఉత్తమ్ సహకారంతో లెండి, నాగమడుగు ప్రాజెక్టుల పనులు పూర్తి చేస్తాం. 9 రోజుల్లో 9 వేల కోట్ల రైతు భరోసా ఇచ్చాం.  నియోజక వర్గంలో వారం రోజుల్లో రూ. 20 కోట్ల వ్యయంతో 6 సబ్ స్టేషన్లు మంజూరు చేస్తామని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి చెప్పారు. బిఆర్ఎస్ నేతలు విమర్శలుమానాలని లేకుంటే ప్రజలు బుద్ధి చెప్పడం ఖాయమని అన్నారు. అదేపనిగా విమర్శలు చేస్తే వారి అరాచకాలు ప్రజలు మరచిపోరని అన్నారు. అందుకే వారు ఎంత తక్కువగా మాట్లాడితే అంత మంచిదన్నారు. వివిధ స్కామ్‌లు చేసి ప్రజలను, తెలంగాణను దగా చేశారని అన్నారు.

## కేసీఆర్ తెలంగాణ జాగీరా

శ్రేణులు దాడులు చేసే అవకాశం ఉన్నట్లు వచ్చిన వార్తలపై కేంద్ర మంత్రి బండి సంజయ్ స్పందించారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. ఆంధ్రజ్యోతి రాసిన కథనం వాస్తవమని..అన్నారు. తెలంగాణకు ముందు తెలంగాణ తరువాత కేసీఆర్ కుటుంబ ఆస్తులు ఎంత అని ప్రశ్నించారు. కేసీఆర్ కుటుంబానికి వేలకోట్ల ఆస్తులు ఎక్కడి నుంచి వచ్చాయన్నారు. కేసీఆర్ కుటుంబం తెలంగాణ ఉద్యమంలో ఎన్ని లాఠీ దెబ్బలు తిన్నదంటూ కేంద్రమంత్రి ప్రశ్నల వర్షం కురిపించారు. నా కుమారుడు కాస్ట్లీ బట్టలు వేసుకుంటే కేటీ-ఆర్ ఓర్వలేకపోయారు. నా కుమారుడు స్థాయి కంటే కేటీఆర్‌ది తక్కువ స్థాయి. కేసీఆర్ ఉద్యమం చేయకపోయినా ఆంధ్రజ్యోతి రాసింది. కేసీఆర్ తాగి ఫామ్‌హౌస్‌లో పడుకుంటే ఉద్యమాన్ని మీడియా నడిపింది. అప్పుడు ఆంధ్రజ్యోతి మంచిది అయింది. ఇప్పుడు చెడ్డది అయిందా. తెలంగాణ రావాలని కేసీఆర్‌కు మద్దతు తెలిపిన ఏబీఎన్ మీద దాడి చేసి చూడు నీ బీఆర్ఎస్ భవన్‌ను ఏం చేస్తామో తెలుస్తుంది' అంటూ మాస్ వార్నింగ్ ఇచ్చారు. దాడి చేస్తే ఊరుకోమని హెచ్చరించారు. బీఆర్ఎస్‌కు ఛానల్ ఉందని.. ఆ ఛానల్‌కు చుక్కలు చూపిస్తామంటూ వార్నింగ్ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేతగాని స్థాయిలో ఉందని కేంద్రమంత్రి బండి విరుచుకుపడ్డారు. కాంగ్రెస్‌కు కేసీఆర్ కుటుంబం మీద ఎందుకు అంత ప్రేమ ఉందని నిలదీశారు. కేసీఆర్ కుటుంబాన్ని ఎందుకు అరెస్టు చేయడం లేదని కేంద్రమంత్రి బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోవైపు ఈ వ్యవహారంపై బీజేపీ నూతన అధ్యక్షులు రామచందర్ రావు కూడా స్పందించారు. బీఆర్ఎస్ నేతలు బరితెగించి వ్యవహరిస్తున్నారని
మండిపడ్డారు. మీడియా సంస్థలపై దాడి చేశారో ఖబడ్దార్.. టీ- న్యూస్ అంతు చూస్తామంటూ హెచ్చరించారు.

## నాకు కేటాయించిన శాఖలన్నీ ఆగమైనవే

కూడా సమస్యగానే ఉందన్నారు. అయితే ఇవి సంస్కరించుకుంటూనే ముందుకు వెళ్లాల్సిఉందన్నారు. ఆయన ఈ వ్యాఖ్యలుచేస్తున్నప్పుడు మంత్రి పొన్నం కూడా వేదికపైనే ఉన్నారు. అంతకు ముందు కరీంనగర్‌లో క్రీడా పాఠశాలలో ఏర్పాటు- చేసిన సభలో మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ.. క్రీడా పాఠశాలల అంతర్గత పోటీలు నిర్వహిస్తామని వెల్లడించారు. కరీంనగర్ అంబేద్కర్ స్టేడియంలో సింథటిక్ ట్రాక్ ఏర్పాటు చేస్తామన్నారు. కబడ్డీ, హ్యాండ్ బాల్ కోర్టుల ఏర్పాటు-కు చర్యలు తీసుకుంటామని చెప్పారు. హకీంపేట్, కరీంనగర్, ఆదిలాబాద్‌లో క్రీడా పాఠశాలలు ఏర్పాటు- చేస్తామన్నారు. కరీంనగర్ క్రీడా పాఠశాలను ఇంటర్ వరకు అప్‌గ్రేడ్ చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో మంత్రి పొన్నం తదితరులు పల్గొన్నారు.

## ఉమ్మడి జిల్లాలకు పార్టీ ఇన్‌చార్జీల నియామకం

హైదరాబాద్,జూలై7: సంస్థాగత నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేసేందుకు ఉమ్మడి జిల్లాల వారీగా ఇంఛార్జ్‌లను టీ-పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్  నియమించారు. సోమవారం జిల్లా ఇంఛార్జ్‌లతో జూమ్ మీటింగ్ నిర్వహించారు. ఈ సమావేశంలో ఏఐసీసీ ఇంఛార్జ్ మీనాక్షి నటరాజన్, టీ-పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, 10 ఉమ్మడి జిల్లాల ఇంఛార్జ్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విధి విధానాలను మీనాక్షి వెల్లడించారు. త్వరలో గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు కమిటీల నిర్మాణం ఉంటుందని చెప్పారు. వెంటనే రంగంలోకి దిగాలని ఏఐసీసీ ఇంఛార్జ్ ఆదేశాలు జారీ చేశారు. ఇప్పటికే పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులను టీ-పీసీసీ చీఫ్ నియమించిన విషయం తెలిసిందే. ఇప్పుడు తాజాగా ఉమ్మడి జిల్లా ఇంఛార్జ్‌లను టీ-పీసీసీ చీఫ్ ప్రకటించారు. ఉమ్మడి జిల్లాల ఇంఛార్జ్‌లుగా  వంశీచంద్ రెడ్డి – ఖమ్మం, సంపత్ కుమార్ – నల్లగొండ, అడ్లూరి లక్ష్మణ్ – వరంగల్,పొన్నం ప్రభాకర్ – మెదక్, జగ్గారెడ్డి – హైదరాబాద్, కుసుమ కుమార్ – మహబూబ్‌నగర్, అనిల్ యాదవ్ – ఆదిలాబాద్, అద్దంకి దయాకర్ – కరీంనగర్, అజ్మతుల్లా హుస్సేన్ – నిజామాబాద్‌కు నియమితులయ్యారు.

## గ్రామాల్లో పచ్చదనం నెలకొనాలి

కామారెడ్డి,జూలై7: వాతావరణంలో అసమానతలు తొలగించేందుకు పర్యావరణాన్ని రక్షించడంలో మొక్కలు పెంపకం తప్పనిసరి అని కాంగ్రెస్ నేత, మాజీమంత్రి  షబ్బీర్ అలీ తెలిపారు. పర్యావరణ హితం కోసం మొక్కలు నాటడడంలో ప్రతి ఒక్కరూ మమేకం కావాలని అన్నారు. ఇది
లాభాపేక్ష లేని కార్యక్రమంగా చూడాలన్నారు. వర్షాలు సకాలంలో రావాలన్నా ప్రజలంతా  మొక్కల పెపంపకంలో భాగస్వాములు కావాలన్నారు. అధికారులు,ప్రజాప్రతినిధులు ఏదైనా గ్రామాన్ని దత్తతగా భావించి పెద్ద ఎత్తున మొక్కలు నాటాలని అన్నారు. వ్యాపార దృక్పథంతో చూడకుండా సమాజానికి ఏదైనా పది కాలాల పాటు మేలు కలిగేలా ఉండే ఇలాంటి కార్యక్రమంలో భాగస్వాములు కావాలని కోరారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న వనమహోత్సవం కార్యక్రమంలో పాల్గొని భావితరాలకు పచ్చదనం, ఆరోగ్యకర సమాజాన్ని అందించాలని అన్నారు. నేషనల్ హైవే అథారిటీ వారికి అటవీ శాఖ వారు మొక్కలు నాటడం చేపడుతారని తెలిపారు. 56 కి.మీ పొడవున్న నేషనల్ హైవే వెంబడి మొక్కలు పెద్ద ఎత్తున నాటడం జరుగుతుందని తెలిపారు. ఇకపోతే ప్రతీ గ్రామంలో నర్సరీలను ఏర్పాటు చేసి మొక్కలను పెంచుతున్నారని అన్నారు. ప్రతీ గ్రామంలో ఈజీఎస్ అధికారులతో నర్సరీలను ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ప్రతీ గ్రామంలో స్థలాలను ఎంపిక చేస్తున్నామన్నారు.

# సోలార్ విద్యుత్ ప్లాంట్ నిర్మాణానికి పటిష్ట చర్యలు

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**పీఎం కుసుమ్ పథకం అమలు పై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి ప్రతినిధి, జూలై 07 అక్షరం న్యూస్**

సోలార్ విద్యుత్ ప్లాంట్ నిర్మాణానికి పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి సమీకృత జిల్లా కలెక్టరేట్ లో పీఎం కుసుమ్ పథకం అమలు పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి పిఎం కుసుమ్ పథకం క్రింద రైతులు లేదా రైతు సహకార సంఘాలు వారి భూమిలో 500 కిలో వాట్ల నుంచి 2 మెగావాట్ల వరకు సోలార్ విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్లు ఏర్పాటు చేసుకుని విద్యుత్ సంస్థలకు ఉత్పత్తి చేసిన విద్యుత్తు ను అమ్మడం ద్వారా నెల నెలా ఆదాయం పొందవచ్చని తెలిపారు. మన జిల్లాలో 4 రైతు సహకార సంఘాల ద్వారా పీఎం కుసమ్ సోలార్ విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు ఒప్పందాలు పూర్తి చేసుకున్నామని తెలిపారు. 9 నెలల కాలంలో 4 చోట్ల 1 మెగా వాట్ చెప్పిన సోలార్ విద్యుత్తు ఉత్పత్తి ప్లాంట్ నిర్మాణం పూర్తి చేయాలని, ఇక్కడ ఉత్పత్తి చేసే విద్యుత్తు ఎన్.పి.డి.సి.ఎల్ కు విక్రయించడం జరుగుతుందని అన్నారు. టీజీ రెడ్కో నోడల్ ఏజెన్సీ సోలార్ విద్యుత్ ప్లాంట్ నిర్మాణం జరుగుతుందని అన్నారు. మార్కెట్ లో తక్కువ ఖర్చుతో సోలార్ విద్యుత్ ప్లాంట్ నిర్మాణం చేసేందుకు గల అవకాశాలను పరిశీలించి నివేదిక అందించాలని కలెక్టర్ తెలిపారు. నాణ్యత అంశంలో రాజీ పడకుండా చూడాలని, టాప్ 10 కంపెనీల ప్రతినిధులతో ఏర్పాటు చేసే కార్యాచరణ తయారు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.ఆసక్తి గల కంపెనీల నుంచి టెండర్లు ఆహ్వానించి, సోలార్ విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ నిర్మాణం, నిర్వహణ కు ఒప్పందం చేసుకోవాలని, ఈ ప్రక్రియ కు పకడ్బందీ మార్గదర్శకాల తయారు చేయాలని అన్నారు. సోలార్ విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ నిర్మాణం కోసం భూమి లెవెలింగ్ పనులు ప్యాక్స్ పూర్తి చేయాలని అన్నారు. విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ నిర్మాణం కోసం నాబార్డు ద్వారా రుణాలు అందిస్తామని అన్నారు. పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలి యోజన పథకం క్రింద ఇంటి పై సోలార్ విద్యుత్ ప్యానల్ ఏర్పాటు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఒకే కాలనీలో వందల మంది లబ్ధిదారులు ఇంటి పై ప్యానెల్స్ ఏర్పాటు ముందు వస్తే కలెక్టరేట్ నుంచి అదనంగా 10 వేల రూపాయల సబ్సిడీ అందిస్తానని కలెక్టర్ హామీ ఇచ్చారు. జూలై నెలాఖరు వరకు పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలి యోజన పథకం క్రింద ఆసక్తి గల లబ్దిదారుల ఎంపిక పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు.ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య, జిల్లా సహకార అధికారి శ్రీమాల, సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నా

## మంగపేట మండలం కమలాపురం గ్రామ బీఆర్ఎస్ పార్టీ నాయకులు

మహబూబాబాద్ జిల్లా గంగారం జూలై 7(అక్షరం న్యూస్)

ఈరోజు ములుగు జిల్లా కేంద్రంలో ప్రశ్నించే గొంతుకలపై దాడులకు నిరసనగా మరియు పాత్రికేయులపై భౌతిక దాడులకు నిరసనగా శాంతియుత వాతావరణం లో నిరసన కార్యక్రమాన్ని తెలియజేయడానికి బయలుదేరుతున్న ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు గారిని ముందస్తుగా అరెస్టు చేయడాన్ని అలాగే ములుగు జిల్లా మాజీ చైర్ పర్సన్ ములుగు నియోజకవర్గం ఇంచార్జి శ్రీమతి బడే నాగజ్యోతి గారిని ములుగులో అరెస్ట్ చేయటం మేము తీవ్రంగా ఖండిస్తున్నాము తెలంగాణ తొలి ముఖ్యమంత్రి వర్యులు

గౌరవనీయులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు ప్రవేశపెట్టిన ప్రతి ఒక్క పథకము తెలంగాణ రాష్ట్రంలో ప్రతి ఇంటికి చేరాయి ఇప్పుడు ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇల్లు గాని రాజీవ్ యువ వికాసం కాంగ్రెస్ కార్యకర్తలకు మాత్రమే చెందుతున్నాయి పథకాలు అనేవి గ్రామసభలు నిర్వహించి అందులో పేదవారికి అందజేయాలి కానీ ఇప్పుడు ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామ సభలో పెట్టకుండా ఇందిరమ్మ కమిటీ అనే ఒక కమిటీని వేసుకొని కాంగ్రెస్ కార్యకర్తలకు మాత్రమే ఇందిరమ్మ ఇండ్లు రాజీవ్ యువ వికాసం పేర్లు నమోదు చేసుకొని నియంత పాలన కొనసాగిస్తున్నారు ఇదేమిటి అని ప్రశ్నించిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలపై బోగస్ కేసులు నమోదు చేస్తూ హౌస్ అరెస్టు చేయటం సిగ్గుచేటు కాంగ్రెస్ ప్రభుత్వం ఎలక్షన్ లకి ఆరు గ్యారంటీల పథకము 420 పథకాలు చూపించి ప్రజలను మోసం చేసి ఈ రోజున ప్రభుత్వం ఏర్పరచుకొని రైతులను నిరుద్యోగులను మహిళలను విద్యార్థులను ఇలా చెప్పుకుంటూ పోతే తెలంగాణ రాష్ట్ర ప్రజలను మొత్తాన్ని మోసం చేశారు కాంగ్రెస్ ప్రభుత్వ నియంత పాలనను తీవ్రంగా ఖండిస్తు ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చేన్నురి వెంకటేశ్వర్లు యూత్ ప్రధాన కార్యదర్శి దుర్గం సాంబయ్య సోషల్ మీడియా జనగం రవి ఇర్ప తదితరులు పాల్గొన్నారు



# పూచికత్తు లేకుండా 10 కోట్ల వరకు రుణాలు

## జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు రామచందర్

**పెద్దపల్లి టౌన్ జూలై 7 అక్షరం న్యూస్**

బడుగు బలహీన వర్గాలకు చెందిన ఒత్సాహికులను పారిశ్రామికవేత్తలుగా ఎదిగేందుకు క్రెడిట్ గ్యారెంటీ ఫండ్ ట్రస్ట్ ఫర్ మైక్రో అండ్ స్మాల్ ఎంటర్ప్రైజ్ పథకం ద్వారా లక్ష రూపాయల నుండి ఐదు కోట్ల వరకు ఎటువంటి పూచికత్తు లేకుండా రుణాలు అందించేందుకు కేంద్ర ప్రభుత్వం మీ పథకాన్ని తీసుకువచ్చినట్లు జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రామచందర్ తెలిపారు. సోమవారం పెద్దపెల్లి పట్టణంలోని రంగంపల్లి లో గల ఎం కె ఆర్ బ్యాంకెట్ హాల్లో నిర్వహించిన సిజిటిఎంఎస్ఈ అవగాహన సదస్సులో ముఖ్య అతిథిగా ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన ఈ పథకంను సద్వినియోగం చేసుకొని బడుగు బలహీన వర్గాలకు చెందిన వారు పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలని అన్నారు. లాభసాటి యూనిట్ ను నెలకొల్పుకొని పదిమందికి ఉపాధి కల్పించేందుకు ఉపయోగపడే ఈ పథకంను ప్రతి ఒక్కరు సద్వినియోగపరుచుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో %వీంవ% నేషనల్ ఎజీఎం మూర్తి, %ఎంఎవ% డిప్యూటీ డైరెక్టర్ దశరథ్, ఇండస్ట్రియల్ ఏ డి కీర్తి కాంత్, ఎం ఎస్ ఎం ఈ ఎన్జీవో మస్తాన్ ఖాన్, ఎల్ డి ఎం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కెనరా బ్యాంక్,




గాయత్రి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్, పంజాబ్ నేషనల్ బ్యాంకు, హెచ్డిఎఫ్సి, ఎస్బిఐ ,బ్యాంక్ ఆఫ్ బరోడా, ఇండియన్ బ్యాంక్,పలు బ్యాంకులకు చెందిన అధికారులు, తదితరులు పాల్గొన్నారు

# తల్లాడలో పద్మశ్రీ అవార్డు గ్రహీత మందా కృష్ణమాదిగ జన్మదిన వేడుకలు..

**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జూలై 7 /తల్లాడ (అక్షరంన్యూస్)**

పద్మశ్రీ అవార్డు గ్రహీత, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందా కృష్ణమాదిగ జన్మదిన వేడుకలను సోమవారం తల్లాడలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లాడ జర్నలిస్టు షేక్. మేహారాజ్ (రోబో)తో పాటు పలువురు జర్నలిస్టులు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం మేహారాజ్ మాట్లాడుతూ ఖమ్మంజిల్లా వైరా మండలం రెబ్బవరం గ్రామంలో ఓ ముస్లిం పేద పాపకు గుండె జబ్బు చేస్తే ఆ విషయాన్ని మందకృష్ణ మాదిగ ఆనాడు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారని గుర్తు చేశారు. ఆయన కృషితోనే ఆనాడు ఆ పాపకు మెరుగైన వైద్యం అందించారని, దాని ద్వారా ఉద్యమం చేస్తేనే ఆరోగ్యశ్రీ పథకం పెట్టడానికి రూపుదిద్దుకొందని తెలిపారు. కృష్ణ మాదిగ తమ తన సామాజిక వర్గంతో పాటు సమాజంలో జరిగే అన్ని విషయాలపై పోరాటాలు చేశారని గుర్తు చేశారు. వికలాంగుల ఉద్యమం, పెన్షన్ల పెంపు, రేషన్ బియ్యం పెంపుకు నిరంతరం పోరాటాలు చేశారన్నారు. వాటన్నిటిని గుర్తించి కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ అవార్డు ప్రకటించడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో

తల్లాడ జర్నలిస్టులు గొర్ల బాబురావు, గొర్ల శ్రీనివాస్, నారపోగు ప్రసాద్, మేడి ఇశ్రాయేలు, గొర్ల నరసింహారావు, గొల్లమందల ప్రేమ్,



అద్దంకి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## బిల్లులు ఇవ్వకుండా రైతులు దగ్గర నుండి అధిక ధరలు వసూల్ చేస్తున్న అగ్రోస్ కేంద్రం

### పట్టించుకోని గంగారం మండల వ్యవసాయ శాఖ అధికారి రైతుల ఆరోపణలు

మహబూబాబాద్ జిల్లా/ గంగారం/ జూలై 7(అక్షరం న్యూస్)

మహబూబాబాద్ జిల్లా గంగారం మండలం కేంద్రములోని కోమట్లగూడెం ఉన్న అగ్రోగ్ రైతు సేవా కేంద్రములో గత కొన్ని సంవత్సరాలుగా అగ్రోస్ నిర్వహిస్తున్నారు ఇక్కడ కేంద్ర ప్రభుత్వం ఇచ్చే యూరియా మీద సబ్సిడీ ధర కంటే ఎక్కువ డబ్బులు వసూలు చేసి అత్యంత తెలివిగా బిల్లు ఇవ్వకుండా వెళ్ళిపొమ్మన్ని చెపుతున్నారు. ఇక్కడ మీడియా, మండల అగ్రికల్చర్ ఆఫీసర్ పలుమార్లు సమాచారం అందించిన ప్రయోజనం లేదని, జిల్లా కలెక్టర్ చర్య తీసుకోవాలి అని గ్రామస్తులు, రైతుల చెబుతున్నారు ఒక్క యూరియా 266 కేంద్ర ప్రభుత్వం సబ్సిడీ ధర. కానీ ఇక్కడ 330 రూపాయలు తీసుకొని బిల్లు చిట్టి కూడా ఇవ్వటం లేదని, గత కొంత కాలంగా సబ్సిడీ కంటే ఎక్కువ డబ్బులు వసూలు చేస్తున్న ఎవరు పట్టించుకోకపోవటం కొంచెం విడ్డూరంగా ఉంది దీని పై మండల కేంద్రములో వ్యవసాయ శాఖ అధికారులపై తగిన చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు యువకులు కోరారు



## ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం




**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్/జులై-7(అక్షరం న్యూస్)**

ముస్తాబాద్ మండలం తుర్కపల్లి గ్రామంలో ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు జోగేల్లి నాగరాజు మాదిగ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు , పద్మశ్రీ మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూమందకృష్ణమాదిగ ఆలుపెరుగని పోరాట యోధుడని, బహుజన నాయకుడిగా అనేక ఉద్యమాలు చేసి పేదల పక్షాన నిలిచాడన్నారు

ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు అంకని అశోక్ మాదిగ, మాజీ సర్పంచ్ లు ఎమ్మార్పీఎస్ నాయకులు కాశొల్ల దుర్గాప్రసాద్ మాదిగ, అంకని భాను మాదిగ, నాయకులు అంకని ఎల్లం మాదిగ, నగునూరి దుర్గయ్య మాదిగ, జోగెల్లి రాజానర్సు మాదిగ, బోడెల్లి మల్లయ్య మాదిగ, మహేష్ మాదిగ, రాములు మాదిగ, దేవదాస్ మాదిగ, భాను మాదిగ, రామస్వామి మాదిగ, రాజయ్య మాదిగ, చిన్న బాలయ్య మాదిగ, బాలయ్య మాదిగ, కిష్ణ స్వామి మాదిగ,ప్రవీణ్ మాదిగ తదితరులు పాల్గొన్నారు

## సొంత గూటికి భోజ్య నాయక్



**మహబూబాబాద్ జిల్లా/ కొత్త గూడ/ జూలై 7(అక్షరం న్యూస్)**

కొత్త గూడ మండలం లోనిఇటీవల కాంగ్రెస్ పార్టీ లో చేరిన గుగులోత్ భోజ్య నాయక్ తిరిగి సొంత గూటికి చేరారు. సోమవారం ములుగు లో నియోజకవర్గ ఇంచార్జ్ గౌరవ శ్రీమతి బడే నాగజ్యోతక్క, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సతీష్ రెడ్డి ల ఆధ్వర్యంలో కొత్తగూడ మండలం రామన్న గూడెం గ్రామానికి చెందిన గుగులోత్ భోజ్య నాయక్ చేరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు కొమ్మనబోయిన వేణు యాదవ్, అధికార ప్రతినిధి బానోత్ నెహ్రు నాయక్, నాయకులు బానోత్ కిషన్ నాయక్, ఇస్లావత్ బాలకృష్ణ, గుగులోత్ సురేష్ నాయక్, అజ్మీరా రవి, బొల్లు రవి,సారంగపాణి,విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేంలో పాల్గొన్న... తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూలై 7/ తల్లాడ (అక్షరంన్యూస్)**

సత్తుపల్లి పట్టణం నందు వేంసూర్ రోడ్ లో గల రాణి కన్వెన్షన్ నందు నిర్వహించిన స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశ కార్యక్రమానికి హాజరైన తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్ , బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దగ్గుల రఘుపతి రెడ్డి , వారితోపాటు ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు కటికి కిరణ్ కుమార్, భూక్య అంజయ్య, గుండ్ల వెంకటేశ్వర్లు, జమాల్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎంఆర్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**జనగామ జనగామ జిల్లా/ రఘునాదపల్లి/( అక్షరం న్యూస్ ) జూలై 07:**

మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి 31వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మండల కేం ద్రంలో సోమవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఎంఆర్పీఎస్ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మహాజన సమాజ్ పార్టీ రాష్ట్ర నాయకుడు కొయ్యడ మల్లేష్. కొడిదెటి కుమార్, సుధాకర్, అబ్బయ్య. తాళ్లపల్లి కుమార్, రంగు శ్రీనివాస్, దేవస్వామి, రాజు, మహేందర్, ముత్యాల నరసయ్య, రేణుక, రాం నరసయ్య తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా పీరీల పండగ

**ఓదెల/ పెద్దపల్లి జులై 07(అక్షరం న్యూస్)**

ఓదెల మండలంలోని వివిధ గ్రామాలలో పీరీల పండుగ ఘనంగా నిర్వహించారు ఓదెల గ్రామంలో వాడ వాడల పీరీలను ఊరేగిస్తూ ఘనంగా వేడుకలు నిర్వహించారు ఈ పండుగను కులమతాలకు అతీతంగా జరుపుకోవాలని పలువురు అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్ మూల ప్రేమ్ సాగర్ రెడ్డ క్యాతం వెంకటేశ్వర్లు అప్పని తిరుపతి ఎండి సర్వర్ ఇమ్రాన్ మరియు మైనార్టీ సోదరులు పాల్గొన్నారు



# 10 గంటల పనిదినమ్ జీవో 282 ను ఉపసంహరించుకోవాలి.

కేంద్ర బిజెపి ప్రభుత్వం తెచ్చిన చట్టాలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయడం దుర్మార్గం.

కలక్టర్ కార్యాలయమ్ ముందు ధర్నా చెసి జీవో కాపీలను దగ్ధం చేసిన కార్మిక సంఘాలు.

జిల్లా జాయింట్ కలెక్టర్ కి వినతి పత్రం అందజేసిన కార్మిక సంఘాల నాయకులు





**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ 7 జూలై /అక్షరం న్యూస్ :**
బిజెపి తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని ప్రధాన డిమాండ్ తో జులై 9 న దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మె సన్నాహకాలు చివరి దశకి చేరుకున్న సమయం లో తెలంగాణా రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం లేబర్ కోడ్ లలో భాగంగా ఉన్న పని గంటల పెంపుని అమలు చేయాలని జిఓ ఇవ్వడం చూస్తుంటే కార్మిక వర్గాన్ని దోపిడీ చేయడం లో బిజెపి,కాంగ్రెస్ లు రెండు దొందు దొందే అని రుజువు అవుతున్న దని ఐఎఫ్టియు రాష్ట్ర అద్యక్షులు కృష్ణ,, సిఐటియు జిల్లా కార్యదర్శి ఎజె రమేష్,రాష్ట్ర నాయకులు బండి నాగేశ్వర్ రావు, బి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు శంకర్ రెడ్డి లు అన్నారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టరెట్ కార్యాలయం ముందు తెలంగాణా ప్రభుత్వం తెచ్చిన పది గంటల పని దినమ్ జిఓ ని వ్యతిరేకిస్తూ ధర్నా జరిగింది.ఈ ధర్నా సందర్భంగా వివిధ కార్మిక సంఘాల నాయకులు మాట్లాడుతూ 158 సంవత్సరాల క్రితం పోరాడి సాధించుకున్న 8 గంటల పని దినం చట్టాన్ని 12 గంటలకు పెంచుతూ కేంద్ర బిజెపి నిర్ణయం తీసుకున్నదని,ఈ నిర్ణయాన్ని అమలు లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం 10 గంటల పని దినాన్ని అమలు చేస్తూ జిఓ తీసుకురావడం కార్మికవర్గాన్ని దోపిడీ చేయడం తో పాటు,రాబోయే కాలం లో పని గంటలను 12 గంటలుగా పెంచడం మార్గాన్ని సులభతరం చేయనుకోవడమేనని అన్నారు.కార్మిక విభాగం అంశం రాష్ట్ర పరిధిలో ఉంటే రాష్ట్రాల సంప్రదింపులు,అభిప్రాయాలు తీయనుకోకుండా కేంద్ర ప్రభుత్వం ఏక పక్షంగా 29 కార్మిక చట్టాలను రద్దు చేసి,నాలుగు లేబర్ కోడ్ లని టీసుకువస్తే రాష్ట్ర ప్రభుత్వం ఏమీ మాట్లాడకపోవడం,కేంద్రం దారిలోనే రాష్ట్ర ప్రభుత్వం నడవడం కార్మికులను దోపిడీ చేసి,కార్పొరేట్ శక్తుల ఆస్తులను,ఆదాయాలను పెంచడం తప్ప మరొకటి కాదన్నారు.పని గంటలు పెంచడం ద్వారా కార్మికుడి ఆరోగ్యం ప్రమాదం లో పడుతుందని,ముడు షిఫ్ట్ లు ఉండే దగ్గర రెండు షిఫ్ట్ లు ఉంటాయాని, దీనితో ఒక షిఫ్ట్ ఎత్తేసి కార్మికులను మిగులుగా తేల్చి,ఉన్న ఉస్యోగాన్ని,కొలువును తీసేస్తారని అన్నారు.తక్షణమే రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం పది గంటల పని దినం జిఓ రద్దు చేయాలని,లేని యెడల పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తామని హెచ్చరించారు.సభ అనంతరం రాష్ట్ర ప్రభుత్వం 10 గంటల పని దినం జిఒ ని దగ్ధం చేశారు.జిల్లా జాయింట్ కలెక్టర్ కి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమం లో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు దొడ్డా రవి కుమార్, సహాయ కార్యదర్శి కె సత్య కపనిదితులసీరామ్,వినొద,నిరంజన్,ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి నగేష్,పాల్వంచ పట్టణ కార్యదర్శి అన్నారపు వెంకటేశ్వర్లు, ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షులు సారంగపాని,గౌని నాగేశ్వర్ రావు,సంజీవ్,మల్లిఖార్జున్, బి ఆర్ టి యు జిల్లా నాయకులు రామిరెడ్డి, నరసింహారావు,నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# గవర్నర్ చేత బంగారు పతకం పొందిన రామగుండం కవిత



**కాల్వ శ్రీరాంపూర్ పెద్దపల్లి జిల్లా జూలై 7 అక్షరం న్యూస్**
కాల్వ శ్రీరాంపూర్ మండలం తారుపల్లి గ్రామముకు చెందిన రామగుండం రాజగొల్ల – లక్ష్మీల ఏకైక కుమార్తె రామగుండం కవిత కాకతీయ యూనివర్సిటీ క్యాంపస్ హన్మకొండలో మనోవిజ్ఞాన శాస్త్రం- సైకాలజీలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ ని పూర్తి చేసి యూనివర్సిటీ మొత్తంలో ప్రథమ స్థానం పొందినందుకు నేడు కాకతీయ యూనివర్సిటీ 23వ స్నాతకోత్సవ వేడుకలో గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ గారి చేతుల మీదుగా గోల్డ్ మెడల్ ని స్వీకరించినది.ఈ సందర్భంగా గ్రామీణ నేపథ్యం నుండి పట్టుదలతో చదివి బంగారు పతకం పొంది ఆడపిల్లని ప్రోత్సహించి చదివిస్తే ఎలా ఉంటుందో చూపిస్తూ ఆదర్శవంతంగా నిలిచిందని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేయగా తల్లిదండ్రులు, భర్త వెంకటేష్, అన్నయ్య కరుణాకర్ గారు ప్రత్యేక అభినందనలు తెలుపుతూ మిఠాయి పంచుకున్నారు.

# పని గంటలు పెంచుతూ జారీ చేసిన ఉత్తర్వులు వెంటనే రద్దు చేయాలి.

కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే ఆ జీఓను వెనక్కు తీసుకోవాలి.

జీ ఓ ప్రతులను దగ్ధం చేసిన సీఐటీయూ నాయకులు.

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ 7 జూలై/ అక్షరం న్యూస్ :**
తెలంగాణ రాష్ట్రంలో ఉన్న కార్మికులను మోసం చేస్తూ వారి యొక్క శ్రమను దోపిడీ చేసే విధంగా పని గంటలు పెంచుతూ కాంగ్రెస్ ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులను వెంటనే వెనక్కు తీసుకోవాలని ఆ ఉత్తర్వులను రద్దు చేయకపోతే రాష్ట్ర వ్యాప్త ఉద్యమాన్ని కార్మికుల ఐక్యతతో పోరాటాన్ని ఉధృతం చేస్తామని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏజే రమేష్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. సీఐటీయూ కొత్తగూడెం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఉత్తర్వులను రద్దు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏజె రమేష్ మాట్లాడుతూ ఇప్పటికే కేంద్ర బిజెపి ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్లను తీసుకువచ్చి కార్మికుల హక్కులను కాలరాస్తూ అనేక ఇబ్బందులు గురి చేస్తున్న బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటం చేస్తామని చెబుతూ కల్లబొల్లి మాటలు అల్లిన కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో పనిగంటలు పెంచుతూ తీసుకువచ్చిన జీవోని వెంటనే రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రజా పాలన సాగిస్తున్నమని మాయమాటలు చెబుతూ ప్రజలకు మోసం చేస్తున్న పద్ధతి సరైనది కాదన్నారు. కార్మికుల హక్కులను కాలరాస్తున్న ఏ ప్రభుత్వమైనా కార్మిక వర్గం ఒక్కటై పైన ఒకడి, వారి హక్కుల రక్షణ కోసం పోరాటాలు చేస్తామని అన్నారు. పని గంటల సమయం పెంచిన ప్రభుత్వ ఉత్తర్వు వెనక్కు తీసుకోవాలి అని డిమాండ్ చేశారు. లేదంటే భవిష్యత్తులో తీవ్ర పరిణామాలు చోటు చేసుకుంటాయని తెలిపారు.
ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు భూక్య రమేష్ సిఐటియు నాయకులు లిక్కి బాలరాజు జునుమాల నరేష్ నందిపాటి రమేష్ అభిమన్యు లింగయ్య రాములు రమేష్ హమాలీ కార్మికులు పాల్గొన్నారు..



# కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పుచ్చకాయల సోమిరెడ్డి తల్లాడ కాంగ్రెస్ పార్టీ నాయకుల పరామర్శ..



**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జూలై 7 /తల్లాడ (అక్షరంన్యూస్)**
వేంసూరు మండలం వెంకటాపురం గ్రామకాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పుచ్చకాయల సోమిరెడ్డి ఇటీవల కాలంలో ప్రమాదానికి గురికాగా ఈ విషయం తెలుసుకున్న తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు వారు స్వగృహం వెంకటాపురం గ్రామంలో సోమిరెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి వారి ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకొని త్వరగా కోలుకోవాలని వారు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్ , బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దగ్గుల రఘుపతి రెడ్డి, కటికి కిరణ్ కుమార్, భూక్యా అంజయ్య, జమాల్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి మనుగడ కోసం దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి.

## జేఏసీ నాయకుల పిలుపు

## జే.వి.ఆర్ ఓసి , కిష్టారం ఓసి , జే.వి.ఆర్ సి.హెచ్.పి లో గెట్ మీటింగ్.



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ 7జూలై /అక్షరం న్యూస్**
: కేంద్ర కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా జులై 9 న జరిగే సమ్మె ను జయప్రదం చేయాలని జేఏసీ నాయకులు పిలుపునిచ్చారు. సోమవారం సత్తుపల్లి జే.వి.ఆర్ ఓసి , కిష్టారం ఓసి , జే.వి.ఆర్ సి.హెచ్.పి లలో జరిగిన సమావేశంలో ఏఐటీయూసీ , ఐఎన్టీయూసీ , సిఐటియు , టిబిజికెఎస్ నాయకులు హాజరయ్యారు. జే.వి.ఆర్ ఓసి , కిష్టారం ఓసి , జే.వి.ఆర్ సి.హెచ్.పి ఐఎన్టీయూసి పిట్ కార్యదర్శులు రామారావు , బాలాజీ , నాగేశ్వరరావు ల ఆధ్వర్యంలో జరిగిన జేఏసీ మీటింగ్ లో ఐఎన్టీయూసీ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ త్యాగరాజన్ , ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ , బ్రాంచ్ సెక్రటరీ శీగల క్రాంతికుమార్ ఏఐటీయూసి , సెంట్రల్ కమిటీ మెంబర్ జి. వీరస్వామి , బ్రాంచ్ కార్యదర్శి మల్లికార్జున్ , సముద్రాల సుధాకర్ , సిఐటియు బ్రాంచ్ కార్యదర్శి విజయగిరి శ్రీనివాస్ , నరసింహారావు , టీబీజీకేఎస్ మాదాసి ఈశ్వర్ , అశోక్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కొత్త లేబర్ కోడ్స్ ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేసారు. 44 కోడ్స్ లను 4 కోడ్స్ కుదించి , విభజించి , కేంద్రంలోని మోడీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చాక కొత్త లేబర్ కోడ్ లను అమలు చేయాలని ప్రయత్నాలు చేస్తుందని ఆరోపించారు. ఈ కొత్త లేబర్ కోడ్స్ కార్మిక హక్కులను హరిస్తాయని వీటి అమలు ప్రతిపాదనలను ఉపసంహరించుకోవాలని , దేశవ్యాప్తంగా కార్మిక వర్గం ఆందోళన చేపట్టాలని డిమాండ్ చేశారు. కార్మికుల భవిష్యత్తు , వారి పిల్లల భవిష్యత్తు దృష్టిలో పెట్టుకొని , సింగరేణి సంస్థను కాపాడుకుంటూ కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న నల్ల చట్టాలకు వ్యతిరేకంగా కేంద్ర కార్మిక సంఘాలు రాష్ట్ర , ప్రాంతీయ కార్మిక సంఘాలు కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా జరిగే ఈ సమ్మె ను జయప్రదం చేయాలని ఈ కార్యక్రమం ముగింపు ధన్యవాదాలు తెలియజేసిన ఏఐటీయూసీ నాయకులు ధార భీమయ్య , భరణి , ప్రసాద్ లు తెలియజేశారన్నారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఐఎన్టీయూసీ , ఏఐటీయూసీ , సిఐటియు , టీబీజీకేఎస్ , ఐఎఫ్టియు నాయకులు , కార్యకర్తలు , ఉద్యోగులు పాల్గొన్నారు.

# ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ప్రతి దరఖాస్తు క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

## అదనపు కలెక్టర్ వేణుగోపాల్



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ 7 జూలై/ అక్షరం న్యూస్**
: సోమవారం ఐడిఓసి కార్యాలయ సమావేశ మందిరంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందనతో కలిసి ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యల నుండి దరఖాస్తులు స్వీకరించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఎండార్స్ చేశారు..గ్రీవెన్స్ లో వచ్చిన ఫిర్యాదులు. కొత్తగూడెం సన్యాసి బస్తీకి చెందిన గోల్ల రాహుల్ తాను శారీరక వికలాంగుడనని 2020 సంవత్సరం లో డిగ్రీ పూర్తి చేసి ఉన్నప్పటికీ ఉపాధి అవకాశాలు లేక కుటుంబం ఆర్థికంగా చాలా ఇబ్బందుల్లో ఉన్నదని తన పరిస్థితిని అర్థం చేసుకొని ఏదైనా ఉపాధి అవకాశం కల్పించాలని చేసిన దరఖాస్తును పరిశీలించిన అదనపు కలెక్టర్ తగు చర్యల నిమిత్తం జిల్లా ఉపాధి కల్పన శాఖ అధికారి కి ఎండార్స్ చేశారు. ఇల్లందుకు చెందిన బైరి అనసూర్య తన ఇల్లు శిథిలావస్థలో ఉన్నదని, ఇందిరమ్మ ఇల్లు కొరకు దరఖాస్తు చేసుకున్నానని, మంజూరు చేసిన ఇల్లును తనకు 60 సంవత్సరాలు అని రద్దు చేశారని, తన స్థానంలో తన కుమారుడికైనా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యల నిమిత్తం గృహ నిర్మాణ శాఖ పి డి కి ఎండార్స్ చేశారు.
పినపాక మండలం పోట్లపల్లి గ్రామానికి చెందిన ఆంబోజు వెంకటేశ్వర్లు గృహ జ్యోతి పథకం క్రింద ఉచిత కరెంటుకు దరఖాస్తు చేసుకొన్నానని కానీ ఇంతవరకు ఉచిత కరెంటు ఇవ్వడం లేదని తనకు గృహజ్యోతి పథకం కింద ఉచిత కరెంటు జీరో బిల్లు వర్తింప చేయగలరని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్య నిమిత్తం విద్యుత్ శాఖ ఎస్ఈకి ఎండార్స్ చేశారు.లక్ష్మీదేవిపల్లి మండలం మైలారం గ్రామానికి చెందిన వంక లక్ష్మయ్య గ్రామపంచాయితీలో సర్వే నంబర్ 97/అ6 లో తనకున్న 1:20 కుంటలలో వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తున్నానని సదరు భూమిలో కొంత భాగం ఇతరులు ఆక్రమించుకొని మమ్మల్ని భయభ్రాంతులకు గురి చేస్తున్నారని అట్టి భూమిని సర్వే చేయించగలరని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్య నిమిత్తం లక్ష్మీదేవిపల్లి తహసిల్దార్ కి ఎండార్స్ చేశారు.
మణుగూరు కు చెందిన ఐత్తుల రాములు సర్వే%ు% నెంబర్ 138/1559 లో ఒక ఎకరం 20 కుంటల భూమి ఉన్నదని దానికి రైతు భరోసా డబ్బులు కూడా వస్తున్నాయని అట్టి పొలం ప్రభుత్వ మెడికల్ కళాశాల ఏర్పాటులో పోతున్నదని తనకు వ్యవసాయమే జీవనాధారం మని, కావున తన భూమిని తనకు ఇప్పించగలరని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్య నిమిత్తం ఓఎస్ ఈ సెక్షన్ ఎండార్స్మెంట్లకు ఎండార్స్ చేశారు.ఈ ప్రజావాణి కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వనమహోత్సవం కార్యక్రమాన్ని ప్రారంభించిన మంత్రి తుమ్మల



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ 7 జూలై /అక్షరం న్యూస్ :** వనమహోత్సవం కార్యక్రమ ప్రారంభోత్సవం సందర్భంగా రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ చేనేత శాఖ మంత్రి మంత్రి నాగేశ్వర రావు, కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, ట్రైనీ కలెక్టర్ సౌరభ్ శర్మ మరియు జిల్లా అటవీ శాఖ అధికారి కృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ లక్ష్మీదేవిపల్లి మండలం, హేమచంద్రాపురం బీట్, చాతకొండ సెక్షన్, కొత్తగూడెం రేంజ్ %ు% డివిజన్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిధిలోగల 110 ఎకరాలలో మొక్కలు నాటడం జరిగినది. అనంతరం మంత్రి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన పచ్చదనం కోసం ప్రతిష్టాత్మకంగా మొదలుపెట్టిన "వనమహోత్సవం" కార్యక్రమంలో పాల్గొనడం చాల సంతోషంగా వుందిఅని, అటవీ అధికారులు పచ్చదనం పెంపొందించడంలో ఎంతో కృషి చేస్తున్నారు అన్నారు. ప్రజలందరూ పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమము ఏర్పాటు చేసిన అటవీ శాఖ అధికారులకు ధన్యవాదాలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు మరియు అటవీ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## జూలై 9న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె విజయవంతం చేయండి

### -భవన నిర్మాణ కార్మిక సమైక్య సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు చిలువేరు స్వామి



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) జులై 07 అక్షరం న్యూస్ :**
జులై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భవన నిర్మాణ కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని భవన నిర్మాణ కార్మిక సమైక్య సంఘం (బి.ఎన్.కే.ఎస్.ఎస్) పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు చిలువేరు స్వామి కార్మికులకు పిలుపునిచ్చారు. రామగిరి మండలం కల్వచర్ల భవన నిర్మాణ కార్మికుల కార్యాలయంలో స్వామి మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలను మార్పు చేస్తున్న నిర్ణయానికి వ్యతిరేకిస్తూ కలిసికట్టుగా సమ్మెలో పాల్గొనాలన్నారు. 1996 చట్టం పూర్తి స్థాయిలో అమలు చేయాలని, కార్మిక సంఘాల నాయకులతో వెల్ఫేర్ బోర్డు అడ్వైజరీ కమిటీ వేయాలని, ఈఎస్ఐ, పెన్షన్ సౌకర్యం కల్పించాలని,వెల్ఫేర్ బోర్డులో ఉన్న నిధులను కార్మిక సంక్షేమం కోసం వినియోగించాలని, కార్మిక చట్టబద్ధ హక్కుల అమలుకై పోరాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ కే షరీఫ్, కుసుమ సురేష్, వెంగలి రాములు, జంగిలి తిరుపతి, సంతోష్, రమేష్, మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

## మా భూముల జోలికి రావద్దు

### – మేడిపల్లి రైతుల ఆవేదన

### – మంథని ఆర్డీవోకు వినతిపత్రం అందజేత



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) జులై 07 అక్షరం న్యూస్:**
పరిశ్రమల పేరుతో మా భూములను లాక్కొని మా బ్రతుకులు రోడ్డుపాలు చేయవద్దని రత్నాపూర్ గ్రామ మేడిపల్లి రైతులు ఆవేదన వెల్లబుచ్చారు. సోమవారం మంథని ఆర్డీఓ సురేష్ కి రామగిరి మండలం రత్నపూర్ గ్రామ శివారు మేడిపల్లి రైతులు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ ప్రజాపాలనా అని చెప్పుకుంటున్న ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రైతే రాజు అను ప్రసంగాలు చేసుకుంటూ మేడిపల్లి రైతులను కూలీలుగా మార్చే ప్రయత్నం చేస్తుందని ఇది సరైన పద్ధతి కాదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.. ఎద్దేడిచిన వ్యవసాయం రైతు ఏడ్చిన రాజ్యం బాగుపడదని ఈ చర్యని ఉపసంహరించకపోతే ఎంతటి త్యాగాలకైనా సిద్ధమని రైతులన్నారు. అభివృద్ధి పేరుతో పరిశ్రమలు అనే పేరుతో రైతులను మోసం చేస్తే ఊరుకోమన్నారు. కొంతమంది లోకల్ లీడర్లు తమ స్వప్రయోజనం కోసం ప్రభుత్వాన్ని తప్పుతోవ పట్టిస్తున్నారని వారికి తగిన గుణపాఠం చెబుతామని రైతులన్నారు. గతంలో కూడా అభివృద్ధి పేరుతో రత్నాపూర్ మరియు మేడిపల్లి భూములను సింగరేణి సుమారు 400 ఎకరాలు అలాగే కృషి విజ్ఞాన కేంద్రం పేరుతో సుమారు 170 ఎకరాలు ఇదే కాంగ్రెస్ ప్రభుత్వం లాక్కుందని రైతులు చెప్పుకొచ్చారు. అభివృద్ధి అంటే మంథని నియోజకవర్గంలో రత్నాపూర్ తప్ప వేరే ప్రాంతాలు గుర్తుకు రావడం లేదని ప్రశ్నించారు. మాకు లేని అభివృద్ధి వద్దని ఉన్న భూములు వదులుకోమన్నారు. మంథని నియోజకవర్గంలో అభివృద్ధి లేక చాలా మండలాలు దిక్కుతోచని పరిస్థితుల్లో ఉన్నాయని ప్రభుత్వం ఆయా మండలాలపై దృష్టి సారించాలని చెప్పుకొచ్చారు. మేడిపల్లి భూముల జోలికి వస్తే ఖబర్దార్ అని రైతులు హెచ్చరించారు. ఈ సందర్భంలో మేడిపల్లి రైతులు మరియు మహిళా రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అర్జీల పరిష్కారం సత్వరమే పూర్తి చేయాలి

### ... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి, ప్రతినిధి జూలై 07 అక్షరం న్యూస్**
అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో అదనపు కలెక్టర్ డి.వేణు తోలి కలిసి ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు.సుల్తానాబాద్ మండలం, కొదురుపాక గ్రామానికి చెందిన మచ్చ రాములు సర్వే నెంబర్ 803 ఏ లో 11 గుంటల భూమి, సర్వే నెంబర్ 815 ఏదో 3 గుంటలో భూమి గల్లంతు అయిందని, భూ భారతిలో సర్వే చేయించి న్యాయపరంగా కొత్త పాస్ పుస్తకం మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగాతహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.రామగుండం మండలం 8 ఇంక్లైన్ కాలనీ కు చెందిన కోండా రాజమ్మ సింగరేణి భూసేకరణ క్రింద తీసుకున్న నాలుగు గంటల భూమి లో 2 గుంటల కు మాత్రమే పరిహారం అందించారని, మరో 2 గుంటల భూమికి పరిహారం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వ్యక్తిగత రాజకీయం కోసం బీజేపీని తాకట్టు పెట్టిన మాజీ ఎమ్మెల్యే

**గుజ్జుల రామకృష్ణారెడ్డి వర్గానికి మమ్మల్ని విమర్శించే నైతికంగా మాట్లాడే హక్కు లేదు**

**వర్గపోరుకు అసమ్మతి రాజకీయాలకు బ్రాండ్ అంబాసిడర్ గుజ్జుల రామక్రిష్ణ రెడ్డి**

**కార్యకర్తల శ్రమను దోచుకుని, వారి రక్తమాంసాలపై ఆస్తులను కూడబెట్టుకున్న వ్యక్తి గుజ్జుల**

**విలేకరుల సమావేశంలో పెద్దపల్లి బీజేపీ నాయకులు**

**పెద్దపల్లి టౌన్ జూలై 07 అక్షరం న్యూస్**
పెద్దపల్లి నియోజకవర్గంలో పార్టీ నియమాలకు విరుద్ధంగా తప్పుడు ఆరోపణలతో మీడియా సమావేశాలు నిర్వహించిన గుజ్జుల రామకృష్ణారెడ్డి వర్గం నాయకుల ప్రకటనల్ని మేము తీవ్రంగా ఖండిస్తున్నాము అన్నారు ఏళ్ల తరబడి వారు చేసిన తప్పులను కప్పిపుచ్చుకునేందుకు పార్టీపై బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ కుమార్ పైన తప్పుడు ఆరోపణలు చేయడమే గాక కార్యకర్తల్ని రెచ్చగొట్టే విధంగా మాట్లాడటం బాధాకరం అన్నారు పెద్దపల్లి పట్టణంలోని సిరి ఫంక్షన్ హాల్లో సోమవారం మీడియా సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ గత 30 ఏళు ్లగా గుజ్జుల రామకృష్ణారెడ్డి పార్టీని తమ వ్యక్తిగత సంస్థగా నడుపుతూ అసమ్మతి కార్యకలాపాలకు బ్రాండ్ అంబాసిడర్గా పేరు తెచ్చుకున్నారని ఒకప్పటి కేంద్ర మంత్రి సిహెచ్. విద్యాసాగర్ రావుని టార్గెట్ చేసి తన స్వార్థ పూరిత ప్రయోజనాల కోసం బ్లాక్ మెయిల్ కు పాల్పడి తర్వాత బండి సంజయ్ పై కూడా అసమ్మతి రాజకీయాలకు తెరతీసి గుజ్జుల ఇప్పుడూ అదే కుట్రచేసి పార్టీ శ్రేణుల్లో ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీయాలని చూస్తున్నారన్నారు గుజ్జుల రామకృష్ణారెడ్డి వర్గీయుల బెదిరింపులు, బ్లాక్మెయిల్లు, పెద్దపల్లి వ్యాపారులను వేధించడం వంటి చర్యల వల్ల పార్టీ పరువు దెబ్బతిన్నదనే విషయం పెద్దపల్లి ప్రజలందరికీ కార్యకర్తలకు తెలిసిందే అన్నారు ఎన్నికల్లో పోటీ చేసిన ప్రతీ సారి డిపాజిట్ కోల్పోయిన గుజ్జుల రామకృష్ణారెడ్డి తన సామాజిక వర్గానికి చెందిన అభ్యర్థుల గెలుపు కోసం కుమ్మక్కై పెద్దపల్లిలో బీజేపీ పతనానికి కారణమయ్యారన్నారు



ఎమ్మెల్యేగా ఎన్నిక కాకముందు కిరాయి ఇంటిలో ఉన్న ఆయన ఎమ్మెల్యేగా ఎన్నికయ్యాక పెద్దపెద్ద భవనాలు ఎలా నిర్మించారని భారీగా ఆస్తులు ఎలా కూడబెట్టారో ఆయన చేసిన వ్యాపారాలేమిటో చెప్పాలని డిమాండ్ చేశారు గుజ్జుల వర్గం నాయకులుగా చెప్పుకుంటూ నిన్న ప్రెస్ మీట్ లో మాట్లాడిన నేతలు ఆయన పేరు చెప్పి పెద్దపల్లి పట్టణంలోని చేస్తున్న బ్లాక్ మెయిల్ లు, అక్రమ వసూళ్ల దందాను త్వరలో ఆధారాలతో సహా బయట పెడతామని చెప్పారు బ్లాక్మెయిల్ రాజకీయాలకు పాల్పడే గుజ్జుల రామకృష్ణారెడ్డి, ఆయన అనుచరులు పార్టీ కోసం క్రమశిక్షణతో పని చేస్తున్న మమ్మల్ని విమర్శించడం హాస్యాస్పదమన్నారు పార్టీ ని కూడా తన స్వార్థ ప్రయోజనాల కోసం ఎన్నోసార్లు బ్లాక్ మెయిల్ చేసిన విషయం వాస్తవం కాదా అని ప్రశ్నించారు ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో కరీంనగర్ లో ఆయన కట్టుకున్న ఇంటి నిర్మాణానికి ఇటుకలు కంకరల తరలించేందుకు క్రషర్ యజమానులను బెదిరించిన మీరు పార్టీ కోసం 30 ఏళ్లుగా పూర్తి సమయ కార్యకర్తగా నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి తన జీవితాన్ని త్యాగం చేసిన దుగ్యాల ప్రదీప్ కుమార్ ను విమర్శించడం దయ్యాలు వేదాలు వల్లించినట్టుగా ఉంటుందన్నారు బీజేపీని ప్రయివేట్ పార్టీ లాగా పెద్దపల్లిలో నడుపుతున్న గుజ్జుల కబంధ హస్తాల నుండీ విడిపించి కార్యకర్తల మనోభావాలకు అనుగుణంగా పార్టీని నడుపుతున్నారని తమ ఆదాయ మార్గాలు మూసుకుపోతున్నాయనే అక్కసుతోనే గుజ్జుల అనుచరులు దుగ్యాల ప్రదీప్ పై అవాకులు చెవాకులు పేలుతున్నారని పేర్కొన్నారు పార్టీ క్రమశిక్షణకు తూట్లు పొడిచేలా వర్గపోరుతో పెద్దపల్లిలో బీజేపీ పతనానికి కారణమవుతున్న గుజ్జుల మరియు ఆయన అనుచరుల కార్యకలాపాలను రాష్ట్ర నాయకత్వం వెంటనే పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం అని అన్నారు పార్టీకి నిజమైన అంకితభావంతో సేవ చేస్తున్న మేం, ఇటువంటి అవినీతిపరులు పార్టీ శత్రువుల విమర్శలకు భయపడేది లేదన్నారు ప్రజల మద్దతుతో, పార్టీ నియమ నిబంధనలతో ముందుకు సాగుతామని తెలియచేస్తున్నాం అని వివరించారు ఈ కార్యక్రమంలో శిలారపు పర్వతాలు పట్టణ మండల అధ్యక్షులు రాకేష్ వెల్లుల రమేష్ కారంగుల శ్రీనివాస్ చిలువేరు సంపత్ కావేటి రాజగోపాల్ మేకల శ్రీనివాస్ చిలుక తిరుపతి తంగెడ రాజేశ్వరరావు రాజం మహంతకృష్ణ ఈర్ల శంకర్ సంపత్ రావు శ్రీకాంత్ కిరణ్ గుడ్ల సతీష్ ఒల్లే తిరుపతి తీర్థాల కుమార్ మెరుగు సంగం తోట శ్రీధర్ బొడ్డుపల్లి కుమార్ ముంజ రాజేంద్రప్రసాద్ సబ్బు మల్లయ్య పలువురు పాల్గొన్నారు

## నిర్దిష్ట గడువులోగా అభివృద్ధి పనులను పూర్తి చేయాలి

### .... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి, ప్రతినిధి జూలై 07 అక్షరం న్యూస్**
జిల్లాలో చేపట్టిన పలు అభివృద్ధి పనులను నిర్దిష్ట గడువులోగా పూర్తి చేయాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి సమీకృత జిల్లా కలెక్టరేట్ లో రోడ్లు భవనాల శాఖ, టి.జి.ఈ.డబ్ల్యు.ఐ.డి.సి ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులు పై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి పెద్దపెల్లి జిల్లాలో డిఎంఎఫ్టి, ఇతర నిధుల నుంచి రోడ్లు భవనాలు ,శాఖ ద్వారా చేపట్టిన బ్రిడ్జి, రోడ్లు, అనుపత్రి , పాఠశాల భవనాలు , ఇతర అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేయాలని, నిర్దిష్ట గడువులోగా పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని కలెక్టర్ ఆదేశించారు. టి.జి.ఈ.డబ్ల్యు.ఐ.డి.సి ద్వారా జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో చేపట్టిన 102 అభివృద్ధి పనులను సమీక్షించిన కలెక్టర్ వీటిని త్వరగా పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశంలో ఈఈ ఆర్%ం%బీ భావ్ సింగ్, సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## బంగారు పథక ప్రశంస పత్రం గవర్నర్ చేతుల మీదుగా అందుకున్న హరిపురం ఆడబిడ్డ

**ఓదెల/ పెద్దపల్లి జులై 07 (అక్షరం న్యూస్)**
హరిపురం ఆడబిడ్డ కాకతీయ యూనివర్సిటీ లో పీజీ మనోవిజ్ఞాన శాస్త్ర సైకాలజీ చదివి యూనివర్సిటీ ఫస్ట్ ర్యాంక్ సాధించి కాకతీయ యూనివర్సిటీ ప్రాంగణంలో రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ చేతుల మీదుగా బంగారు పతక ప్రశంసించిన పత్రం అందుకొని తన హరిపురం గ్రామానికి కాక ఓదెల మండలానికి ఒక మంచి పేరు తీసుకువచ్చిన ఘనత కవితకు దక్కిందని పలువురు అభినందించారు స్థానిక విద్యావేత్తలు వెళ్లే మండలంలోని హరిపురం గ్రామానికి చెందిన కీర్తిశేషులు అయిన గుండేటి ఐలయ్య కుటుంబానికి చెందిన గుండేటి వెంకటేష్ సతీమణి ఆర్ కవిత కాకతీయ యూనివర్సిటీ 23వ వార్షికోత్సవం సందర్భంగా కాకతీయ యూనివర్సిటీలో పీజీ మనోవిజ్ఞాన శాస్త్రం సైకాలజీ చదివి యూనివర్సిటీ ఫస్ట్ ర్యాంక్ పొంది సోమవారం రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ చేతుల మీదుగా బంగారు పతక ప్రశంస పత్రం అందుకున్నారు పట్టుదల ఉంటే సాధించలేనిది లేదని పట్టుదలతోటి చదివి జిల్లాలో సైకాలజీ విభాగంలో బంగారు పతకం పొందిన మొదటి మహిళా కావడం గ్రామీణ ప్రాంతానికి చెందిన కవిత తల్లిదండ్రులు మరియు భర్త వెంకటేష్ తన అన్న కర్ణాకర్ ప్రోత్సాహం తో అందుకోవడంతో మండలంలో పలువురు ప్రశంసలు కురిపించారు







ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఉండే నాలాంటి వ్యక్తులకు తల్లిదండ్రులు భర్త వెంకటేష్ మరియు అన్న కరుణాకర్ ప్రోత్సాహంతో చదవాలనే ఉత్సాహం పెరిగిందని నా భర్త గుండేటి వెంకటేష్ ప్రోత్సాహంతో అత్యంత కీలకమైన ఈ పథకం నాకు లభించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు అన్నారు మీలాంటి వ్యక్తుల ఉత్సాహంతో సపోర్టుతో ఇంకా ముందుకు వెళ్తానని సంతోషం వ్యక్తం చేశారు

## పోయిన ఫోన్ రికవరి చేసిన బాధితులకు అప్పగించిన

### - ఎస్ ఐ దీకొండ రమేశ్



**ఓదెల/ పెద్దపల్లి జులై 07(అక్షరం న్యూస్)**
పొత్కపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో తమ మొబైల్ ఫోన్ ను పోగొట్టుకున్న పిట్టల మహేష్ అనే వ్యక్తి యొక్క ఆధార్ కార్డు ను, సంబంధిత మొబైల్ ఫోన్ల ఇమెయిల్ నెంబర్లను క్రైమ్ పోర్టల్ ద్వారా కనపెట్టి మొబైల్ లలో సిమ్ కార్డు వేసిన ఆతని వివరాలు తెలుసుకొని ఆతని నుండి మొబైల్ ను రికవరీ చేసి ఫోన్ పోడ. కొట్టుకున్న బాధితున్ని పోలీసు స్టేషన్ పిలిపించి. మొబైల్ అప్పగించిన ఎస్ ఐ దీ కొండ రమేష్ ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ తన మొబైల్ఫోన్ గొట్టుకున్న బాధితుడికి అప్పగించడం జరిగింది.అట్టి మొబైల్ విలువ సుమారు రూ.18,000/- ఉండును. ప్రజలు ఎవరైనా తమ సెల్ఫోన్ పోగొట్టుకున్నట్లయితే వారు క్రైమ్ పోర్టల్ ద్వారా అట్టినెంబర్ ను డబ్ల్యు డబ్ల్యు డబ్ల్యు వెబ్ సైట్ లోకి వెళ్లి అందులో పూర్తి వివరాలు పొందపర్చాలని, అలా చేసినట్లయితే త్వరగా వారి మొబైల్స్ లను పట్టుకోవడం జరుగుతుందని, ఎస్సై రమేష్ అన్నారు

## జిల్లా అధ్యక్షుడు కర్ర సంజీవరెడ్డి జన్మదిన వేడుకలు



**ఓదెల/ పెద్దపల్లి జులై 07 (అక్షరం న్యూస్)**
బిజెపి జిల్లా అధ్యక్షుడు మరియు కొలనూరు నివాసి సౌమ్యుడు మృదుస్వభావి అయిన కర్ర సంజీవరెడ్డి పుట్టినరోజు వేడుకలను పార్టీ కార్యకర్తలు ఘనంగా నిర్వహించుకున్నారు ఈ సందర్భంగా పలు దేవాలయాల్లో పూజలు నిర్వహించి అర్చనలు అభిషేకాలు చేశారు పలు కూడలిలో కేకులు కట్ చేసి సంబరాలు చేసుకున్నారు అనంతరం మీడియాతో మాట్లాడుతూ అలుపు ఎరుగని రాజకీయ నాయకుడు అన్నా అంటే నీ తోడు ఉంటా అనే మృదుస్వభావి సంజీవరెడ్డి నిండు నూరేళ్లు అష్ట ఐశ్వర్యాలతో సుఖసంతోషాలతో ఉంటూ పార్టీలో మరిన్ని పదవులు అలంకరించి పెద్దపల్లి నియోజకవర్గంలో పార్టీని బలోపేతం చేసే మంచి పేరును సంపాదించాలని అదేవిధంగా ఆ భగవంతుని ఆశీస్సులతో జిల్లాలోనే కాకుండా మండలంలో కూడా పార్టీ బలోపేతం అయ్యేందుకు తాను ఎప్పుడూ ఆయురారోగ్యాలతో ఉండి కార్యకర్తలు వెన్నంటి ఉండి పార్టీని మరియు కార్యకర్తలను ముందుకు నడిపిస్తాడని ఆశిస్తూ పేద బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి కర్ర సంజీవరెడ్డి నాయకత్వంలో మేమందరం పనిచేసుకుంటూ పార్టీని బలోపేతం చేస్తామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో కొలనూరు మాజీ సర్పంచ్ కైదసిన తాజ్ మరియు సీనియర్ నాయకులు పుల్లా సదయ్య గౌడ్ బీజేవైఎం జిల్లా కార్యదర్శి పుల్లూరు పృథ్వీరాజ్ తో పాటు పరస కృష్ణమూర్తి చిన్నల సుమన్ రెడ్డి గోపు మల్లారెడ్డి శంకర్ కొత్త వెంకటరెడ్డి ఎల్లారెడ్డి రాజు నవీన్ హరీష్ దిలీప్ శీను తో పాటు బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## నేరాలు అరికట్టాలంటే గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి ఎస్సై దికొండ రమేష్



**ఓదెల/ పెద్దపల్లి జులై 07(అక్షరం న్యూస్)**

గ్రామాలలో నేరాలు అరికట్టాలంటే గ్రామంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని కోరిన స్థానిక ఎస్సై దీకొండ రమేష్ స్థానిక విరాళాలకు వెళ్తే స్థానిక పోలీస్ స్టేషన్ పరిధిలో గల గూడెం గ్రామంలో రాత్రి గ్రామ ప్రజలకు ఆర్థిక నేరాలు సైబర్ నేరాలు పై గ్రామ ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఎస్ఐ దికొండ రమేష్ మాట్లాడుతూ గ్రామాలలో నేరాలను అరికట్టాలంటే గ్రామంలో సీసీ కెమెరాను ఎంతో అవసరమని ప్రతి ఒక్కరూ సహకరించి సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని. అదేవిధంగా గ్రామంలోకి ఎవరైనా కొత్త వ్యక్తులు వచ్చిన ఎవరి మీద అయినా అనుమానం కలిగిన వెంటనే పోలీసువారికి సమాచారం అందించాలని అన్నారు అదేవిధంగా ఆన్లైన్ గేమ్స్ ఆర్థిక నేరాలకు పాల్పడిన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో ఎస్సై దికొండ రమేష్ తో పాటు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు చిట్ల రామ్ ముదిరాజ్ ఆంజనేయ స్వామి ఆలయ చైర్మన్ ఉప్పుల ప్రశాంత్ భువనగిరి రాజయ్య కర్ర శ్రీధర్ తిప్పారపు సదయ్య కోలకాని కిషన్ ఉప్పుల మల్లేష్ బండారి రాములు వజ్ర శ్రీనివాస్ దెబ్బట మల్లేష్ తో పాటు గ్రామంలో మాజీ సర్పంచులు ఉప సర్పంచ్లు వార్డు సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## ఎమ్మార్పీఎస్ ఉద్యమం అట్టడుగు వర్గాల కేంద్ర బిందువు

### – తిప్పారపు శ్రీనివాస్



**ఓదెల/ పెద్దపల్లి జులై 07(అక్షరం న్యూస్)**

ఓదెల మండలంలోని గుంపుల గ్రామంలో 31వ ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా గ్రామ శాఖ అధ్యక్షుడు తిప్పారపు శ్రీనివాస్ జండా ఆవిష్కరించి స్వీట్లు పంపిణీ చేశారు ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ

ఎమ్మార్పీఎస్ ఉద్యమ అట్టడుగు వర్గాల కేంద్ర బిందువు అని కులాలుగా చైతన్యం కావాలని అన్నారు మందకృష్ణ మాదిగ మొదలుపెట్టిన ఎమ్మార్పీఎస్ ఉద్యమ ప్రభావం అన్ని అణగారిన కులాల్లో సామాజిక చైతన్యానికి రగిలించిందని అన్నారు ప్రతి కులం తమ అస్తిత్వాన్ని చాటుకోవడానికి సహకారాన్ని మందకృష్ణ అందించారని అన్నారు అందువల్ల ఎమ్మార్పీఎస్ ఉద్యమం కేవలం మాదిగల ప్రయోజనాల వరకే పరిమితం కాకుండా అన్ని అనగారిన కులాల సంక్షేమం కోసం కూడా కృషి చేసిందని అన్నారు మందకృష్ణ మాదిగ నేతృత్వంలో మహా జనులుగా ఏకమైన తెలంగాణ రాజకీయాల్లో మూడో ప్రత్యయం శక్తిగా ఎదగాల్సిన అవసరం ఉందని అన్నారు ఆ దిశగా అన్ని కులాలు ఆలోచించాలని అన్నారు ఎస్సీ వర్గీకరణ పోరాటం విజయం సాధించిందని అన్నారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఉపాధ్యక్షులు అంబాల రమేష్ మరియు ఎమ్మార్పీఎస్ నాయకులు తిప్పారపు సంపతి సదయ్య మల్లేష్ రాజయ్య చంద్రరావు తోపాటు పలువురు ఎమ్మార్పీఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాల(బాలుర )కు రహదారి కష్టాలు!?

**వర్షాకాలంలో బురదమయంగా మారుతున్న రోడ్డు.**

**రాత్రి వేళలో వైద్యానికి ఇబ్బందులు.**

**-పాఠశాలకు వెళ్లే దారిలో వీధి దీపాలు లేక ఇబ్బందులు.**

**ఆందోళన చేపడుతున్న విద్యార్థుల తల్లిదండ్రులు.**




**హుస్నాబాద్/అక్షరం జులై07(అక్షరం న్యూస్)**

ప్రభుత్వాలు మరియు పాలకులు మారినా పట్టణాల స్థితిగతులు మారడం లేదు. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలోని ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాల(బాలుర )కు మట్టి దారి తప్ప, సీసీ రోడ్ల నిర్మాణం లేదు. పాఠశాలలకు వెళ్లాలంటే ప్రధానంగా రోడ్డు సౌకర్యం బాగుండాలి. కాని నేటికీ రోడ్డు నిర్మాణం కలగానే మిగిలిపోయింది. ఫలితంగా పాఠశాలలకు వచ్చే పిల్లలకు, ఉపాధ్యాయులకు, విద్యార్థుల తల్లిదండ్రులకు రహదారి సరిగా లేకపోవడంతో విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు అవస్థలు పడుతున్నారు. వర్షాకాలంలో చిన్న చిన్న వర్షాలకు రోడ్లన్నీ బురద మయంగా మారి గుంతలు పడి పాఠశాలకు రావడానికి నరకయాతన పడాల్సి వస్తుందని విద్యార్థుల తల్లిదండ్రులు మరియు పాఠశాల ఉపాధ్యాయులు. వాపోతున్నారు. రాత్రి సమయంలో పిల్లలకు జ్వరం వస్తే హాస్పిటల్ కి వెళ్లాలంటే పాఠశాల నుండి వీధి దీపాలు కూడా లేవు. పాఠశాల చుట్టూ ప్రక్కల పంట పొలాలు ఉండడంతో వీధి దీపాలు లేకపోవడంతో హాస్టల్లోకి పాములు తేళ్లు, క్రిమికీటకాలు సంచరిస్తున్నాయి. రాత్రి వేళల్లో బురద వల్ల రోడ్లపై వాహనాలు దెబ్బతినడం, గుంతల్లో ఇరుక్కుపోవడం, అత్యవసర సమయాల్లో 108 అంబులెన్స్లు సైతం రాలేని దుస్థితి నెలకొంటుందని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఆవేదన వ్యక్తం చేశాడు. వెంటనే మంత్రి గాని, సంబంధించిన అధికారులు గాని పాలకవర్గం గాని ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాల(బాలుర )కు సీసీ రోడ్ల నిర్మాణం మరియు వీధి దీపాలను ఏర్పాటు చేయాలని పాఠశాల విద్యార్థులు మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు కోరుకుంటున్నారు.

# పెండింగ్ ఫీజు రీయంబర్స్ మెంట్స్, స్కాలర్ షిప్స్ విడుదల చేయాలి

**ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ధర్నా, విద్యార్థి నాయకులను అరెస్టు చేసి స్టేషన్ తరలించిన పోలీసులు**

**అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు ౧-18 నెలల నుంచి పట్టించుకోకుండా వ్యవరించడం సరైనది కాదు.**

**- యాజమాన్యాలు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోంటున్నారు.- ఎస్ఎఫ్ఐ వికారాబాద్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రాజు,అక్బర్**

**వికారాబాద్, జులై 07,అక్షరం ప్రతినిధి:**

తెలంగాణ రాష్ట్రంలో గత ఆరేళ్ల నుండి పెండింగ్ ఉన్న 8400 కోట్ల కు పైగా ఫీజు రీయంబర్స్ మెంట్స్,స్కాలర్ షిప్స్ విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ వికారాబాద్ జిల్లా కేంద్రంలో 300 మంది విద్యార్థులతో సోమవారం భారీ ర్యాలీ నిర్వహించి ధర్నా చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ వికారాబాద్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రాజుకుమార్ గౌడ్ ,అక్బర్ మాట్లడుతూరాష్ట్రంలో విద్యార్థులు, ప్రైవేటు విద్యా సంస్థల యాజమాన్యాలు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఏదుర్కోంటున్నారు. వడ్డీలు తెచ్చి మేం విద్యాసంస్థలను నడపలేము అని పరీక్షలు బాయ్ కాట్ చేశారు.

ఇంకోపక్క విద్యార్థులు నుండి పెండింగ్ ఫీజులను కొన్ని కాలేజీ లు బలవంతపు వసూళ్లు చేస్తున్నారు. అయినా ప్రభుత్వం స్పందించడం లేదు. కాంగ్రెస్ గత పాలకుల నిర్లక్ష్యంను విమర్శించి వారు అధికారంలోకి వస్తే ఫీజు రీయంబర్స్ మెంట్స్ పథకం కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుని వచ్చిందని ఈ పథకాన్ని మరింత పటిష్టమైన పథకంగా రూపోందించి బకాయిలు ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత బకాయిలు విడుదల చేయకుండా నిర్లక్ష్యం చేస్తుంది. ప్రస్తుతం రాష్ట్రంలో 13లక్షల మంది విద్యార్థులు బడుగు బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులు పై చదువులకు వెళ్ళాలంటే సర్టిఫికేట్స్ కోసం కాలేజీలు చుట్టూ తిరుగుతూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కోన్ని కళాశాలలు ముక్కు పిండి మరి ఫీజులు వసూళ్లు చేస్తున్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఫీజు బకాయిలు విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తుందన్నారు . ఈ ఆందోళన కార్యక్రమాలకు ప్రభుత్వం స్పందించి ఫీజులను విడుదల చేయా లని లేకపోతే రాష్ట్ర వ్యాప్త ంగా కోనసాగింపు ఉద్య మం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్ర మంలో జిల్లా ఉపాధ్యక్షుడు తేజ జిల్లా కమిటీ సభ్యులు పవన్ అభిషేక్ ,సిద్ధార్థ ,కార్తీక్ , బద్రీనాథ్ ,ఫైజల్ ,చరణ్ ,తదితర విద్యార్థులు పాల్గొన్నారు






## జూలై 9 వరకు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం

### .... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**లిభారీ వర్షాల నేపథ్యంలో పాటించాల్సిన అప్రమత్తత పై పత్రికా ప్రకటన విడుదల చేసిన జిల్లా కలెక్టర్**

**పెద్దపల్లి , ప్రతినిధి జూలై -07 అక్షరం న్యూస్**

రానున్న 3 రోజుల పాటు పెద్దపల్లి జిల్లాలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి సోమవారం ఒక ప్రకటనలో కోరారు.వాతావరణ శాఖ సూచనల ప్రకారం బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం కారణంగా మన పెద్దపల్లి జిల్లాలో జూలై 7 నుంచి జూలై 9 వరకు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అన్నారు. భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున అధికారులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సూచించారు. నీటి వనరులలో నీటి నిల్వలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, ఎక్కడ ఎటువంటి ప్రమాదాలు జర్గకుండా అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.




## మంత్రి వివేక్ పది గంటల జీవో విషయాన్ని ప్రజలకు వివరణ ఇవ్వాలి!



**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూలై 7 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

ఎన్టీపీసీ కార్మికుల సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ఎన్టీపీసీ గేటు వద్ద జూలై 9న దేశవ్యాప్తంగా చేపట్టనున్న సార్వత్రిక సమ్మెకు మద్దతుగా ఈ గేట్ మీటింగ్ నిర్వహించారు.ఈ సమావేశంలో నాయకులు రెడపాక లక్ష్మణ్, పుల్లూరి నాగభూషణం, ఆర్. రాజమల్లయ్య, చింతల సత్యం, దగ్గుల సత్యం అధ్యక్షతన సమావేశం జరిగింది.

ఈ సందర్భంగా సంఘ నేతలు మాట్లాడుతూ ౹ రాష్ట్ర ప్రభుత్వం కేంద్రం వలె కార్మిక వ్యతిరేక విధానాలను అమలు చేస్తోందని ఆరోపించారు. పోరాటాల ద్వారా సాధించిన ఎనిమిది గంటల పనిదినాన్ని రద్దు చేయాలని కుట్రలు జరుగుతున్నాయని విమర్శించారు."పది గంటల పని విధానం అమలుకు ప్రభుత్వం జారీ చేసిన 281 నెంబరు ప్రభుత్వం ఉత్తర్వు వెనుక ఏమి అంతర్భావం ఉంది?" అని కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ ని ప్రశ్నించారు.

కడారి సునీల్ (ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి)

ఉపేందర్ (హెచ్ఎంఎస్ రాష్ట్ర నాయకుడు)

తోకల రమేష్ (టియూసీఐ జిల్లా అధ్యక్షుడు)

కె. విశ్వనాథ్ (ఐఎఫ్టీయూ రాష్ట్ర అధ్యక్షుడు)

ముద్దసాని దామోదర్ రెడ్డి (టిఎన్టీయూసీ నాయకుడు)

రాధారపు రాజమల్లయ్య (గోదావరి యూనియన్)

జూపూడి జయసింహ (బిఆర్ఎస్)

వారు రాష్ట్ర ప్రభుత్వం మోడీ విధానాలను ఎదుర్కొనాల్సిన సమయంలో అదే విధానాలకు అనుకూలంగా అడుగులు వేయడం దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు."పది గంటల పని విధానాన్ని తక్షణమే రద్దు చేయాలి. కార్మికుల హక్కులను కాలరాస్తే మేము ఊరుకోము" అని హెచ్చరించారు.అంతేకాక, జూలై 9న జరగనున్న సార్వత్రిక సమ్మెకు కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు సంపూర్ణ మద్దతు తెలపాలని డిమాండ్ చేశారు. జీవో నెంబరు 282ను దేశభక్తి ప్రేరితంగా రద్దు చేయాలని డిమాండ్ చేశారు.అనంతరం మేడిపల్లి సెంటర్ వద్ద 281 నెంబరు జీవో కాపీలను దగ్ధం చేసి తమ నిరసనను తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఈసంపల్లి రాజేందర్, శనిగరపు చంద్రశేఖర్, అబ్దుల్ కరీం, సుబ్బరాజు, రాయమల్లు, పెండ్యాల ఓదెలు, మార్త రాములు, తూళ్ల శంకర్ తదితర కార్మికులు పాల్గొన్నారు.

## తడి చెత్త పొడి చెత్త ఇంటి వద్దనే వేరు చేస్తే రీసైక్లింగ్ సులభంగా ఉంటుంది

**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూలై 7 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**



పర్యావరణంపై దుష్ప్రభావం పడకుండా చెత్త రీసైకిలింగ్ పటిష్టంగా చేపట్టాలని రామగుండం నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి అన్నారు. వంద రోజుల కార్యాచరణ ప్రణాళిక లో భాగంగా రామగుండం నగర పాలక సంస్థ ఆద్వర్యంలో సోమవారం నిర్వహించిన కార్యక్రమాలను ఆయన పర్యవేక్షించారు. ఈ సందర్భంగా గౌతమి నగర్ లో డ్రై రీసోర్స్ సెంటర్ , కంపోస్ట్ యారర్డ్ ను సందర్శించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ చెత్తను ఇంటి వద్దనే తడి చెత్త , పొడి చెత్తగా వేరు చేసి ఇస్తే రీ సైకిలింగ్ ప్రక్రియ మరింత సులభతరం అవుతుందని అన్నారు. అంతకుముందు హనుమాన్ నగర్ ప్రాంత వ్యాపారస్థులకు ట్రేడ్ లైసెన్స్ ప్రయోజనాలపై అవగాహన కల్పించారు. కుక్క కాటు నుండి తప్పించుకోవడానికి తీసుకోవలసిన జాగ్రత్తలపై గోదావరి చౌరస్తా వద్ద ప్రజలకు అవగాహన కల్పించారు. ఆ తరువాత మేడిపల్లి రైతు వేదిక వద్ద వన మహోత్సవం నిర్వహించి మొక్కలు నాటారు. అన్నపూర్ణ కాలనీ లో గోదాలపి చిత్రీకరిస్తున్న సందేశాత్మక చిత్రాలను పరిశీలించారు. డంపింగ్ యార్డ్ లో కొనసాగుతున్న పనులను కూడా ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా నగర పాలక సంస్థ ఎ ఇ తేజస్విని , సానిటరీ ఇన్స్పెక్టర్లు నాగ భూషణం , కిరణ్ , కుమారస్వామి , హెల్త్ అసిస్టెంట్ సంపత్ , ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మధుకర్ , ఎం ఐ ఎస్ ఆపరేటర్ శ్రీకాంత్ , మెప్మా సి ఓ శ్వేత , వార్డు అధికారులు పాల్గొన్నారు.

## ఆశ్రమంలో ఘనంగా బీజేపీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడి జన్మదిన వేడుకలు..!

**తబిత ఆశ్రమానికి క్వింటాల్ బియ్యం మరియు నిత్యావసర సరుకులు అందజేసిన**

**= లిబిజేపి రామగుండం నియోజకవర్గ ఇన్చార్జి కందుల సంధ్యారాణి**




**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూలై 7 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్**

పెద్దపల్లి బీజేపీ జిల్లా అధ్యక్షుడు కర్రే సంజీవ రెడ్డి గారి జన్మదినాన్ని పురస్కరించుకుని, రామగుండం నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీమతి లికందుల సంధ్యారాణిలి ఆధ్వర్యంలో సోమవారం రామగుండం నియోజకవర్గంలో పలు సేవా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు...ఈ సందర్భంగా రామగుండం రైల్వేస్టేషన్ లోని తభితా ఆశ్రమంలో, ఆశ్రమంలోని చిన్నారులతో కలిసి కేక్ కట్ చేసి, స్వీట్స్ పంపిణీ చేసారు.అనంతరం చిన్నారులకి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు...పిల్లలతో కలిసి సందడి చేస్తూ కందుల సంధ్యారాణి గారు వారి ఆత్మీయతను చాటారు....బీజేపీ నాయకుల అంకిత భావాన్ని ప్రతిబింబించేలా ఈ కార్యక్రమం ఆశ్రమంలో ఉత్సాహంగా సాగింది...ఆశ్రమ చిన్నారుల అవసరాల దృష్ట్యా, వారికి బియ్యం మరియు నిత్యావసర సరుకులతో పాటు నొట్ బుక్స్ అందజేశారు.ఈ సందర్భంగా కందుల సంధ్యారాణి మాట్లాడుతూ....జిల్లా అధ్యక్షుడు కర్రే సంజీవ రెడ్డి బీజేపీ పార్టీలో సేవా భావనకు నిలువెత్తు ఉదాహరణ అన్నారు..ప్రజలలోకి వెళ్లి ప్రజా సమస్యలు తెలుసుకుని వారి సమస్యల పరిష్కారం దిశ గా బిజేపి పార్టీ తరుపున నిరంతరం వారు కృషి చేస్తున్నారనీ అన్నారు...ఈ రోజు వారి జన్మదినాన్ని పిల్లలతో కలిసి ఆశ్రమంలో నిర్వహించుకోవడం ఎంతో ఆనందకరంగా భావిస్తున్నామన్నారు.వారి నాయకత్వం మరింత బలంగా కొనసాగాలని, వారికి దేవుడు మంచి ఆరోగ్యాన్ని ప్రసాదించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామన్నారు...ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మిట్టపల్లి సతీష్ బిజేపి సీనియర్ నాయకులు పిడుగు కృష్ణ,తోట కుమారస్వామి,అందె రాజకుమార్ చారి,జక్కుల నరహరి,సిలువేరు అంజి, కుడుముల సంజీవ్,కొసన సతీష్,బైరి తిరుపతి గౌడ్, ఆరేందుల లక్ష్మణ్,చిలువేరు కుమార్,జక్కన బాలు,బూడిద హర్ష,సిలారపు కళ్యాణ్ ఆశ్రమ నిర్వాహకులు, మరియు స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.

## త్రిబుల్ ఐటికి ఎంపికైన మోడల్ స్కూల్ ఆణిముత్యాలు

**ఓదెల/పెద్దపల్లి జులై07(అక్షరం న్యూస్)**



ఓదెల మోడల్ స్కూల్లో చదివిన పరిచే అభిజ్ఞ కొలనూరు గ్రామం బుద్దే తన్మై ఓదెల గ్రామం విద్యార్థులు ఓదెల మోడల్ స్కూల్లో చదివి బాసరలో త్రిబుల్ ఐటీ లో సీట్ సాధించారు

ఈ సందర్భంగా మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ మాట్లాడుతూ పట్టుదలతో చదివి త్రిబుల్ ఐటీ లో సీటు సంపాదించిన విద్యార్థులకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలుపుతూ అభినందించారు అదేవిధంగా మోడల్ స్కూల్ లో కష్టపడి చదివి త్రిబుల్ ఐటీ సీటును సంపాదించినందుకు గర్వంగా ఉందని మా మండలం నుండి అదేవిధంగా మా స్కూల్ నుండి ఇద్దరు త్రిబుల్ ఐటీ కి వెళ్లినందుకు సంతోషంగా ఉందని అన్నారు ఈ సందర్భంగా ఉపాధ్యాయులు తోటి విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు పట్టుదలతో చదివి మరింత ముందుకు వెళ్లాలని ఆకాంక్షించారు

## జూలై 15 లోపు ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యుల నమోదుకు దరఖాస్తు చేసుకోవాలి

### ..... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**పెద్దపల్లి, ప్రతినిధి జూలై -07 అక్షరం న్యూస్**



జూలై 15 లోపు ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యుల నమోదుకు దరఖాస్తు చేసుకోవాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాస్థాయి విజిలెన్స్ కమిటీ, మానిటరింగ్ కమిటీ ఎస్సి ఎస్టీ పిసిఆర్/పిఓఎ యాక్ట్ 1989 పెద్దపెల్లి జిల్లా నందు క్యాటగిరి ఎఫ్ నందు 5 అనధికార సభ్యుల ఎస్సీ ఎస్టీ చెందిన వారు సభ్యత్వం కొరకు, క్యాటగిరి జి నందు ముగ్గురు నాన్ అఫీషియల్ సభ్యులు స్వచ్ఛంద సేవ సంస్థలతో సంబంధాన్ని కలిగి ఉన్న ఎస్సీ ఎస్టీలు కాకుండా ఉన్న జిల్లా పెద్దపెల్లి జిల్లాకు చెందిన వారి నుంచి దరఖాస్తులు కోరుతున్నామని అన్నారు. ఆసక్తిగల ఎస్సీ ఎస్టీ చెందిన అభ్యర్థులు సేవా కార్యక్రమాలతో కూడిన ఆధారాలు పేపర్ క్లిప్పింగ్ లు, ఫోటోలు స్వచ్ఛంద సేవ సంస్థలకు చేసిన సేవలతో కూడిన ఆధారాలతో జులై 15 సాయంత్రం 5 గంటలకు జిల్లా షెడ్యూల్ కులంలో అభివృద్ధి అధికారి కార్యాలయం నందు దరఖాస్తు చేసుకోవాలని, ఈ కమిటీ నందు ఎన్నికైన సభ్యులకు ఎలాంటి పారితోషకాలు ఉండవని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు .

## గవర్నర్ చేతులమీదుగా నాలుగు బంగారు పతకాలను అందుకున్న రఘునాథపల్లి మండలం గిరిజన బిడ్డ






**జనగామ జిల్లా/రఘునాదపల్లి/( అక్షరం న్యూస్) జూలై 07:** పేదరికంలో పుట్టిన.పట్టుదలతో చదువుకు పేదరికం అడ్డు కాదని.. విద్యారంగంలో రాణించి జనగామ జిల్లా రఘునాదపల్లి మండలం గిద్దబండ తండాకు చెందిన గిరిజన బిడ్డ బానోతు హరిభూషణ్ నాయక్ గొప్ప విజయాన్ని సాధించి నాలుగు బంగారు పతకాలను గవర్నర్, కాకతీయ విశ్వవిద్యాలయం ఛాన్సర్ జిష్ణుదేవ్ వర్మ చేతులమీదుగా అందుకున్న సంఘటన కాకతీయ విశ్వవిద్యాలయం 23వ స్నాతకోత్సవంలో సోమవారం చోటు చేసుకుంది. జనగామ జిల్లా రఘునాథపల్లి మండలం గిద్దబండ తండాకు చెందిన బానోతు బిక్షపతి నాయక్-జమున బాయి దంపతుల నాల్గవ కుమారుడు హరిభూషణ్ నాయక్ పేద కుటుంబంలో జన్మించి ఎన్నో ఆర్థిక ఇబ్బందులను తట్టుకుంటూ పట్టుదలతోపట్టుదలతో ఐదు సంవత్సరాల న్యాయ విద్యను అత్యుత్తమంగా పూర్తి చేశాడు.ఎల్.ఎల్.బి మెత్తం కోర్సులో అత్యుత్తమ ప్రతిభ కనబర్చినందుకు మెదటి బంగారు పతకం, ఫ్యామిలీ 'లా' (పేపర్ 1 అండ్ 2)లో అత్యుత్తమ ప్రదర్శనకు రెండవ బంగారు పతకం. 'లా' ఆఫ్ ఎవిడెన్స్ సబ్జెక్టులో మొదటి స్థానం సాదించినందుకు వ మూడవ బంగారు పతకం, హిందూ 'లా' సబ్జెక్టులో ఫస్ట్ డివిజన్ విత్ ఫస్ట్ అటెండ్లోనే సాదించినందుకు నాలుగవ బంగారు పతకం సాధించాడు. నాలుగు బంగారు పతకాలను గవర్నర్ చేతులమీదుగా, కాకతీయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సర్ ప్రొఫెసర్ ప్రతాప్ రెడ్డి సమక్షంలో అందజేయడం విశేష ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా హరిభూషణ్ నాయక్ మాట్లాడుతూ పేదరికం ఉన్నత చదువులకు అడ్డుకాదని కష్టపడి చదివితే సాధ్యం కానిది ఏది లేదని. ఈ విజయం నా కుటు టానికి.. నా తండాకు అంకితమని అన్నారు. నాలుగు బంగారు పతకాలను సాదించిన హరిభూషణ్ నాయక్ను తండా వాసులతో పాటు మండల ప్రజలు అభినందించారు

## సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ )జూలై 07:**
కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈ నెల 9న జరిగే దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ మండల కేంద్రంలో ఆటో యూనియన్, హమాలీ సం మం తదితర కార్మిక సంఘాల సభ్యులకు సిపియం నాయకులు సోమవారం కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ పొదల నాగరాజు, సిపిఎం మండల కార్యదర్శి గంగాపురం మహేందర్, సాయిప్రసాద్, దేవేందర్, మల్లేష్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల పనులను పరిశీలించిన .. జిల్లా యువజన నాయకులు కటిక కిరణ్ కుమార్





**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జూలై 7/తల్లాడ (అక్షరంన్యూస్)**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇళ్ళను లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇళ్లు పనులు జరుగుతున్న తీరును స్థానిక నాయకులు తల్లాడ మండలం మల్లవరం గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లను తల్లాడ మండల నాయకులు ఖమ్మం యువజన నాయకుడు కటికి కిరణ్ కుమార్ పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ నాయకత్వంలో నిరుపేదలకు శాశ్వత ఇల్లు నిర్మించబడుతున్నాయని వారు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ పేదల సంక్షేమ చేయంగా పనిచేస్తుందని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో తల్లాడ మండలం ఎస్టీ సెల్ అధ్యక్షులు భూక్య అంజయ్య, తల్లాడ మండలం జనరల్ సెక్రటరీ దుగ్గదేవర రవీందర్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ ధనకొండ ఉపేందర్ పాల్గొన్నారు.

## పి డి ఎస్ యు జిల్లా జనరల్ కౌన్సిల్‌ను జయప్రదం చేయండి..

### పి డి ఎస్ సి ఖమ్మం జిల్లా సహాయ కార్యదర్శి గాజుల శశి కిరణ్



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూలై 7/ తల్లాడ (అక్షరంన్యూస్)**
విద్య యొక్క పాత్ర సమాజ మార్పుకు చాలా ముఖ్యమైనది. ఇది వ్యక్తులను జ్ఞానాన్ని, నైపుణ్యాలనూ మరియు విలువలతో సామాజిక, ఆర్థిక, రాజకీయ అభివృద్ధికి అందించాల్సిన విద్యను పాలకుల నిర్లక్ష్యానికి గురి చేస్తున్నారని పి డి ఎస్ యు ఖమ్మం జిల్లా సహాయ కార్యదర్శి గాజుల శశి కిరణ్ అన్నారు. ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థుల ఐక్యత పిడిఎస్ యూ తల్లాడ మండల కమిటీ ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని నేడు అనగా జులై 8న ఖమ్మం కేంద్రం గా జరిగే పి డి ఎస్ యు జిల్లా జనరల్ కౌన్సిల్ ను జయప్రదం చేయాలనీ విద్యార్థులకు పిలుపునిచ్చారు .ఈ సందర్భంగా పిడిఎస్ యు జిల్లా జిల్లా సహాయ కార్యదర్శి గాజుల శశి కిరణ్ మాట్లాడుతూ.రాష్ట్రం ఏర్పడ్డాక, బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో విద్యావ్యవస్థలో బలమైన మార్పులు వస్తాయని తెలంగాణ సమాజం ఆశించింది. కానీ ఆ స్థాయిలోనే గత పాలకుల మాటలు కోటలు దాటాయి తప్పా ?కానీ ఆచరణ గడప దాటలేదనీ వారి నిర్లక్ష్యం మూలంగా, పాలన మారితే, విద్యా వ్యవస్థ మారడానికి ఒక మేరకు అవకాశం ఉంటుందని తెలంగాణ సమాజం, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి తెస్తే నేడు విద్యావ్యవస్థ కోలుకోలేని విధంగా తయారయింది అన్నారు.ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఖమ్మం జిల్లా కేంద్రంగాఉన్న ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు,జర్నలిస్ట్ పిల్లలకు 50 % ఫీజు లు రాయితీ ఇవ్వకుండా విద్యా ప్రమాణాలు పాటించకుండా సంపాదనే లక్ష్యంగా విద్యా వ్యాపారానికి పాల్పడుతూ పేద వర్గాల వద్ద అధిక మొత్తంలో డొనేషన్ల పేరుతో ఫీజులను గుంజుతూ పేదల రక్తాన్ని జలగల్లా పీల్చుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ 8000వేల కోట్లు బెస్ట్ అవైలబుల్ 200వందల కోట్లు విడుదల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో ఎస్సీ, ఎస్టీ ,బీసీ,మైనారిటీ వర్గాల విద్యార్థుల చదువులు, జీవితాలు ప్రశ్నార్ధకంగా మారుతున్నాయన్నారు. ఇంటర్, డిగ్రీలతో పాటు ఉన్నత చదువులు పూర్తి చేసుకున్న విద్యార్థులకు గత ఐదేళ్లుగా ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్స్ రాకపోవడంతో డబ్బులు చెల్లించి సర్టిఫికెట్లు తీసుకునే ఆర్థిక స్తోమత లేక పీజీ ఇతర వృత్తివిద్య కోర్సుల ఎంట్రన్స్ లలో మంచి ర్యాంకులు సాధించి ఉన్నత విద్యలో అడ్మిషన్ పొందలేక విద్యార్థుల విలువైన జీవితాలను నష్టపోవాల్సి వస్తున్నదని అన్నారు. ఖమ్మం జిల్లాలో ఏళ్ల తరబడి ఎదురుచూస్తున్నటువంటి యూనివర్సిటీ సమస్యను కనీసం అసెంబ్లీలో గాని క్యాబినెట్ సమావేశంలో కానీ మాట్లాడకపోవడం జిల్లా ప్రజానీకాన్ని నిర్లక్ష్యం వహించడమేనన్నారు. ముగ్గురు మంత్రులు ఉన్న ఇంకా జిల్లాలో జెఎన్ టియు సబ్ క్యాంపస్, మెడికల్ కాలేజీ నిర్మాణంలో నిర్వీర్యం అవుతున్న పరిస్థితి ఉన్న జిల్లా మంత్రులు స్పందించి క పోవడం పై అసెంబ్లీ సాక్షి గా గలామెత్తి ముగ్గురు మినిస్టర్స్ ప్రశ్నించలన్నారు. శాస్త్రీయ విద్యనే ధ్యేయంగా, అందరికీ సమానమైన ఉచిత విద్య, వైద్యం, ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణకై, ఉ ద్యోగ, ఉపాధి అవకాశాల సాధనకై పి డి ఎస్ యూ రాజీలేని పోరాటాలు నిర్వహిస్తున్నది. ఈ క్రమంలో నూతన ఒరవడితో ముందుకు సాగడానికి జులై 8నా ఖమ్మం జిల్లా కేంద్రంగా పి డి ఎస్ యూ ఖమ్మం జిల్లా జనరల్ కౌన్సిల్ నిర్వహించబోతున్న కావున విద్యావంతులు ,సామాజిక వాదులు ,విద్యార్థులు విజయవంతం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యూ మండల నాయకులు అన్వేష్, నాగేష్,ప్రకాష్,తిరుపతి రావు,నరేంద్రర్ పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల పనులను పరిశీలించిన .. జిల్లా యువజన నాయకులు కటిక కిరణ్ కుమార్

**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జూలై 7/తల్లాడ (అక్షరంన్యూస్)**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇళ్ళను లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇళ్లు పనులు జరుగుతున్న తీరును స్థానిక నాయకులు తల్లాడ మండలం మల్లవరం గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లను తల్లాడ మండల నాయకులు ఖమ్మం యువజన నాయకుడు కటికి కిరణ్ కుమార్ పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ నాయకత్వంలో నిరుపేదలకు శాశ్వత ఇల్లు నిర్మించబడుతున్నాయని వారు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ పేదల సంక్షేమ చేయంగా పనిచేస్తుందని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో తల్లాడ మండలం ఎస్టీ సెల్ అధ్యక్షులు భూక్య అంజయ్య, తల్లాడ మండలం జనరల్ సెక్రటరీ దుగ్గదేవర రవీందర్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ ధనకొండ ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి తండాలో సేవాలాల్ సేన విస్తరణ నూతన గ్రామస్థాయి కమిటీలు ఏర్పాటు



**జనగామ జిల్లా /రఘునాథపల్లి /(అక్షరం న్యూస్ )జులై 07:**
బంజారా, గిరిజన సమాజ ఐక్యత, హక్కుల పరిరక్షణ, విద్యాభివృద్ధి, ఉద్యమ సాధనలో విశేష పాత్ర పోషిస్తున్న సేవాలాల్ సేన గ్రామ స్థాయిలో విస్తరిస్తోంది. తాజాగా రఘునాథపల్లి మండలం పరిధిలోని మేకలగట్టు జిపి తండా లో నూతన గ్రామస్థాయి కమిటీని . ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు గ్రామ అధ్యక్షులు ఉప అధ్యక్షులు-భూక్య కుమార్, సంపత్, శేఖర్, దర్జీ ప్రధాన కార్యదర్శి కార్యదర్శి, మంతూ, దేవేందర్-ఆర్గనైజ్ సెక్రెటరీ ప్రచార కార్యదర్శి- సోషల్ మీడియా ఇన్చార్జిఈ సందర్భంగా జనగామ జిల్లా సేవాలాల్ సేన ప్రధాన కార్యదర్శి ధరావత్ రమేష్ ఈ సందర్భంగా మాట్లాడుతూఈ కమిటీ ద్వారా గ్రామస్థాయిలో ప్రజల సమస్యలు గుర్తించి పరిష్కార మార్గాలను ప్రభుత్వానికి వినిపించేందుకు సేవాలాల్ సేన కట్టుబడి ఉంది. ప్రతి తండాలోనూ ఒక నాయకత్వం ఉండేలా, యువతను సమాజ సేవా దిశగా ప్రోత్సహించేలా ఈ కమిటీలు పనిచేస్తాయి.ప్రతి తండాలో సేవాలాల్ సేన ఒక కమిటీ ఏర్పడడం అనేది బంజారా సమాజానికి చైతన్యానికి సూచిక ఉద్యమం బలపరిచే శక్తిగా నిలుస్తుంది అని అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు యువ నాయకులు పాల్గొన్నారు సేవాలాల్ సేన బలోపేతానికి కార్యచరణ నిరంతరంగా కొనసాగుతుంది ఈ కార్యక్రమంలో ప్రవీణ్, రవి, వెంకటేష్, గణేష్, ప్రవీణ్, సంపత్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ కు ఘనంగా స్వాగతం పలికిన.. తల్లాడ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూలై 7/ తల్లాడ (అక్షరంన్యూస్)**
తల్లాడ మండల కేంద్రంలో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులకు సాదరంగా కాంగ్రెస్ కండువా కప్పి స్వాగతం తల్లాడ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్ పలికారు.ఈ సందర్భంగా కాపా సుధాకర్ ఖమ్మం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులతో మాట్లాడి తల్లాడ మండలంలోని జరిగే రాజకీయి విషయాల గురించి మరియు తల్లాడ మండలంలోని నూతనంగా నిర్మించే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం గురించి జిల్లా కాంగ్రెస్ నాయకులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ దుర్గాప్రసాద్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు , జిల్లా యిూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వెజెండ్ల సాయి, కాంగ్రెస్ పార్టీ మండల బ్లాక్ అధ్యక్షుడు దగ్గుల రఘుపతి రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు కటిక కిరణ్ కుమార్,సొసైటీ డైరెక్టర్ గోవిందు శీను,ఎర్రి కృష్ణారావు, భూక్యా అంజయ్య,తల్లాడ మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు , తల్లాడ మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్స్ ఎస్.కె జమాల్, తదితరులు పాల్గొన్నారు.

## పూచికత్తు లేకుండా 5 కోట్ల వరకు రుణాలు

### -జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రాంచందర్




**పెద్దపల్లి టౌన్ జూలై 07 అక్షరం న్యూస్**
బడుగు బలహీన వర్గాలకు చెందిన ఒత్సాహికులను పారిశ్రామికవేత్తలుగా ఎదిగేందుకు క్రెడిట్ గ్యారెంటీ ఫండ్ ట్రస్ట్ ఫర్ మైక్రో అండ్ స్మాల్ ఎంటర్ప్రైజ్ పథకం ద్వారా లక్ష రూపాయల నుండి ఐదు కోట్ల వరకు ఎటువంటి పూచికత్తు లేకుండా రుణాలు అందించేందుకు కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని తీసుకువచ్చినట్లు జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రాంచందర్ తెలిపారు సోమవారం పెద్దపల్లి జిల్లాలోని రంగంపల్లి లో గల ఎంకెఆర్ బ్యాంకెట్ హాల్లో నిర్వహించిన క్రెడిట్ గ్యారెంటీ ఫండ్ ట్రస్ట్ ఫర్ మైక్రో అండ్ స్మాల్ ఎంటర్ప్రైజ్ ఈ అవగాహన సదస్సులో ముఖ్య అతిథిగా ఆయన పాల్గొన్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన ఈ పథకంను సద్వినియోగం చేసుకొని బడుగు బలహీన వర్గాలకు చెందిన వారు పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలని అన్నారు లాభసాటి యూనిట్ ను నెలకొల్పుకొని పదిమందికి ఉపాధి కల్పించేందుకు ఉపయోగపడే ఈ పథకంను ప్రతి ఒక్కరు సద్వినియోగపరుచుకోవాలని ఆయన సూచించారు ఈకార్యక్రమంలో ఎంఎస్ఇ నేషనల్ ఏజీఎం మూర్తి ఎంఎస్ఎంఈ డిప్యూటీ డైరెక్టర్ దశరథ్, ఇండస్ట్రియల్ ఏడి కీర్తి కాంత్, ఎంఎస్ఎం ఈ ఎన్జీవో మస్తాన్ ఖాన్, ఎల్ డి ఎం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కెనరా బ్యాంక్ గాయత్రి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ యాక్సిస్ బ్యాంక్, పంజాబ్ నేషనల్ బ్యాంకు, హెచ్డిఎఫ్సి, ఎస్బిఐ ,బ్యాంక్ ఆఫ్ బరోడా, ఇండియన్ బ్యాంక్ పలు బ్యాంకులకు చెందిన అధికారులు పెద్దపల్లి మార్కెట్ చైర్మన్ ఈర్ల స్వరూప ,తదితరులు పాల్గొన్నారు

## 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలి.. మాదినేని రమేష్,



**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జూలై 7 /తల్లాడ (అక్షరంన్యూస్)**
ఈ నెల 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని కోరుతూ తల్లాడలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు, సందర్భంగా సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు మాదినేని రమేష్ మాట్లాడుతూ, మోడీ ప్రభుత్వం తీసుకొచ్చిన లేబర్ కోడ్, లా పర్యవసానంగా తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ గుజరాత్ రాష్ట్రాలలో 10 విధానాన్ని అమలు చేస్తూ జీవోలు విడుదల చేశారన్నారు, అదే జీవోలో 12 గంటల వరకు పని చేయించవచ్చని పేర్కొన్నారు అని తెలిపారు, సమ్మెకు మూడు రోజులు ముందు ఇలాంటి జీవోను విడుదల చేయడమంటే పుండు మీద కారం చల్లటమేనని విమర్శించారు. భారత కార్మిక వర్గానికి ఒక సవాలన్నారు, వీటిని ఎదుర్కొనేందుకు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె నిర్వహిస్తున్నామని ప్రసంగటిత రంగ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని సమ్మెను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో సత్తుపల్లి డివిజన్ కార్యదర్శి శీలం సత్యనారాయణ రెడ్డి, సిపిఎం మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వర రావు, నల్లమోతు మోహన్ రావు, పులి కృష్ణయ్య, సుధా వెంకట నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# స్టెప్- అప్ హెూమ్‌లోన్ గురించి తెలుసా? ఎవరికి ప్రయోజనకరం?



సొంతింటి కల నెరవేర్చుకోవడం అంత సులువు కాదు. చాలా మంది సొంతిల్లు కొందామని ప్రయత్నించి.. ఈఎంఐ భారం గురించి ఆలోచించి తమ నిర్ణయాన్ని ఎప్పటికప్పుడు వాయిదా వేస్తుంటారు. ఈలోగా ఇళ్ల ధరలు పెరిగిపోతుంటాయి. దీంతో సొంతింటి కల కలగానే మిగిలిపోతుంటుంది. ముఖ్యంగా కెరీర్ ఆరంభంలో ఉండేవారికి ఇలాంటి అనుభవం ఎదురవుతూ ఉంటుంది. భవిష్యత్‌లో వేతనం పెరుగుతుందన్న నమ్మకం ఉన్నా.. అప్పటి వరకు వేచి చూస్తే ఇళ్ల ధరలు అంతకుమించి పెరిగిపోతుంటాయి. అలాంటి వారి కోసమే ఉన్న రుణ సదుపాయం.. స్టెప్- అప్ హెూమ్‌లోన్ సాధారణంగా ఓ 25 ఏళ్లకు గృహ రుణం తీసుకుంటే.. మొత్తాన్ని బట్టి నెల నెలా ఈఎంఐ చెల్లించాల్సి ఉంటుంది. తొలినాళ్లలో ఈఎంఐలో వడ్డీ భాగం అధికంగా, అసలు భాగం తక్కువగా ఉంటుంది. ఏళ్లు గడిచేకొద్దీ చెల్లించే మొత్తంలో ప్రిన్సిపల్ అమౌంట్ పెరుగుతుంటుంది. ఈఎంఐలో మాత్రం ఎలాంటి మార్పు ఉండదు. స్టెప్-అప్ హెూమ్‌లోన్ విషయంలో ఆరంభంలో ఈఎంఐ మొత్తం తక్కువగా ఉంటుంది. కాలక్రమేణా ఆ మొత్తం పెరుగుతుంటుంది. ఎవరికైనా కెరీర్ ప్రారంభంలో వేతనాలు తక్కువగా ఉంటాయి. తర్వాత పెరుగుతుంటాయి. అలాంటి వారికి ఈ తరహా రుణ విధానం ప్రయోజనకంగా ఉంటుంది. వివిధ బ్యాంకులు ఈ తరహా రుణాలను అందిస్తున్నాయి. స్టెప్ హెూమ్‌లోన్ విధానంలో ఈఎంఐ తక్కువగా ఉండడం వల్ల ఎక్కువ రుణ మొత్తంలో పొందేందుకూ వీలుంటుంది. తక్కువ వయసులోనే గృహ రుణాన్ని పొందొచ్చు. దీర్ఘకాలం పాటు చెల్లించే వెసులుబాటు లభిస్తుంది. కెరీర్ ఆరంభంలోనే ఆదాయపు పన్ను ప్రయోజనాలు పొందొచ్చు. అదే సమయంలో సాధారణ గృహ రుణంతో పోలిస్తే స్టెప్-హెూమ్ లోన్ విషయంలో ఎక్కువ వడ్డీ చెల్లించాల్సి రావొచ్చు. మీ వేతనంలో ఊహించినంత పెరుగుదల లేకపోతే భవిష్యత్‌లో ఈఎంఐ చెల్లించడంలో భారం కావొచ్చు. ఈ తరహా హెూమ్‌లోన్ విధానంలో కాలక్రమేణ ఈఎంఐ మొత్తం తగ్గుతుంటుంది. కెరీర్‌లో మంచి పొజిషన్‌లో ఉండి ఎక్కువ మొత్తంలో ఆర్జిస్తూ.. భవిష్యత్‌లో ఈఎంఐ భారం తగ్గించుకోవాలనుకునే వారికి ఈ తరహా హెూమ్‌లోన్ ప్రయోజనకరంగా ఉంటుంది. ఉదాహరణకు ఎవరైతే రిటర్మెంట్‌కు మరికొన్నేళ్ల దూరంలో ఉంటారో వారు ఈ ఆప్షన్‌ను పరిశీలించొచ్చు. ఆరంభంలో ఎక్కువ మొత్తంలో ఈఎంఐ చెల్లించాల్సి ఉంటుందనేది గుర్తుంచుకోవాలి. చివరిగా: గృహ రుణం తీసుకునేటప్పుడు వయసును బట్టి స్టెప్- అప్ లేదా స్టెప్ - డౌన్ రుణాలను పరిశీలించొచ్చు. సాధారణ రుణంతో పోలిస్తే ఎంతవరకు ప్రయోజనం అనేది బేరీజు వేసుకున్నాకే తుది నిర్ణయం తీసుకోవాలి.

# బిజినెస్

## వంటగ్యాస్ ఈకేవైసీకి తుది గడువుపై.. కేంద్ర మంత్రి క్లారిటీ



దిల్లీ: గ్యాస్ వినియోగదారులు ఈకేవైసీ నమోదు ప్రక్రియ చేపట్టాలంటూ కొన్ని నెలల కిందట కేంద్రప్రభుత్వం చమురు మార్కెటింగ్ కంపెనీలను ఆదేశించింది. దీంతో ఎల్‌పీజీ కంపెనీలు ఈ ప్రక్రియను ప్రారంభించాయి. అయితే, గ్యాస్ ఏజెన్సీల వద్ద మాత్రమే ఈకేవైసీని నమోదు చేయాలని కొన్ని కంపెనీలు పట్టుబడుతుండటంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. దీనిపై తాజాగా కేరళ శాసనసభ ప్రతిపక్ష నేత వీడీ సతీశన్.. కేంద్రమంత్రి హర్‌దీప్‌సింగ్ పూరీ కి లేఖ రాశారు. దీనిపై స్పందించిన కేంద్రమంత్రి.. ఈకేవైసీ ప్రక్రియపై క్లారిటీ ఇచ్చారు. అంతేగాక.. దీని నమోదుకు ఎలాంటి తుది గడువు విధించలేదని స్పష్టం చేశారు. "బోగస్ కస్టమర్లను తొలగించేందుకే చమురు మార్కెటింగ్ సంస్థలు ఈకేవైసీ ఆధార్ అథెంటికేషన్ పక్రియను చేపడుతున్నాయి. గత 8 నెలలుగా ఇది కొనసాగుతోంది. ఎల్‌పీజీ డెలివరీ సిబ్బంది గ్యాస్ సిలిండర్లను డెలివరీ చేసే సమయంలోనే కస్టమర్స్ వివరాలను వెరిఫై చేస్తారు. వారి మొబైల్ ఫోన్లలోని యాప్‌తో వినియోగదారుల ఆధార్ వివరాలను నమోదు చేసుకొని ఈ ప్రక్రియను పూర్తి చేస్తారు. లేదా కస్టమర్లు తమ సౌలభ్యం మేరకు దగ్గర్లోని డిస్ట్రిబ్యూటర్ షోరూమ్‌కు వెళ్లి కూడా దీన్ని పూర్తి చేయొచ్చు. దీంతో పాటు చమురు మార్కెటింగ్ సంస్థల యాప్‌లను ఇన్‌స్టాల్ చేసుకొని సొంతంగా కేవైసీ అప్‌డేట్ చేసుకోవచ్చు" అని కేంద్రమంత్రి వివరించారు. ఈ ప్రక్రియను పూర్తి చేసేందుకు చమురు సంస్థలు గానీ.. కేంద్ర ప్రభుత్వం గానీ ఎలాంటి తుది గడువు విధించలేదని హర్‌దీప్ సింగ్ పూరీ స్పష్టం చేశారు. ఎల్‌పీజీ ఏజెన్సీల్లోనే కచ్చితంగా ఈకేవైసీ నమోదు చేయాలనే నిబంధనేదీ లేదని వెల్లడించారు. వినియోగదారులకు కంపెనీలు ఎలాంటి అసౌకర్యం కలిగించబోవని తెలిపారు.

## 80,100 ఎగువకు సెన్సెక్స్.. 24,350 పైన నిఫ్టీ




ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు మంగళవారం లాభాలతో ప్రారంభమయ్యాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని సానుకూల సంకేతాలు మన సూచీలకు దన్నుగా నిలుస్తున్నాయి. ఉదయం 9:25 గంటల సమయంలో సెన్సెక్స్ 183 పాయింట్ల లాభంతో 80,143 వద్ద కొనసాగుతోంది. నిఫ్టీ 39 పాయింట్లు పెరిగి 24,360 వద్ద ట్రేడవుతోంది. డాలరుతో పోలిస్తే రూపాయి మారకం విలువ రూ.83.50 వద్ద ప్రారంభమైంది. సెన్సెక్స్-30 సూచీలో మారుతీ, ఎం అండ్ ఎం, టైటన్, ఎస్‌బీఐ, ఎల్ అండ్ టీ, కోటక్ మహీంద్రా బ్యాంక్, అదానీ పోర్ట్స్, ఐటీసీ, బజాజ్ ఫిన్‌సర్వ్, ఏషియన్ పెయింట్స్, టీసీఎస్ షేర్లు లాభాల్లో ఉన్నాయి. రిలయన్స్, జేఎస్‌డబ్ల్యూ స్టీల్, యాక్సిస్ బ్యాంక్, టెక్ మహీంద్రా, అల్ట్రాటెక్ సిమెంట్, ఇన్ఫోసిస్, పవర్ గ్రిడ్, ఐసీఐసీఐ బ్యాంక్ షేర్లు నష్టాల్లో కొనసాగుతున్నాయి. అమెరికా మార్కెట్లు సోమవారం లాభాలతో ముగిశాయి. అక్కడినుంచి సంకేతాలు అందుకున్న ఆసియా మార్కెట్లు నేడు సానుకూలంగా ట్రేడవుతున్నాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో బ్యారెల్ బ్రెంట్ చమురు ధర 85.65 డాలర్ల వద్ద కొనసాగుతోంది. విదేశీ సంస్థాగత మదుపర్లు సోమవారం నికరంగా రూ.61 కోట్ల విలువ చేసే షేర్లను కొనుగోలు చేశారు. దేశీయ సంస్థాగత మదుపర్లు సైతం రూ.2,867 కోట్ల వాటాలను కొన్నారు.

# ఆరోగ్యం- మహాభాగ్యం

## ఒంటినిండా ముళ్లున్న ఈ పండు ఏడాదికి ఒక్కటి తింటే చాలు..

### క్యాన్సర్‌కు రామబాణం, గుండెకు శ్రీరామరక్ష..!

పూర్తి ప్రయోజనాలు, అప్రయోజనాలను అర్థం చేసుకోవడానికి మరిన్ని పరిశోధనలు అవసరమని శాస్త్రవేత్తలు అంటున్నారు. మీ ఆహారంలో లక్ష్మణ ఫలాన్ని చేర్చుకోవడం సులభం. ఈ పండ్లను తాజాగా తినండి, స్మూతీలలో కలుపుకోవచ్చు. లేదంటే జ్యూస్ గా కూడా తీసుకోచ్చు. యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉండే ఈ పండు బాక్టీరియల్ ఇన్ఫెక్షన్ల నుండి రక్షిస్తుంది. మధుమేహాన్ని నియంత్రిస్తుంది. ఇది గుండెపోటులను కూడా నివారిస్తుంది. ప్రకృతి ప్రసాదించిన ఆహార సంపదలో కొన్ని విలువైన రత్నాలు దాగి ఉన్నాయి. వాటి గురించి వింటే మీరు ఆశ్చర్యపోతారు. అలాంటి అద్భుతమైన పండ్లలో ఆకుపచ్చ ముళ్ల పండు ఒకటి. దీనిని ప్రపంచవ్యాప్తంగా క్యాన్సర్‌కు వ్యతిరేకంగా శక్తివంతమైన ఆయుధంగా పరిగణిస్తున్నారు. దీని పేరు 'సోర్సోప్' లేదా 'గ్రావియోలా'. దీనినే లక్ష్మణ ఫలం, లేదా హనుమాన్ పండు అని కూడా పిలుస్తారు. ముల్లు కలిగి ఆకుపచ్చ రంగులో ఉండే ఈ పండు బయటి నుండి చూడటానికి గట్టిగా కనిపిస్తుంది. కానీ లోపలి నుండి చూస్తే అది మృదువుగా, జ్యుసిగా, ఉంటుంది. ఆరోగ్యానికి అవసరమైన విలువైన లక్షణాలతో నిండి ఉంటుంది. దీని ఆకులు, పండ్లు, విత్తనాలు క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులతో పోరాడే అద్భుతమైన సామర్థ్యాలను కలిగి ఉంటాయి. మధ్య, దక్షిణ అమెరికాలో సాంప్రదాయ వైద్యంలో భాగమైన ఈ పండు ఇప్పుడు దాని ఆరోగ్య ప్రయోజనాల కోసం వార్తల్లో నిలిచింది. క్యాన్సర్‌తో పోరాడటం నుండి గుండెపోటును నివారించడం వరకు దీనికి అనేక ప్రయోజనాలు ఉన్నాయి. లక్ష్మణ పండు స్ట్రాబెర్రీ, అరటిపండు మిశ్రమం లాంటి రుచిని కలిగి ఉంటుంది. దీని గుజ్జు చాలా క్రీమీగా ఉంటుంది. పోషకాల విషయానికొస్తే ఒక కప్పు లక్ష్మణ పండులో 148 కేలరీలు, 7.42 గ్రాముల ఫైబర్, 37.8 గ్రాముల కార్బోహైడ్రేట్లు ఉంటాయి. ఇందులో విటమిన్ సి, పొటాషియం, మెగ్నీషియం, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి. ఇది తక్కువ గ్లైసెమిక్ సూచికను కలిగి ఉన్నందున, ఇది మధుమేహ రోగులకు కూడా ప్రయోజనకరంగా ఉంటుంది. కడుపు నొప్పి, జ్వరం, పరాన్నజీవి ఇన్ఫెక్షన్లు, అధిక రక్తపోటు వంటి సమస్యలకు చికిత్స చేయడానికి లక్ష్మణ పండును ఉపయోగిస్తారు. క్యాన్సర్‌తో పోరాడడంలో లక్ష్మణ పండు ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. జర్నల్ ఆఫ్ మెడిసినల్ కెమిస్ట్రీలో ప్రచురితమైన ఒక అధ్యయనంలో లాక్టోబాసిల్లస్‌లోని సమ్మేళనాలు రొమ్ము క్యాన్సర్ కణాలను నాశనం చేయడంలో కీమోథెరపీ కంటే ఎక్కువ ప్రభావవంతంగా ఉంటాయని కనుగొన్నారు. 2016లో 'సైంటిఫిక్ రిపోర్ట్స్'లో ప్రచురితమైన ఒక అధ్యయనం, ప్రోస్టేట్ క్యాన్సర్‌పై లక్ష్మణ పండు ప్రభావాన్ని చూపించింది. ఈ అధ్యయనం ఎలుకలపై జరిగింది. 2024 సమీక్షలో లక్ష్మణ పండ్లు క్యాన్సర్ కణాలను చంపే సామర్థ్యాన్ని కలిగి ఉన్నాయని కనుగొన్నారు. ఇది వాపును తగ్గిస్తుందని చెబుతారు. ఇందులో ఉండే అసిటోజెనిన్లు, ఆల్కలాయిడ్స్ మరియు ఫ్లేవనాయిడ్లు వంటి సమ్మేళనాలు క్యాన్సర్‌ను నివారించడంలో సహాయపడతాయి. అయితే, లక్ష్మణ పండు కూడా కొన్ని దుష్ప్రభావాలను కలిగి ఉంటుంది. 2022 అధ్యయనం ప్రకారం, అధిక స్థాయిలో అసిటోజెనిన్‌లు నరాలకు విషపూరితం కావచ్చని, పార్కిన్సన్స్ వంటి వ్యాధుల ప్రమాదాన్ని పెంచుతుందని హెచ్చరించింది. దాని పూర్తి ప్రయోజనాలు, అప్రయోజనాలను అర్థం చేసుకోవడానికి మరిన్ని పరిశోధనలు అవసరమని శాస్త్రవేత్తలు అంటున్నారు. మీ ఆహారంలో లక్ష్మణ ఫలాన్ని చేర్చుకోవడం సులభం. ఈ పండ్లను తాజాగా తినండి, స్మూతీలలో కలుపుకోవచ్చు. లేదంటే జ్యూస్ గా కూడా తీసుకోచ్చు. యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉండే ఈ పండు బాక్టీరియల్ ఇన్ఫెక్షన్ల నుండి రక్షిస్తుంది. మధుమేహాన్ని నియంత్రిస్తుంది. ఇది గుండెపోటులను కూడా నివారిస్తుంది.



## రోజూ పెరుగు తింటున్నారా.. అయితే, ఈ విషయాలు తప్పక తెలుసుకోండి..!



పెరుగు...దాదాపు అందరూ ఇష్టంగా తింటూ ఉంటారు. ఇక వేసవిలో అయితే, పెరుగు డిమాండ్ ప్రత్యేకించి చెప్పనక్కర్లేదు. వేసవి తాపం నుంచి ఉపశమనం కోసం చాలా మంది పెరుగు, మజ్జిగను తీసుకుంటారు. అయితే, ఇలా ఏదో ఒక రూపంలో రోజూ పెరుగు తీసుకుంటే శరీరంలో ఎలాంటి మార్పులు కలుగుతాయో పోషకాహార నిపుణులు ఏం చెబుతున్నారో ఇక్కడ తెలుసుకుందాం...పెరుగు తినడం వల్ల పుష్కలమైన ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. పెరుగులో ప్రోటీన్స్, కాల్షియం, విటమిన్లు, మినరల్స్ ఇలా శరీరానికి అవసరమైన పోషకాలు ఎన్నో ఉన్నాయి. ఇవన్నీ కూడా ఎముకలకి చాలా మంచిది. పెరుగులోని ప్రోబయోటిక్స్ జీర్ణక్రియని మెరుగ్గా చేస్తుంది. ఇది అసిడిటీ, గ్యాస్, మలబద్ధకం వంటి సమస్యలు దూరమవుతాయి. రోజూ పెరుగు తీసుకోవడం వల్ల అనేక ఆరోగ్య సమస్యలకు దూరంగా ఉండవచ్చునని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. పెరుగులోని కాల్షియం, విటమిన్లు, కేలరీలు, ప్రోటీన్ శరీరానికి సరైన పోషణను అందిస్తాయి. పెరుగు కాల్షియం, విటమిన్లు %దీ2, దీ%12, పొటాషియం, మెగ్నీషియం వంటి అనేక ముఖ్యమైన పోషకాలతో నిండి ఉంటుంది. పెరుగును క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల కొలెస్ట్రాల్ స్థాయిలు తగ్గుతాయి. పెరుగులో కొవ్వు తక్కువగా ఉంటుంది. గుడ్ కొలెస్ట్రాల్ ఉంటుంది. ఇందులోని కొవ్వు గుండె ఆరోగ్యానికి చాలా మంచిది. రోజూ పెరుగు తీసుకోవడం వల్ల అధిక రక్తపోటు తగ్గుతుంది. పెరుగులోని ప్రోటీన్స్ అతిగా తినడాన్ని తగ్గిస్తుంది. కాబట్టి బరువు కూడా తగ్గుతారు. ఇక ఇందులోని కాల్షియం తలనొప్పి తగ్గిస్తాయి. అంతేకాదు..పెరుగు తీసుకోవడం వల్ల శరీర రోగనిరోధక శక్తి పెరుగుతుంది. పెరుగు చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడుతుంది. పెరుగు చుండ్రుతో సహా అనేక జుట్టు సమస్యలను తగ్గిస్తుంది.

## చికెన్ కూర



వాతావరణం చల్లగా మారుతున్నప్పుడు మసాలా కూరలు తినాలనిపించడం సహజం. అవి కూడా చికెన్‌తో అయితే... ఇంక తిరుగేముంది. అందుకే అవకాశం వచ్చినప్పుడల్లా ఇలా రకరకాలుగా చికెన్ వెరైటీలు చేసుకుని ఆస్వాదిస్తే ఎలా ఉంటుందంటారూ...

### కడాయి చికెన్

**కావలసినవి:** చికెన్: అరకేజీ, ఉల్లిపాయ ముక్కలు: ముప్పావుకప్పు, టొమాటో గుజ్జు: ఒకటింబావు కప్పు, అల్లంవెల్లుల్లి పేస్టు: టేబుల్‌స్పూను, క్యాప్సికం: ఒకటి, కారం: చెంచా, పసుపు: పావుచెంచా, ఉప్పు: తగినంత, జీలకర్ర: అరచెంచా, గరంమసాలా: చెంచా, వెన్న: టేబుల్‌స్పూను, నూనె: పావుకప్పు.

**మసాలా కోసం:** దనియాలు: టేబుల్‌స్పూను, సోంపు: చెంచా, లవంగాలు: రెండు, దాల్చినచెక్క: చిన్నముక్క, యాలకులు: మూడు, మిరియాలు: పావుచెంచా, ఎండుమిర్చి: రెండు.

**తయారీ విధానం:** మసాలాకోసం పెట్టుకున్న పదార్థాలను దోరగా వేయించుకుని పొడి చేసుకోవాలి. స్టవ్‌మీద కడాయిని పెట్టి నూనె వేసి జీలకర్ర, సగం ఉల్లిపాయముక్కలు, అల్లంవెల్లుల్లిపేస్టు వేయించి చికెన్ వేయాలి. ఇందులో కారం, పసుపు, తగినంత ఉప్పు, గరంమసాలా, చేసిపెట్టుకున్న మసాలా రెండు పెద్ద చెంచాలు, టొమాటో గుజ్జు వేసి కలిపి మూత పెట్టాలి. చికెన్ ముప్పావువంతు ఉడికాక దింపేయాలి. మరో కడాయిని స్టవ్‌మీద పెట్టి వెన్న వేసి క్యాప్సికం ముక్కలు, మిగిలిన ఉల్లిపాయముక్కలు వేయించి చికెన్ కూర వేసి కలపాలి. చికెన్ పూర్తిగా ఉడికాక స్టవ్ కట్టేస్తే చాలు.

## కరకగూడెం పోలీస్ స్టేషన్ పరిధిలోని రేగళ్ల గుత్తికొయ గ్రామంలో ఏర్పాటు చేసిన కమ్యూనిటీ కనెక్ట్ ప్రోగ్రాంలో పాల్గొన్న అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ నరేందర్..



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ 7 జూలై /అక్షరం న్యూస్ : జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ఆదేశాల మేరకు కరకగూడెం పోలీసుల ఆధ్వర్యంలో రేగళ్ల గుత్తికోయ గ్రామంలో కమ్యూనిటీ కనెక్ట్ ప్రోగ్రాంను నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ జి.నరేందర్ పాల్గొన్నారు.మణుగూరు డిఎస్పీ రవీందర్ రెడ్డి కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ గ్రామంలో ప్రతి ఇంటిని పోలీసులు క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టారు.అనంతరం గ్రామస్తులందరితో సమావేశమై అక్కడ నివసించే చిన్న పిల్లలకు పలకలు,పుస్తకాలతో పాటు, మహిళలకు నిత్యావసర వస్తువులను పంపిణీ చేశారు.అదేవిధంగా గ్రామంలోని యువతకు వాలీబాల్ కిట్లను కూడా అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా ఓఎస్డి మాట్లాడుతూ మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో నివసించే ఆదివాసి ప్రజలకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు.జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ సారధ్యంలో ఆదివాసీ ప్రజలకు విద్య,వైద్యం,రవాణా వంటి కనీస సౌకర్యాలను అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని అన్నారు.గ్రామంలోకి ఎవరైనా కొత్త వ్యక్తులు ప్రవేశిస్తే వెంటనే పోలీసు వారికి సమాచారం అందించాలని,అదేవిధంగా నిషేధిత మావోయిస్టులకు ఎలాంటి సహాయ సహకారాలు అందించవద్దని గ్రామస్తులకు సూచించారు.గ్రామంలోని పొలం పనులకు వెళ్లే మహిళలకు వర్షాకాలం ఇబ్బంది కలగకుండా ప్లాస్టిక్ రైన్ కోట్స్ ను అందించారు. ఈ కార్యక్రమంలో ఏడూళ్ల బయ్యారం సీఐ వెంకటేశ్వర్లు,కరకగూడెం ఎస్సై పివిఎన్ రావు,పోలీస్ స్టేషన్ సిబ్బంది మరియు స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.

## భట్టి విక్రమార్క బహిరంగ సభను విజయవంతం చేయండి...

**యువజన కాంగ్రెస్ మహబూబాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు అల్లం గణేష్**



మహబూబాబాద్ / కేసముద్రం / జూలై 7 / (అక్షరం న్యూస్):–కేసముద్రం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గొలెపల్లి మహేందర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పత్రిక విలేకరుల సమావేశంలో ముఖ్య అతిథులుగా యువజన కాంగ్రెస్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు అజ్మీర సురేష్ నాయక్ యువజన కాంగ్రెస్ మహబూబాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు అల్లం గణేష్ యాదవ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా అల్లం గణేష్ మాట్లాడుతూ మంగళవారం నాడు కేసముద్రం మండల కేంద్రంలో జరగబోయే అభివృద్ధి కార్యక్రమాలు శంకుస్థాపనలు మరియు భారీ బహిరంగ సభకు ముఖ్య అతిథులుగా వచ్చేస్తున్న ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ముఖ్యమంత్రి సలహాదారులు వేం నరేందర్ రెడ్డి,మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి,తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , సితక్క, కొండ సురేఖ,ఎంపీ బలరాం నాయక్ ,ఎమ్మెల్యే మురళి నాయక్, ప్రభుత్వ విప్ రామచంద్రనాయక్ పాల్గొనే ఈ బహిరంగ సభను కేసముద్రం మండల పరిధిలో యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో నియోజవర్గ అధ్యక్షుడు గార్లపాటి సాయి తేజ, ఉపాధ్యక్షులు కోదండపాణి,హరికృష్ణ,జిల్లా ప్రధాన కార్యదర్శి తోట అఖిల్ కుమార్, నియోజవర్గ ప్రధాన కార్యదర్శి మహేందర్ రెడ్డి,మండల ఉపాధ్యక్షులు ఎండి సమీర్, బానోత్ అభిషేక్,ముజ్జు షేక్,పట్టణ అధ్యక్షుడు రియాజ్,రఫీ,బదవత్ పవన్ కళ్యాణ్, ఎండీ రషీద్ ఖాన్,పరకాల కుమార్,కళాధర్, యూత్ కాంగ్రెస్ నాయకులు, తదితరులు ఉన్నారు.

## అక్రమ మైనింగ్ గురించి ప్రజావాణిలో ఫిర్యాదు



మహబూబాబాద్ /కేసముద్రం /జూలై 7/(అక్షరం న్యూస్) కాట్రపల్లి గ్రామంలో జరుగుతున్న అక్రమ మైనింగ్ గురించి సోమవారం నాడు ప్రజావాణిలో జిల్లా కలెక్టరేట్ జిల్లా అధికారులతో సహా స్థానిక ఎమ్మార్వో,ఆర్డీవో జిల్లా పంచాయతీ శాఖ అధికారుల అందరికీ ఫిర్యాదు చేయడం జరిగింది.ఫిర్యాదు గల కారణాలు నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న సాయి బాలాజీ గ్రానైట్ వారు ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఇబ్బందులకు గురి చేస్తూ రాత్రి సమయంలో సైతం బాంబుల మూతతో గ్రామాన్ని దద్దరిల్లేలా చేస్తున్నారు.దీనివల్ల గ్రామానికి ఆనుకొని ఉన్న ఈ క్వారీ శబ్దాలు మరియు భూమి కల్పించడం వల్ల అనేక ఇండ్లకు గోడలు బీటలు వారాయి గుండ సంబంధిత రోగులు చిన్న పిల్లల వృద్ధులు ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకొని జీవనం సాగిస్తున్నారు ఇంకా రోడ్ల పరిస్థితి మరి అద్వానంగా ఉంది అధిక లోడుతో వెళ్తున్న ఈ లారీల వల్ల అనేక ప్రమాదాలు జరిగి అనేక మంది ప్రాణాలు కూడా కోల్పోవడం జరిగింది రోడ్ల గుంతలు మాయమై వాహనదారులు అనేక ప్రమాదాలకు గురవుతూ ప్రాణాలు కూడా కోల్పోయిన పరిస్థితి ఉంది ఈ క్వారీ నుంచి వచ్చే కలుషిత నీరు, బాంబుల రసాయనాల వల్ల వచ్చే కలుషితం వల్ల పక్కనే ఉన్న నదీ జలాలు పంట పొలాలు కలుషితమై చేపలు మరియు ఇతర మూగజీవాలు ప్రాణాలు వదులుతున్నాయి దయచేసి సంబంధిత శాఖ అధికారులు వెంటనే స్పందించి గ్రామాన్ని ఆనుకొని ఉన్న ఈ గ్రానైట్ వారిని వెంటనే మూసివేయాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేస్తున్నాం అని ప్రజలు పేర్కొన్నారు.

# ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**ముఖ్య అతిథులుగా హాజరైన సమ్మయ్య గౌడ్**



మహబూబాబాద్/ కేసముద్రం/జూలై 7/(అక్షరం న్యూస్ (కేసముద్రం మండల కేంద్రంలో అంబేద్కర్,పూలే సెంటర్ లో ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కొమ్ము నాగరాజు ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ చేసి ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సమ్మి గౌడ్ ఫౌండేషన్ అధినేత చిలువేరు సమ్మయ్య గౌడ్,ఎంఎస్పి జిల్లా నాయకుడు కంటిపూడి అరుణ్ కుమార్,వీ హెచ్ పి ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలెపాక శంకర్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిలువేరు సమ్మయ్య గౌడ్ మాట్లాడుతూ... మాదిగ అని సగరువంగ చెప్పుకునేలా చేయడమే కాకుండా సబండవర్గాలను ఒక్కతాటిపై నడిపించే విధంగా ముందడుగు వేసిన వ్యక్తి మందకృష్ణ మాదిగ అని, అన్ని వర్గాల ప్రజల అభివృద్ధికి,గుర్తింపుకు ఆయన దిక్సూచి మారాడని, ఆనాడు అంబేద్కర్ ఏ విధంగా ప్రజలకు హక్కులను కల్పించాడో అదేవిధంగా ఆయన వేసిన బాటలో తాను కూడా ప్రజలను చైతన్యపరిచే విధంగా మారిన గొప్ప వ్యక్తి మందకృష్ణ మాదిగ అని అనంతరం ఎమ్మార్పీఎస్ నాయకులు అరుణ్, నాయకులు శంకర్ లు మాట్లాడుతూ. అరుణ్,గత 30 సంవత్సరాల నుండి ఏ బి సి డి వర్గీకరణ కోసం ఏర్పడిన ఉద్యమం 30 సంవత్సరాలుగా అలుపెరగని ఉద్యమం చేసి గతంలో ఉన్న అన్ని రాజకీయ పార్టీల మీద ఒత్తిడి తీసుకొచ్చి కేంద్రంలో ఉన్న బిజెపి వర్గీకరణ ఆమోదింప చేసేలా ఒత్తిడి తీసుకొచ్చి సాధించుకున్న ఘనత మందకృష్ణ మాదిగ అని,ఆయన నాయకత్వంలో ఈ రాష్ట్రంలో ఉండబడిన ప్రతి మాదిగ బిడ్డ చేశారని వారు తెలిపారు. ఎమ్మార్పీఎస్ సామాజిక ఉద్యమాలు చేసి వృద్ధులు వితంతువులు వికలాంగులకు పెన్షన్ పెంచడంలో ప్రభుత్వాల పైన ఉద్యమాలు చేసి తెల్ల రేషన్ కార్డుదారులకు 4 కేజీలు ఉన్న బియ్యాన్ని 6 కేజీలకు పెంచడంలో గుండె జబ్బుల బారిన పడిన పిల్లలకు పెద్దలకు ప్రభుత్వమే ఆరోగ్యశ్రీ ద్వారా ఆపరేషన్ చేయించి రోగాన్ని నయం చేయించాలని ఉద్యమం చేసిన ఘనత ఎమ్మార్పీఎస్ కు ఉన్నదని అదేవిధంగా ఎస్సీ ఎస్టీలకు రిజర్వేషన్లు ప్రమోషన్ కావాలని ఉద్యమం చేసిన సాధించిన ఘనత ఎమ్మార్పీఎస్ ఉందని, ప్రజలందరూ ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణలో భాగ మయ్యారని వారు తెలిపారు. కార్యక్రమంలో జెండా ఆవిష్కరణ అంబేద్కర్ సెంటర్లో ఎంఎస్పీ జిల్లా నాయకుడు కంటిపూడి అరుణ్ ఆవిష్కరించగా పూలే సెంటర్లో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కొమ్ము నాగరాజు ఆవిష్కరణ చేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి బిర్రు యుగేందర్ మాజీ వార్డ్ సభ్యులు తుంపిల్ల వెంకన్న,ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు కొమ్ము రవీందర్ మాదిగ,ఎమ్మార్పీఎస్ మండల సీనియర్ నాయకులు పోలేపాక నాగరాజు,దండు శ్రీనివాస్. మిట్టగడుపుల బిక్షం,మిట్టగడుపల జలంధర్,అంబేద్కర్ యువజన సంఘం మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వేల్పుగొండ ఏలియా, గద్దలయాక స్వామి,మిట్ట గడుపుల యాకయ్య,వీహెచ్పీఎస్ మండల నాయకులు మోడం రవీందర్ గౌడ్, ఎండి మహబూబ్, వల్లందాస్ సుధాకర్, వలందాస్ సుదర్శన్, ఎమ్మార్పీఎస్ మండల నాయకులు జన్ను కట్టయ్య,గడిపల్లి యాకయ్య.,ప్రభు జీవన్ పాస్టర్,వల్లందాస్ సుధాకర్,పాస్టర్ బజాజ్ షోరూం లింగరాజ్, కోరుకొండ పల్లి గ్రామ అధ్యక్షులు మాంకాల కర్ణాకర్ మాదిగ, సోమారపు వెంకటయ్య, ఏర్పుల మహేష్, కొండేటి కళాధర్, గుండేటి యాకయ్య, కొమ్ము ప్రభాకర్, పందుల ఎల్లమ్మ, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఆత్మీయ భరోసా భూమిలేని పేదలందరికీ ఇవ్వాలి...

**గొడిశాల వెంకన్న సిపిఎం పార్టీ మండల కార్యదర్శి**




మహబూబాబాద్ / కేసముద్రం /జూలై 7/(అక్షరం న్యూస్ ):–కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో జల్లే జయరాజు ఆధ్వర్యంలో జరిగిన సమావేశం లో సిపిఎం పార్టీ మండల కార్యదర్శ గొడిశాల వెంకన్న మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు పూర్తిగా అమలు చేయలేదని అన్నారు. భూమిలేని నిరుపేదలందరికీ ఇందిరమ్మ అభయాసం క్రింద సంవత్సరానికి రూ.12,000 ఇవ్వాలని మహిళలకు నెలకు 2500 లు ఇస్తామని ఇవ్వలేదన్నారు. అర్హులైన దళితులకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అభయాసం కింద సంవత్సరానికి రూ.12 లక్షలు ఇస్తామని చెప్పి దాని ఊసే లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సీ, ఎస్టీలకు సబ్ ప్లాన్ నిధులు కేటాయించాలని , నిరుద్యోగ యువతీ,యువకులకు నిరుద్యోగ భృతి కింద నెలకు 3000 రూపాయలు ఇస్తామని చెప్పి ప్రభుత్వం ఏర్పడి 18 నెలలు గడుస్తున్నా ఇచ్చిన హామీలు అమలు చేయలేదని అన్నారు.అదేవిధంగా అర్హులైన వికలాంగులకు,వితంతువులకు వృద్ధులకు,ఒంటరి మహిళలకు పింఛన్ల మంజూరు ఊసే లేదని ఆరోపించారు.అదేవిధంగా ఎన్నికల ముందు పింఛన్లు పెంచుతామని చెప్పి ఇప్పటివరకు పెంచలేదని అన్నారు.అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని, ప్రభుత్వ భూముల్లో గత 50 ఏళ్ల నుండి సాగు చేసుకుంటున్న రైతులకు అసైన్మెంట్ చేసి పట్టాలు ఇవ్వాలని అన్నారు.రాజీవ్ యువ వికాసం కింద అప్లై చేసుకున్న నిరుద్యోగులందరికీ తక్షణమే రాజీవ్ యువ వికాసాన్ని అమలు చేయాలని కోరారు. రైతులకు రెండు లక్షల పైగా ఉన్న పంట రుణాలను తక్షణమే మాఫీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు బొబ్బల యాకుబ్ రెడ్డి, వేల్పుగొండ సావిత్ర ,నీరుటి జలంధర్ ,సోమారపు ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# కాట్రపల్లిలో ఎమ్మార్పీఎస్ 31 వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు




మహబూబాబాద్ /కేసముద్రం/ జూలై 7/(అక్షరం న్యూస్):–కాట్రపల్లి గ్రామంలోని ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు జల్లే జాన్సన్ మాదిగ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ 31 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పద్మశ్రీ అవార్డు గ్రహీత మంద కృష్ణ మాదిగ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా టిపిసిసి సభ్యులు గుగులోతు దసురు నాయక్ పాల్గొని వారు మాట్లాడుతూ పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ గత మూడు దశాబ్దాలుగా ఎన్నో కష్ట నష్టాలకు ఓర్చుకుంటూ అవమానాలు భరిస్తూ అలుపెరుగని ఉద్యమ పోరాటం చేస్తూ భారత రాజ్యాంగంలో అంబేద్కర్ లో కల్పించిన హక్కులను రిజర్వేషన్లను కాపాడుకుంటూ ఎవరి జనాభా ఎంత దాని ప్రకారంగా ఎవరి వాటా రిజర్వేషన్లు వాళ్లు అనుభవిస్తూ ప్రభుత్వ ఫలాలు అందరూ సమానంగా అనుభవించాలని సామాజిక న్యాయం కావాలని నినాదంతో గత 31 సంవత్సరాల క్రితం ఎమ్మార్పీఎస్ ఉద్యమాన్ని ఆవిర్భవించి నాటినుండి నేటి వరకు ఎన్నో సామాజిక ఉద్యమాలు చేస్తూ సామాజిక న్యాయం కోసం అలుపెరగని పోరాటం చేస్తూ ఎస్సీ వర్గీకరణను సాధించి మాదిగ జాతికి అంకితం చేసిన మందకృష్ణ మాదిగ కి కృతజ్ఞతలు తెలియజేస్తూ ఈ ఎస్సీ వర్గీకరణ అమలకు సహకరించిన సుప్రీంకోర్టు న్యాయ నిపుణులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పెద్దలకు మంత్రులకు, ఎమ్మెల్యేలకు ధన్యవాదాలు తెలియజేస్తూ ఈ పోరాటంలో అసువులు బాసిన మాదిగ అమరవీరులకు నివాళులు అర్పిస్తూ భవిష్యత్తులో మంద కృష్ణ మాదిగ ఈ రాష్ట్ర ప్రజలకు ఒక దిక్సూచిగా నిలబడి బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఆయన అండగా నిలబడాలని కోరుకుంటూ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాట్రపల్లి గ్రామ ఎంఆర్పిఎస్ సీనియర్ నాయకులు, గుండెపాక సంజీవ,జల్లే యాకాంబరం, సందేపాక వెంకన్న,బూర సురేష్,జల్లే వెంకన్న, గుండెపాక మాణిక్యం,కలపాక లక్ష్మయ్య,మొరిగే మొగిలి, కాలేపాక సహదేవ, సౌరపు రాకేష్,బోడ సుమన్,యాకన్న, కటయ్య,దైద,చింటూ తదితరులు పాల్గొని ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.

# ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



మహబూబాబాద్ / కేసముద్రం /జూలై 7/(అక్షరం న్యూస్ ) కల్వల గ్రామంలో సోమవారం నాడు కేసముద్రం మండల ఉప అధ్యక్షుడు జల్లె హరీష్ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు ఘనంగా జరిపి జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. అనంతరం మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు కంటిపూడి అరుణ్, గ్రామ అధ్యక్షుడు మూరగుండ్ల విష్ణు, సీనియర్ నాయకులు మురగుండ్ల యాదగిరి, జల్లె లచ్చయ్య, కందిపాటి శ్యామ్,కందిపాటి నాగరాజు,ఆరపు అనూప్, కుమార్,నవీన్,ఎం.వెంకన్న, బి సంపత్, నందు, భాస్కర్,జి. సురేష్, సిహెచ్ ప్రభాకర్,వి. యాకయ్య, తదితర నాయకులు పాల్గొన్నారు..

# ప్రజా ఉద్యమ కవి గాయకులు నేర్నాల కిషోర్‌కి దక్కిన గౌరవం

**- గాయకుడు గసికంటి కుమార్**



చొప్పదండి/ కరీంనగర్,జులై 07 (అక్షరం న్యూస్)

తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక శాఖ సలహా మండలి సభ్యులుగా నియమితులైన తెలంగాణ ఉద్యమ కవి గాయకులు నేర్నాల కిషోర్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం టూరిజం భాష సంస్కృతిక శాఖ సలహాదారులుగా,ప్రభుత్వము ప్రకటించిన కమిటీలో నియమితులైన సందర్భంగా చొప్పదండి మండలం రాగంపేట గ్రామానికి చెందిన గాయకుడు గసికంటి కుమార స్వామి శుభాకాంక్షలు తెలియజేశారు.తెలంగాణ మలిదశ ఉద్యమ సాంస్కృతిక విభాగం తొలి కన్వీనర్ గా నియమించబడ్డ కిషోర్ నాడు తెలంగాణ ఉద్యమంలో, నేడు తెలంగాణ ఉద్యమ నిరుద్యోగ కళాకారుల ఉద్యోగ సాధనలో ఆయన చేస్తున్న కృషి చాలా గొప్పదని కుమార్ అన్నారు.

ఉద్యమ కవి గాయకులు నేర్నాల కిషోర్ గారు రాసినటువంటి పాటలుబాడర్లో సైనికుడా,భారత్ కు రక్షకుడామాకోసం ప్రాణాలిస్తివా ఓ సైనికుడా... పాటఎట్లున్నవే నాపల్లె ఎట్లున్నవే నా తల్లీ... పాటల రచయిత అనేక సామాజిక గీతాల రచయిత

తెలంగాణ ఉద్యమ గీతాలు అనేక పాటలు రాసి,ఉమ్మడి రాష్ట్రంలో నగారే మోగించాడని, ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోనిహుస్నాబాద్ , హుజురాబాద్ ప్రాంతాలకు వన్నె తెచ్చిన సామాజిక శక్తి ,తెలంగాణ ఉద్యమ సమయంలో లాఠీ దెబ్బలు తిని జైలు జీవితం గడిపిన తెలంగాణ ఉద్యమ కారుడు,పల్లెనుండి డిల్లీ దాకా ధూమ్ ధాం కార్యక్రమాలతో తనదైన ముద్ర వేసుకున్న నేర్నాల కిశోరన్న ,గత ప్రభుత్వం ఏర్పాటు చేసిన సాంస్కృతిక సారథికి రూపకర్త,

సారథిలో ఉద్యోగ నియామకాలు అవకతవకలు జరీగాయని సారథి కోఆర్డినేటర్ ఉద్యోగాలను సైతం వదులుకొని అపాయింట్ ఆడర్ లెటర్స్ ను హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో మీడియా సాక్షిగా చింపేసి భార్య భర్తలు ఇద్దరు గత ప్రభుత్వనికి నిరసన తెలిపి త్యాగం చేశారు ఇది ఒక గొప్ప చరిత్ర అని కుమార్ అన్నారు.

గత ప్రభుత్వ తప్పిదాన్ని ఎత్తి చూపి, తొలిసారి ప్రశ్నించిన మొదటి వ్యక్తి,తరువాత ఉద్యమ నిరుద్యోగ కళాకారుల ఉద్యోగ సాధనే లక్ష్యంగా గతంలో దుఃఖాల ధూమ్ ధాం ప్రోగ్రాం పేరుతో బస్సు యాత్రలు చేసి , తెలంగాణ రాష్ట్రంలో అనేక ప్రాంతాల్లో తిరిగి నిరసన కార్యక్రమాలు చేపట్టారని,గత పది సంవత్సరాలుగా నిరుద్యోగ కళాకారులకు ఉద్యోగాలు కల్పించాలని అనేక ప్రయత్నాలు చేస్తూన్నారు.గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీనీ ఒప్పించి

మేనిఫెస్టోలో పెట్టించడం జరిగిందని, ప్రస్తుత ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని కోరుతూ, రాష్ట్రంలో సారథి కోటాను పెంచి, నిరుద్యోగ ఉద్యమ కళాకారులకు ఉద్యోగ అవకాశాలు కల్పించి వెంటనే ఆదుకోవాలని ప్రభుత్వాన్నీ కోరాడు.టీపీసీసీ సాంస్కృతిక సేన గౌరవ అధ్యక్షులు చక్రాల రఘు కలిసి నడుస్తూన్నారు, ప్రతీ ఉమ్మడి జిల్లా జిల్లాకు పాటల పల్లకినీ మోస్తూ ముందుకు నడుస్తున్నారు,కళాకారులను ఏకం చేస్తూ కళాకారుల బతుకుల్లో వెలుగు నింపేందుకు కృషిచేస్తున్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గౌరవ మంత్రులను , ఎమ్మెల్యే లను,ఎమ్మెల్సీ లను ప్రజాప్రతినిధులను పాటల పల్లకి వేదికలపైకి ఆహ్వానించి దగాపడ్డ తెలంగాణ ఉద్యమ నిరుద్యోగ కళాకారుల దుఃఖాలను గోసను పాటల ద్వారా మాటద్వారా విన్నవిస్తున్నాడు. సారథి కళాకారులను సైతం కలుపుకొని వారి మద్దతును ప్రకటింపచేస్తూ వారి సమస్యలను కూడా ప్రజాప్రభుత్వం ప్రతినిధులకు వివరిస్తున్నాడు.

తెలంగాణ గాయాల వీణ మా పల్లె పాటలముల్లె

మా పల్లె ఎలమంద నేర్నాల కిశోరన్న ని తెలంగాణ ప్రభుత్వం టూరిజం, భాషా సాంస్కృతిక శాఖ సలహామండలి సభ్యునిగా కమిటీలో నియమించడం గొప్ప విషయంగా భావిస్తున్నారు.ఈ శుభసందర్భంగా కరీంనగర్ జిల్లా అధ్యక్షులు కళాకారులు ఉద్యమ కవి గాయకులు గుమ్మడి జలపతి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఉద్యమ కవి గాయకులు మావురాల ఎల్లమ్మ పేమ్ గసికంటి కుమార్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియచేశారు.

# ఉపాధ్యాయుల బదిలీలు నిర్వహించిన తర్వాతే పదోన్నతుల ప్రక్రియ చేపట్టాలి

**ుగత సంవత్సరం నిర్వహించిన గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల పదోన్నతులలో సుదూర ప్రాంతాలకు కేటాయింపు**

**ఇప్పుడు బదిలీలు చేపట్టకుండా పదోన్నతులు ఇస్తే వారికి తీరని అన్యాయయు**

**ఈ సంవత్సరం బదిలీలు చేపట్టకపోతే వచ్చే సంవత్సరం జనగణన నేపథ్యంలో కూడా చేపట్టడం వీలుకాదు**

**పూర్తిస్థాయిలో బదిలీలు, పదోన్నతుల ప్రక్రియ చేపట్టి సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులకు కూడా పదోన్నతులు ఇవ్వాలి**

**తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ కేసముద్రం మండల శాఖ అధ్యక్షులు గుండు సురేందర్ డిమాండ్**



మహబూబాబాద్ /కేసముద్రం /జూలై 7/ (అక్షరం న్యూస్): -బదిలీలు నిర్వహించకుండా ప్రధానోపాధ్యాయులకు పదోన్నతులు చేపడితే గత సంవత్సరం సుదూర ప్రాంతాలకు కేటాయించబడిన వారికి తీరని అన్యాయం జరుగుతుందని కాబట్టి ఈ విషయమై ప్రభుత్వం పునరాలోచించాలని బదిలీల అనంతరమే పదోన్నతుల ప్రక్రియ చేపట్టాలని తెలంగాణ ప్రోగ్రెస్సీవ్ టీచర్స్ ఫెడరేషన్ కేసముద్రం మండల శాఖ అధ్యక్షులు గుండు సురేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం నాడు టిపిటిఎఫ్ కేసముద్రం మండల శాఖ ఆధ్వర్యంలో మండలంలోని వివిధ పాఠశాలలను సందర్శిస్తూ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా అధ్యక్షులు సురేందర్ మాట్లాడుతూ గత సంవత్సరం గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల పదోన్నతులలో పదోన్నతి పొందిన ఉపాధ్యాయులు సుదూర ప్రాంతాలకు కేటాయించబడ్డారని ఇప్పుడు ప్రభుత్వం బదిలీలు చేపట్టకుండా పదోన్నతులు చేపడితే వారికి తీరని అన్యాయం జరుగుతుందని ప్రభుత్వానికి సూచించారు. కొత్తగా ప్రమోషన్ పొందే వాళ్లకేమో దగ్గరగా ఉండే అవకాశం ఇవ్వడం గత సంవత్సరం ప్రమోషన్లు పొందిన వారినేమో సుదూర ప్రాంతాలలో అలాగే ఉంచడం సమంజసం కాదని అన్నారు.

ఈ సంవత్సరం ఉపాధ్యాయ బదిలీలు చేపట్టకపోతే వచ్చే సంవత్సరం కేంద్ర ప్రభుత్వం జనగణన చేపడుతున్న నేపథ్యంలో అప్పుడు కూడా బదిలీలు చేపట్టడం సాధ్యం కాదని అన్నారు.కావున ఉపాధ్యాయులందరికి బదిలీలు నిర్వహించి ప్రమోషన్లు ఇవ్వడం ద్వారా ఏర్పడే ఖాళీలను డీఎస్సీ నిర్వహించి నింపే అవకాశం ఉంటుందని వివరించారు. తద్వారా విద్యార్థులకు మెరుగైన విద్య అందించడమే కాకుండా నిరుద్యోగుల జీవితాల్లో కూడా వెలుగులో నింపిన వారవుతారని అన్నారు. అనంతరం మండల ప్రధాన కార్యదర్శి నరసింహ రాజు మాట్లాడుతూ టిపిటిఎఫ్ మొదటి రోజు సభ్యత్వ నమోదు లో భాగంగా కేసముద్రం స్టేషన్, బ్రహ్మం గారి తండా, ఉప్పరపల్లి, అర్పనపల్లి, కాంట్రపల్లి, భవాని గడ్డ తండా, వెంకటగిరి,చంద్రు తండా, ఇంటికన్నె,కోరుకొండ పల్లి, మహమూద్ పట్నం, కస్తూర్బాగాంధీ, కేసముద్రం విలేజ్ లలో గల ప్రాథమిక మరియు ఉన్నత పాఠశాలలను సందర్శించి సభ్యత్వ నమోదుతో పాటు, ఆయా పాఠశాలల్లో ఉండే సమస్యల సేకరణ కూడా గావించామని అన్నారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శులు వీసం నర్సయ్య, మోహన్ కృష్ణ, ఊట్కూరి ప్రణయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఓపెన్ స్కూల్ ప్రవేశాలపై అవగాహన కల్పించాలి.... జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**ఓపెన్ స్కూల్ ప్రవేశాలపై తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ రూపొందించిన సమగ్ర సమాచార సంపుటిక బుక్ లెట్ ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్**



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూలై 7 (అక్షరంన్యూస్)

తెలంగాణ ఓపెన్ స్కూల్ ప్రవేశాలపై అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.

జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం ఓపెన్ స్కూల్ ప్రవేశాలపై తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ రూపొందించిన సమగ్ర సమాచార సంపుటిక బుక్ లెట్ ను, అదనపు కలెక్టర్లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూలి అనివార్య కారణాల వల్ల చదువు మధ్యలో నిలిపి వేసిన వారికి మరో అవకాశం కల్పిస్తూ 10వ తరగతి, ఇంటర్ పూర్తి చేసేలా తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ పని చేస్తుందని అన్నారు. 14 సంవత్సరాల వయస్సు నిండిన వారికి ఓపెన్ స్కూల్ 10వ తరగతి, 15 సంవత్సరాల వయస్సు నిండిన వారికి ఓపెన్ ఇంటర్ అడ్మిషన్ లభిస్తుందని అన్నారు.

ఓపెన్ స్కూల్ నందు తరగతులు సెలవు దినాల్లో ఉంటాయని, రెగ్యులర్ గా బయట పనులు చేసుకుంటూ చదువుకోవచ్చని, 10వ తరగతి ఫీజు 1500, ఇంటర్ ఫీజు 1800 రూపాయల లోపు ఉంటుందని అన్నారు. ఈ ఫీజుతో పాఠ్య పుస్తకాలను సైతం విద్యార్థులకు అందించడం జరుగుతుందని అన్నారు. ఆసక్తి గలవారు తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ అందిస్తున్న అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పిలుపు నిచ్చారు.

ఈ బుక్లెట్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఓపెన్ స్కూల్ జిల్లా కో ఆర్డినేటర్ మద్దినేని పాపారావు, అడల్ట్ ఎడ్యుకేషన్ డి.డి. అనిల్,సూపరింటెండెంట్ చావా శ్రీనివాస్ రావు, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ 31 వ ఆవిర్భావ దినోత్సవము మాదిగలకు నూతన శకం

**ఎమ్మార్పీఎస్ కరీంనగర్ జిల్లా యూత్ అధ్యక్షులు దీకొండ కుమారస్వామి**



చొప్పదండి /కరీంనగర్,జులై 07 (అక్షరం న్యూస్)

ఎస్సీ వర్గీకరణ ప్రకారము స్థానిక సమరంలో సర్పంచ్, ఎంపిటిసి మరియు జెడ్పిటిసి లలో అత్యధికంగా రిజర్వేషన్లు అమలు పరిచాలని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ని ఎమ్మార్పీఎస్ కరీంనగర్ జిల్లా యూత్ అధ్యక్షులు దీకొండ కుమారస్వామి కోరారు. ఎస్సీ శాసన నియోజకవర్గం లో దళితులకు పెద్ద పీఠం వేయాలని,స్థానిక సమరంలో దళిత మంత్రులు, శాసనసభ్యులు, దళిత యువతకు అవకాశం కల్పించాలని దీకొండ కుమారస్వామి డిమాండ్ చేశారు.

## శితిలావస్థలో తోగురుమామిడికుంట కెనాల్ బ్రిడ్జి

**నూతన బ్రిడ్జిని వెంటనే నిర్మించాలని**

**స్థానిక యువకుడు మాచర్ల రమేష్ డిమాండ్**





చొప్పదండి/ కరీంనగర్, జులై 07(అక్షరం న్యూస్ )

చొప్పదండి పట్టణం లోని తోగురుమామిడికుంట ఏరియా ప్రజలు ఉదయం లేచిన కానీ నుండి రాత్రి వరకు వివిధ రకాల పనుల కొరకు ప్రజలు రాకపోకలు నడిచే దారి అనగా ఎస్సారెస్పీ కెనాల్ బ్రిడ్జి శిథిలవస్తులలో ఉన్నది.అది ఎప్పుడు కూలి పోతున్నదో కూడా తెలియకుండా వున్నది.ప్రజలు ప్రాణాలు అరిచేతులలో పెట్టుకొని ప్రయాణం చేయవలసి వస్తుంది అలాగే ఈ బ్రిడ్జి మీది నుండే ఇక్కడ గల రైస్ మిల్ లకు వరి దాన్యం లోడ్ లారీలు, బియ్యం లారీలు రాకపోకలు కొనసాగిస్తుంటాయి.కావున ఈయొక్క బ్రిడ్జి స్థానంలో నూతన బ్రిడ్జిని నిర్మించాలని స్థానిక యువకుడు మాచర్ల రమేష్ కోరారు.

## చొప్పదండి ఫోటో, వీడియో గ్రాఫర్స్ నూతన కార్యవర్గం ఎన్నిక

**నూతన అధ్యక్షుడిగా బొడిగె అజయ్ కుమార్ గౌడ్ ఏకగ్రీవం**



చొప్పదండి/ కరీంనగర్,జులై 07 (అక్షరం న్యూస్)

చొప్పదండి ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా బొడిగె అజయ్ కుమార్ గౌడ్ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అసోసియేషన్ సభ్యుల సమక్షంలో నిర్వహించిన ఎన్నికలో ఉపాధ్యక్షుడిగా నెల్లి శేఖర్, ప్రధాన కార్యదర్శిగా అనుమాండ్ల మహేష్, కోశాధికారిగా సింహాచలం కన్నా, ప్రచార కార్యదర్శిగా వడ్లురి శశి, ముఖ్య సలహాదారులుగా తాటి పెల్లి శివకుమార్, సిరిపురం శ్రీనివాస్ ,సామల కిషోర్, మాచర్ల శ్రీనివాస్, గజ్జల రమేష్, ఉడుత రమేష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

## టిజీ ఐడిసీ చైర్మన్ మువ్వా ఆధ్వర్యంలో అభిమాని పుట్టినరోజు వేడుకలు..



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూలై 7( అక్షరంన్యూస్)

సత్తుపల్లి: పట్టణంలో పొంగులేటి, మువ్వా అభిమాని అయిన కాలినేని సాయి

పుట్టినరోజు వేడుక టిజీ ఐడిసీ చైర్మన్ మువ్వా విజయబాబు చేతుల మీదుగా జరిగినది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, పొంగులేటి, మువ్వా అభిమానులు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో దరఖాస్తు.... అల్లిపురంలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళు కేటాయింపు..

**దరఖాస్తుకు వెంటనే స్పందించిన జిల్లా కలెక్టర్..**



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూలై 7( అక్షరంన్యూస్)

ప్రజావాణిలో అందించిన దరఖాస్తుకు వెంటనే స్పందించిన జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సంబంధిత లబ్ధిదారునికి అల్లిపురంలో ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇంటిని కేటాయించి సమస్యను పరిష్కరించారు. ఖమ్మం మండలం ముస్తఫానగర్ కు చెందిన తుపాకుల శైలజకు 2022 లో వైయస్సార్ కాలనీలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇల్లు మంజూరు కాగా, అప్పుడు అనారోగ్య కారణాల వల్ల ఇల్లు తీసుకోలేక పోయామని, తమకు న్యాయం చేయాలని కోరుతూ సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో దరఖాస్తు చేసుకోగా వెంటనే స్పందించిన జిల్లా కలెక్టర్ సంబంధిత ఖమ్మం అర్బన్ మండల తహసిల్దార్ కు ఆదేశాలు జారీ చేసి, ఖమ్మం మండలం అల్లీపురం నందు నిర్మించబడిన ఇందిరమ్మ ఇల్లు (డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల) నందు డి3 బ్లాక్ లో జి1 ఇంటిని తుపాకుల శైలజకు కేటాయించారు. కలెక్టరేట్ లో, కలెక్టర్ ఇందిరమ్మ ఇంటి పట్టా ధృవపత్రంను తుపాకుల శైలజ దంపతులకు సోమవారం అందజేశారు. ప్రజావాణిలో దరఖాస్తు సమర్పించిన రోజే ఆ సమస్య పరిష్కారమై డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కేటాయించినందుకు లబ్ధిదారులు సంతోషాన్ని వ్యక్తం చేస్తూ కలెక్టర్, అధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో జిల్లా యంత్రాంగం కృషి చేస్తుందని, నిబంధనల మేరకు ఉన్న ప్రతి దరఖాస్తును పరిష్కరిస్తామని కలెక్టర్ ఈ సందర్భంగా అన్నారు.

## దురిశెట్టి నాగాచారి కి ఘన నివాళులు అర్పించిన..టిజీ ఐడిసీ చైర్మన్ మువ్వా విజయబాబు



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూలై 7( అక్షరంన్యూస్)

సత్తుపల్లి: పట్టణం లో ఇటీవల మరణించిన సాయి పూజిత శ్రీనివాసరావు తండ్రి దురిశెట్టి నాగాచారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించిన టిజీ ఐడిసీ చైర్మెన్ మువ్వా విజయబాబు . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పొంగులేటి, మువ్వా అభిమానులు పాల్గొన్నారు.

## నాగళ్ల రామారావు ని పరామర్శించిన టిజీ ఐడిసీ చైర్మన్ మువ్వా విజయబాబు



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూలై 7 (అక్షరంన్యూస్)

సత్తుపల్లి: పట్టణంలోని అయ్యగారిపేటకు చెందిన నాగళ్ల రామారావు ని ఆరోగ్య రీత్యా పరామర్శించిన టిజీ ఐడిసీ చైర్మెన్ మువ్వా విజయబాబు . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పొంగులేటి, మువ్వా అభిమానులు పాల్గొన్నారు.

## ఆహార భద్రత కార్డుదారులు అందరూ రేషన్ షాపులలో ఈకెవైసి చేయించుకోవాలి ...

**జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి చందన్ కుమార్**

**వాణిజ్య అవసరాలకు నాన్ డొమెస్టిక్‌సిలిండర్లను ఉపయోగించాలి..**

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూలై 7 (అక్షరంన్యూస్)

ప్రభుత్వ ఆదేశాలనుసారం ఆహారభద్రత కార్డుదారులు అందరూ రేషన్ షాపులలో ఈకెవైసి చేయించుకోవాలని జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి చందన్ కుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలోని 4,15,905 ఆహార భద్రత కార్డులకు 12,03,943 మొత్తం యూనిట్లకు గాను 9,64,236 యూనిట్లు మాత్రమే ఈకెవైసి చేయించుకున్నారని, మిగిలిన సభ్యులు అందరూ వెంటనే ఈకెవైసి చేయించాలని తెలిపారు.ఎన్ఫోర్స్మెంట్ స్టాఫ్ తనిఖీలలో ఖమ్మం నగరంలో వాణిజ్య సముదాయాలలో అనగా హోటల్స్, హాస్టల్స్, రెస్టారెంట్లలో గృహ ఉపయోగానికి వాడాల్సిన గ్యాస్ సిలిండర్లను ఉపయోగిస్తున్నట్లు తెలిసి, వారిపై 6 ఏ కేసు నమోదు చేస్తూ గ్యాస్ సిలిండర్లను స్వాధీనం చేసుకొన్నట్లు తెలిపారు. వాణిజ్య అవసరాలకు నాన్ డోమెస్టిక్ సిలిండర్లను ఉపయోగించాలని, లేని యెడల అట్టి వారిపై చట్టరీత్యా చర్యలు చేపట్టనున్నట్లు జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులు సత్వరమే పరిష్కరించాలి....

- **జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**
- **ప్రజావాణి పట్ల ప్రజలలో విశ్వాసం కల్పించాలి..**
- **మండల స్థాయిలో అధిక సమస్యలు పరిష్కారం కావాలి..**





ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూలై 7( అక్షరంన్యూస్)

ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి జిల్లా అధికారులను ఆదేశించారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూలి 2025 జనవరి నుండి ఇప్పటి వరకు పెండింగ్ ఉన్న185 ప్రజావాణి దరఖాస్తులను 7 రోజుల్లో పరిష్కరించాలని అన్నారు. ప్రజావాణి కార్యక్రమంపై ప్రజలలో నమ్మకం కలిగించాలని తెలిపారు. జిల్లా అధికారులు ప్రతి వారం మండల అధికారులతో ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారం పై సమీక్షించాలని అన్నారు. ఖమ్మం జిల్లాలో ప్రజావాణి కార్యక్రమం మండల స్థాయిలో సమర్థవంతంగా చేపట్టాలని, ప్రజల సమస్యలు చాలా వరకు మండలంలోనే పరిష్కారం కావాలని అన్నారు.

ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని కలెక్టర్ ఆదేశించారు. గ్రామ ప్రజలకు సంబంధించిన సామూహిక సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యతతో చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం అధికారులు ఒక అడుగు ముందుకు వేసి పని చేయాలని అన్నారు. జిల్లా అధికారులు క్షేత్ర స్థాయిలో ప్రభుత్వ పాఠశాలలను తనిఖీ చేస్తూ అక్కడ ఉన్న గ్యాప్స్ ను గుర్తించాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి అధికారి చెక్ లిస్ట్ తయారు చేసుకొని ప్రభుత్వ పాఠశాలల పనితీరుపై ఫీడ్ బ్యాక్ అందించాలని కలెక్టర్ తెలిపారు.ఖమ్మం అర్బన్ మండలం వెలుగుమట్ల గ్రామం వినోబా (నవోదయ) కాలనీ వాసులు సర్వే నెంబర్ 147, 148, 149 లో గత 11 ఏళ్లుగా భూదాన యజ్ఞ బోర్డు చైర్మన్ 2 వేల కుటుంబాలకు వంద గజాలు చొప్పున ఇచ్చిన ప్రొసీడింగ్స్ ఆధారంగా ఇల్లు నిర్మించుకొని నివాసం ఉంటున్నామని, త్రాగునీరు, కరెంట్ వంటి మౌళిక వసతులు కల్పించాలని హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసిందని, ఆ ఉత్తర్వుల ప్రకారం ప్రజలు పడుతున్న త్రాగునీరు, విద్యుత్ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఖమ్మం ఆర్డిఓకు రాస్తూ అవసరమైన చర్యలు వెంటనే తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. నేలకొండపల్లి మండలం బుద్ధారం గ్రామానికి చెందిన పర్వత నాగమణి తన కుమారుడు శ్రీరామ్ 6వ తరగతి చదువుతున్నాడని, నాయకన్ గూడెం గురుకులంలో సీటు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, బీసీ సంక్షేమ శాఖ ఆర్.సి.ఓ. రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. కొణిజెర్ల మండలం అన్నవరం గ్రామ పంచాయతీకి చెందిన చల్లా తిరుపతమ్మ తమకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఎంపిడిఓకు రాస్తూ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.

ఖమ్మం నగరానికి చెందిన ఎం. మల్లేశ్వరి తాను పిజి డిప్లమా కంప్యూటర్ చేసి ఉన్నానని, ప్రైవేట్ కంపెనీలో ఐదు సంవత్సరాల పాటు పని చేశానని, ప్రభుత్వ పాఠశాలలో కాంట్రాక్ట్ పద్ధతిన కంప్యూటర్ అసిస్టెంట్ గా పని చేశానని, పిఎంకేవివై సర్టిఫికెట్ ఉందని, ఉపాధి చూపించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా ఉపాధి అధికారికి రాస్తూ అవకాశం మేరకు చర్యలు తీసుకోవాలని అన్నారు.

వైరా మండలం గండగలపాడు గ్రామ ప్రజలు జాతీయ రహదారి వల్ల భూములు కోల్పోయిన రైతులకు మిగిలిన భూములకు వెళ్లేందుకు మార్గం లేదని, జాతీయ రహదారి పక్కన సర్వీస్ రోడ్డు, పంట కాలువలు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఆర్డిఓ ఖమ్మంకు రాస్తూ క్షేత్ర స్థాయిలో పర్యటించి పది రోజులలో నివేదిక అందించాలని కలెక్టర్ ఆదేశించారు. చింతకాని మండలం రైల్వే కాలనీ గ్రామస్తులు గ్రామంలో నూతన పంచాయతీ కార్యాలయ భవనం రోడ్డు పక్కన ఉన్న ప్రభుత్వ భూములలో నిర్మించాలని, జి.పి. భవనం నిర్మాణం కోసం ప్రైవేటు స్థలాలను సేకరించవద్దని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ఈ ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏ.ఓ. కె. శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణం వల్ల గండగలపాడు రైతులకు ఏర్పడిన పొలాలకు దారులు, సాగు నీటి కాలువలు పునరుద్ధరణ చేయాలి ..

**జిల్లా కలెక్టర్ కి రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులు వినతి ..**





ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జూలై 7 /వైరా (అక్షరంన్యూస్)

వైరా:- గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణం లో దెబ్బ తిన్న సాగు నీటి కాలువలు పునరుద్ధరణ, పంట పొలాలకు రైతుల ట్రాక్టర్లు వెళ్ళుటకు సౌకర్యం కల్పించాలి అని తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులు సోమవారం ఖమ్మం జిల్లా కలెక్టర్ దురుశెట్టి అను దీప్ కి వినతి పత్రం సమర్పించారు . ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు వైరా మున్సిపాలిటీ పరిధిలో గండగలపాడు రైతులు కోటి రూపాయలు విలువైన సాగు భూములు ఖమ్మం దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణం కోసం సాగు భూములు నేషనల్ హైవే అథారిటీ కి ఇచ్చారు అని హైవే నిర్మాణం చేసి రైతుల పొలాల్లో కి వంద సంవత్సరాల క్రితం నైజాం పరిపాలన కాలంలో ఏర్పాటు చేసిన పంట కాలువలు ధ్వంసం చేశారు అని తిరిగి పంట కాలువలు పునరుద్ధరణ చేయాలని అలాగే రైతులు పంట పొలాలకు కు దారులు లేకుండా మూసుకొని పోయి రైతులు ఇబ్బందులు పడుతున్నారు అని సర్వీస్ రోడ్డులు నిర్మాణం చేయాలని విజ్ఞప్తి చేశారు.

జిల్లా కలెక్టర్ దురుశెట్టి అను దీప్ మాట్లాడుతూ రెవెన్యూ డివిజన్ అధికారి తో గండగలపాడు వద్ద గ్రీన్ ఫీల్డ్ పరిశీలన చేయించి రైతుల ఇబ్బందులు పరిష్కారం చేస్తామని సర్వీస్ రోడ్డు ప్రతిపాదన తయారు చేస్తామని హామీ ఇచ్చారు

పంట కాలువలు వెంటనే పునరుద్ధరణ చేస్తామని ఖమ్మం దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే అథారిటీ పిడి దివ్య రైతులకు హామీ ఇచ్చారు, ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం పట్టణ అధ్యక్షులు మల్లెంపాటి రామారావు , మచ్చా సత్యం మచ్చా మణి, బోడు బాబు, బోల్లెపోగు శ్రీను, కామినేని రవి, గుమ్మా నరిసింహరావు , చిత్తారు మురళి, గోరింట్ల వెంకటేశ్వరరావు, గుంటుపల్లి మాధవరావు, గోల్లమూడి బుజ్జి,పొన్నెకంటి కొండలరావు, పొన్నెకంటి వెంకటేశ్వరరావు, సునీల్, ఇమ్మడి రామారావు, సత్యం ,చిత్తారు వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## జై భీమ్ యూత్ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ 31 ఆవిర్భావ దినోత్సవ వేడుకలు..

ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ జూలై 7/ వైరా (అక్షరంన్యూస్)

వైరా మున్సిపాలిటీ శాంతినగర్ 14 వార్డు నందు జై భీమ్ యూత్, ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలోని ఘనంగా ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. యొక్క వేడుకలకు ఎమ్మార్పీఎస్ వైరా నియోజకవర్గం ఇంచార్జ్ కరిశ రమేష్ పాల్గొని ఎమ్మార్పీఎస్ జెండాని ఎగరవేశారు. అనంతరం శాంతినగర్ ఎస్సీ కాలనీ జై భీమ్ యూత్ ఆధ్వర్యంలో, కేకు కట్ చేసి మిఠాయిలు

పంపిణీ చేపట్టారు. ఈ సందర్భంగా ఎంఆర్పిఎస్ వైర నియోజకవర్గం ఇంచార్జ్ అధ్యక్షులు రమేష్ మాట్లాడుతూ, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ సారధ్యంలో ఆరోగ్యశ్రీ ఉచిత విద్య ఎస్సీ వర్గీకరణ పలు సంక్షేమ పథకాల్లో ముఖ్య పాత్ర పోషించి బడుగు బలహీన వర్గాలకు ఆపద్బాంధవుడులా ఆదుకున్న మహానుభావుడని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైరా మండలం టిడిపి ఉపాధ్యక్షులు పమ్మి అర్జున్ రావు, వైరా మండలం టిడిపి ఎస్సీ సెల్ అధ్యక్షులు పమ్మి సతీష్ మాజీ వార్డ్ మెంబర్ మోదుగు లక్ష్మయ్య పమ్మీ దాసు కుక్కల నాగభూషణం, పింగళి చలపతి, కాకాటి నరసింహారావు, చాట్ల దానేలు మోదుగు సురేష్, కర్లకంటి శ్రీను, కాకాటి వినోద్ కుమార్, పమ్మి రాజు, కర్ల కంటి బాబు, దేవరపల్లి కాంతారావు, కరిశ వాసు, పమ్మి ప్రేమ్ కుమార్, మోదుగు చిన్న లక్ష్మయ్య, కర్ల కంటి వెంకయ్య, నల్లగట్ల సాయి, పిడియాల నరేష్, మోదుగు కృష్ణ, శాంతినగర్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# సీఎంఆర్ చెక్కులు లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ..





ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూలై 7 (అక్షరంన్యూస్)

ఖమ్మం నగరంలోని స్థానిక 39. వ డివిజన్ కు చెందిన 5 మంది అనారోగ్యంతో బాధ పడుతూ చికిత్స పొందిన వారికి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశాల మేరకు సీఎంఆర్ చెక్కులను సోమవారం ఆ డివిజన్ కార్పొరేటర్ మాదూరి ప్రసాద్ తో , వన్ టౌన్ ఇంచార్జ్ మాదూరి సైదారావు, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సీనియర్ నాయకులు షేక్.వసీం,కలిసి మంజూరైన చెక్కులను స్వయంగా ఇంటింటికి

వెళ్లి లబ్ధిదారులకు అందజేశారు.. ఈ కార్యక్రమంలో అబ్బాస్ అలీ, ధనాలకోట రవికుమార్, బలుసు నాగేశ్వరావు, గౌరీ లక్ష్మి, వాణి,సౌమ్య, తదితరులు పాల్గొన్నారు.

## అక్కన్నపేట నూతన ఎస్సైగా ప్రశాంత్



హుస్నాబాద్/సిద్దిపేట జులై 07(అక్షరం న్యూస్)

అక్కన్నపేట మండల నూతన సబ్ ఇన్స్పెక్టర్ గా మొట్టమొదటి విధులకు చాతరాజు ప్రశాంత్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎస్సైగా మొట్టమొదటి బాధ్యతలను అక్కన్నపేట మండలంలోనే చేపట్టడం జరిగిందన్నారు. మండలంలో శాంతి భద్రతల పరిరక్షణే లక్ష్యంగా పనిచేస్తానన్నారు.

## అటవీ సంపదను పునరుద్దరణ

**ప్రతి ఒక్కరూ కనీసం 20 మొక్కలు నాటాలి**

**అప్పుడే లక్ష్యం చేరుకోగలం**

**నిజామాబాద్,జూలై7(** (అక్షరం న్యూస్)

రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం ప్రకారం పచ్చదనాన్ని 33 శాతానికి చేరాలంటే జిల్లాలో ప్రతి ఒక్కరూ 20 మొక్కలు నాటాల్సి ఉంటుందని అధికారులు తెలిపారు. ఈసారి వర్షాలు అంచనాలకు తగ్గట్లుగా కురిస్తే నాటిన మొక్క ల్లో 70నుంచి 80శాతం మొక్కలు బతికే వీలుంది. ఈసారి భారీగా మొక్కలు నాటేందుకు నర్సరీల్లో మొక్కల పెంపకాన్ని ప్రభుత్వం భారీగా చేపట్టింది. గ్రామాలు, పట్టణాల్లో చైతన్యవంతులైన ప్రజలు మొక్కలు నాటే కార్యక్రమంలో భాగస్వాములైతే సంకల్పం నెరవేరినట్లేనని అధికారులు భావిస్తున్నారు. కేవలం ప్రభుత్వం ద్వారానే ఇది విజయవంతం కాదని, ప్రజల

భాగస్వామ్యం కూడా అవసరమని అటవీ అధికారులు అన్నారు. అటవీశాఖ అధికారుల నిర్లక్ష్యం మూలంగా చాలా చోట్ల అడవి తగ్గిపోయింది. పచ్చదనం కాస్తా కనుమరుగై మైదానాలను తలపిస్తోంది. కామారెడ్డి జిల్లా అంటే ఒకప్పుడు సువిశాల అటవీ ప్రాంతం ఇప్పుడు కాస్తా అడవి హరించుకుపోవడంతో వర్షాలు లేక ఏటా అక్కడక్క డ అల్ప వర్షాపాతం సైతం నమోదు అవుతోంది. అటవీ సంపదను పునరుద్ధరించి ఇలాంటి పరిస్థితులను అధిగమించడానికి ప్రభుత్వాలు మొక్కలు నాటే కార్యక్రమాలను అమలు చేస్తున్నాయి. ఏటా లక్షలాది మొక్కలను నాటుతూ పల్లెల్లో పచ్చదనం వెల్లివిరిసే లా చూస్తోంది. టేకు మొక్కలతో పాటు వివిధ రకాల పూలు, పండ్ల మొక్కలు, యూకలిప్టస్, కానుగ, వేప, జామాయిల్ తదితర రకాల మొక్కలు కొద్ది రోజుల్లోనే నాటేందుకు సిద్ధం కానున్నాయి. మొక్కలు నాటడంలో కొన్ని శాఖలు విఫలం అయ్యాయనే ఆరోపణలు ఉన్నాయి. ఈసారి మా త్రం అలాంటివి పునరావృతం కాకుండా పటిష్టవంతమైన చర్యలు తీసుకుంటున్నారు. నాటిన మొక్కలను బతికించుకునేందుకు ప్రభుత్వం ఈసారి ప్రత్యేకంగా దృష్టి సారించింది. వానలు సంవృద్ధిగా కురిసే అవకాశం ఉందన్న అంచనాల నేపథ్యంలో నాటిన మొక్కలకు జీవం పోసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్లకు ప్రభుత్వం నుంచి ఆదేశాలు వచ్చాయి.

## గ్రామాల్లో పచ్చదనం నెలకొనాలి

**వనమహోత్సవంలో అంతా పాల్గొనాలి**

**కామారెడ్డి,జూలై7** (అక్షరం న్యూస్)

వాతావరణంలో అసమానతలు తొలగించేందుకు పర్యావరణాన్ని రక్షించడంలో మొక్కలు పెంపకం తప్పనిసరి అని కాంగ్రెస్ నేత, మాజీమంత్రి షబ్బీర్ అలీ తెలిపారు. పర్యావరణ హితం కోసం మొక్కలు నాటడడంలో ప్రతి ఒక్కరూ మమేకం కావాలని అన్నారు. ఇది లాభాపేక్ష లేని కార్యక్రమంగా చూడాలన్నారు. వర్షాలు సకాలంలో రావాలన్నా ప్రజలంతా మొక్కల పెపంపకంలో భాగస్వాములు కావాలన్నారు. అధికారులు,ప్రజాప్రతినిధులు ఏదైనా గ్రామాన్ని దత్తతగా భావించి పెద్ద ఎత్తున మొక్కలు నాటాలని అన్నారు. వ్యాపార దృక్పథంతో చూడకుండా సమాజానికి ఏదైనా పది కాలాల పాటు మేలు కలిగేలా ఉండే ఇలాంటి కార్యక్రమంలో భాగస్వాములు కావాలని కోరారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న వనమహోత్సవం కార్యక్రమంలో పాల్గొని భావితరాలకు పచ్చదనం, ఆరోగ్యకర సమాజాన్ని అందించాలని అన్నారు. నేషనల్ హైవే అథారిటీ వారికి అటవీ శాఖ వారు మొక్కలు నాటడం చేపడుతారని తెలిపారు.

# మొక్కల పెంపకం మన బాధ్యత కాదా ?

**హైదరాబాద్,** ((అక్షరం న్యూస్)

మొక్కలు నాటడం, సంరక్షించడం నిత్యకృత్యంగా కావాల్సిన కార్యక్రమాన్ని ప్రజలు మరిచి పోయారు. గతంలో చెరువుల,పొలంగట్లు, ఖాళీ ప్రదేశాల్లో మొక్కలు నాటడం విధిగా భావించేవారు. రైతులు నిత్యం ఏదో ఒక మొక్కను నాటుతూపచ్చదనానికి పాటుపడేవారు. కానీ కాలం మారింది. ప్రజల జీవన విధానం మారింది. దీంతో పర్యావరణ రక్షణకు అవసరమైన మొక్కలను పెంచడం మానేశారు. దీనికితోడు వెనకటికి పెంచిన మొక్కలను తెగనమ్ముతున్నారు. దీంతో గ్రామాలన్నీ ఎడారులుగా మారుతు న్నాయి. మొక్కలు పెంచడం కూడా ప్రభుత్వానిదే బాధ్యత అన్నట్లుగా తయారయ్యింది.ఇందులో తమ ప్రమేయం లేదన్నట్లుగా ప్రజలు మిన్నకుండిపోతున్నారు. వాతవరణ ప్రతికూలతలు అనుభవంలోకి వస్తున్నా..మొక్కలను పెంచడం, చెరువులను సంరక్షించడం వంటి పనులు మానేశారు. సముద్రతీరంలో ఉండే మడ అడవులను కూడా ధ్వంసం చేసిన చరిత్రకొందరిది. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ప్రజలు మొక్కల పెంపకంపై పెద్దగా శ్రద్ద చూపడం లేదు. అడవుల నరికివేత కారణంగా గ్రామాల్లో కోతులు స్వైర విహారం చేస్తున్నాయి. పంటలను నాశనం చేస్తున్నాయి. దీంతో పంటలను కాపాడుకునేందుకు రైతులు నానా తంటాలు పడుతున్నారు. మొక్కలు పెంచితే కొతులు వస్తాయని కొత్త సిద్దాంతం ఇప్పుడు వల్లె వేస్తున్నారు. దీంతో పొలంగట్ల వద్ద కూడా ఉన్నచెట్లు మాయం అవుతున్నాయి. అడవులతో పాటు, కొండలు,గుట్టలను కూడా నేలమట్టం చేసేస్తున్నారు. దీంతో పర్యావరణ విధ్వంసం జరుగుతున్నా పట్టించుకోవడం లేదు. ఈ కక్రమంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వనమహోత్సవం సోమవారం నుంచి మొదలు అయ్యింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అటవీశాఖ మంత్రి కొండా సురేఖతో కలిసి హైదరాబాద్‌లోని రాజేంద్రనగర్‌లో అధికారికంగా ప్రారంభించారు. గత బిఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలోనూ హరితహారం విరివిగా చేపట్టారు. ఎవు కార్యక్రమం చేపట్టినా మార్పు రావడం లేదు. ఎందుకంటే ఉద్యమంగా మొక్కల పెంపకం సాగితే తప్ప మార్పు కనిపించదు. ఇకపోతే వన మహోత్సవానికి అటవీశాఖ అధికారులు నెల రోజుల నుంచి తీవ్ర కసరత్తు చేస్తున్నారు. ఇతర శాఖల ఉన్నతాధికారుల సమన్వయంతో మొక్కలు నాటే కార్యక్రమాన్ని విజయ వంతంగా పూర్తిచేయాలని ప్రణాళికలు రూపొందించారు. వర్షాలు కురుస్తున్న ప్రాంతాల్లో మొక్కలు నాటే నాటేందుకు సిద్ధమయ్యారు. ఈ ఏడాదిలో వనమహోత్సవంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 18.02 కోట్ల మొక్కలు నాటాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. గతంలో మాదిరిగా కాకుండా నాటిన ప్రతి మొక్కను బతికించడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని ముందస్తు ప్రణాళికలు తయారు చేశారు. ముఖ్యంగా నాటిన మొక్కలకు నీటి సదుపాయం



విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని భావిస్తున్నారు. గతంలో నాటిన మొక్కలు చనిపోతే వాటి స్థానంలో కొత్త మొక్కలు నాటేవారు. ఒకప్పుడు ఎక్కడ చూసినా వేప, తుమ్మ, మామిడి, మర్రి,రావి ఈత వంటి చెట్లు ఎక్కడపడితే అక్కడ దర్శనం ఇచ్చేవి. కానీ కాలక్రమంలో ఉన్నవి నరికివేయగా, కొత్తగా మొక్కలునాటే పద్దతని ప్రజలు మరచిపోయారు. ఇరు తెలుగు రాష్ట్రాల్లో అను వృక్ష జాతులకు చోటు లేకుండా చేశాయి. కలుపు మొక్కలు, విదేశీ జాతులను తొలగించి, కొత్తగా మళ్లీ మన నేలలలకు అనువైన మనజాతి మొక్కలను నాటాల్సిన అవసరం ఎంతైనా ఉంది. సాంప్రదాయ స్థానిక మొక్కలను పునరుద్ధరించడానికి, బదులు ఏటా నిర్లక్ష్యం చేస్తున్నారు. కలప, అటవీ పండ్లు, అటవీ పూల జాతులు, వివిధ రకాల వెదురు జాతులను నాటాలని ప్రణాళిక రూపొందించినా అమలు కావడం లేదు. ఇకపోతే తెలంగాణలో రైతులకు వ్యక్తిగత ఆదాయానిచ్చే పండ్ల మొక్కలు పెద్ద ఎత్తున నాటేందుకు పంపిణీ చేస్తున్నారు. ఇంటి ఆవరణంలో పెంచే మొక్కలకు ప్రాధాన్యత ఇవ్వనున్నారు. ప్రధానంగా పండ్ల మొక్కల


ను ఎక్కువగా పంపిణీ చేయనున్నారు. ప్రభుత్వ స్థలాల్లో పూల మొక్కలు నాటేందుకు చర్యలు తీసుకో నున్నారు. జూలై, ఆగస్టు మాసాల్లో మొక్కలు నాటే లక్ష్యం పూర్తి చేస్తేనే, వర్షాకాలం పూర్తయ్యేనాటికి నాటిన మొక్కలు దాదాపు 90 శాతంకు పైగా బతుకుతాయని అటవీ అధికారులు అంచన వేస్తున్నారు. ఈ సారి వంద శాతం మొక్కలు నాటాలని టార్గెట్ పెట్టుకున్నట్లు అధికారులు పేర్కొంటున్నారు. నాటే మొక్కలను ఇతర ప్రాంతాల నుంచి తీసుకొచ్చి నాటకుండా అదే గ్రామంలో వన నర్సరీల ద్వారా పెంచిన మొక్కలు నాటే అలవాటును ప్రజల్లో ప్రోత్సహించడం అవసరం. మొక్కలు నాటే కార్యక్రమం, వాటిని పెంచేందుకు స్థానిక ప్రజా ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు, ప్రకృతి ప్రేమికులను భాగస్వాములుగా కాలవాల్సి ఉంది. ప్రతి ఒక్కరు మొక్కలు నాటే విధంగా ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమాలు చేపట్టాలి. ఇంటి పేరట్లో గులాబీ, మందార, సీతాఫలం, జామ, ఉసిరి, అల్లనేరేడు, మునగ, కానుగ, తులసి, ఈత మొక్కలతో పాటు- పలు ఔషద మొక్కలు, పూల మొక్కలను పంపిణీ చేసి ప్రజలు పెంచేలా చేయాలి. పూల మొక్కలను ప్రభుత్వ స్థలాలు, రహదారులకు ఇరువైపులా, పొలం, చెరువు గట్లు-, ప్రభుత్వ కార్యాలయాలు, ప్రైవేటు సంస్థలు, పరిశ్రమలు, కమ్యూనిటీ కేంద్రాలు, వైద్య శాలలు, అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ, ప్రైవేటు- పాఠశాలలు, కళాశాలల ఆవరణల్లో విరివిగా నాటాలి. ముఖ్యంగా విద్యార్థులను మొక్కలు నాటేలా కార్యక్రమం చేపట్టాలి. ఈత, తాటి, వేప, చింత, కుంకుడు మొక్కలు నాటించేందుకు ఏటా చర్యలు చేపట్టాలి. పెద్ద ఎత్తున మొక్కలు నాటిన వారిని గుర్తించి ప్రోత్సాహకాలు ఇవ్వడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు పెద్దపీట వేయవచ్చు. ఇకపోతే తెలంగాణలో వనమహోత్సవంలో గ్రామీణాభివృద్ధి శాఖ ఇతర శాఖల కంటే ఎక్కువ మొక్కలు నాటనుంది. ఈ శాఖ పరిధిలో 7 కోట్ల మొక్కలు నాటేందుకు లక్ష్యంగా పెట్టుకుంది. ఇప్పటి వరకు 2.30 కోట్ల మొక్కలు నాటేందుకు కావాల్సిన గుంతలను సిద్ధం చేసి ఉంచారు. ఇంటింటికి ఆరు మొక్కల చొప్పున మొక్కలు పంపిణీ చేయనున్నారు. ఆగస్టు చివరి నాటికి మొక్కలు నాటే కార్యక్రమాన్ని పూర్తి చేయాలని ఆ శాఖ మంత్రి సీతక్క అధికారులను ఆదేశించారు. ఈ సారి తాటి, ఈత మొక్కలు నాటేందుకు పెద్దపీట వేశారు. అత్యధికంగా ఈ సంవత్సరం 25 లక్షల మొక్కలు తాటి, ఈత మొక్కలు నాటనున్నారు. అంతే కాకుండా రైతులకు వ్యక్తిగతంగా ఆదాయాన్ని సమకూర్చే పండ్లతోటల మొక్కలు నాటేందుకు తొలి ప్రాధన్యత కల్పించారు. 22 వేల ఎకరాల విస్తీర్ణంలో మొక్కలు పెంచనున్నారు. ప్రజల్లో చైతన్యం తీసుకుని వచ్చేందుకు గ్రామాల వారీగా కార్యక్రమలు చేపడితే మంచి ఫలితం ఉంటుంది. తెలుగు రాష్ట్రాల్లో ఇందుకు కార్యచారణ తో ముందుకు సాగాలి.

# మరోమారు ట్రంప్ సుంకాల హెచ్చరిక

**బ్రిక్స్ దేశాలపై అదనంగా పదిశాతం విధింపు**

వాషింగ్టన్,జూలలై7(అక్షరం న్యూస్)

వాణిజ్య సుంకాల విషయంలో కఠిన వైఖరి అవలంబిస్తోన్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తాజాగా మరో కీలక ప్రకటన చేశారు. బ్రిక్స్ అనుకూల దేశాలపై అదనపు టారిఫ్‌లు విధిస్తామని హెచ్చరించారు. ఈమేరకు తన ట్రూత్ సోషల్‌లో పోస్ట్ పెట్టారు. బ్రిక్స్ అమెరికా వ్యతిరేక విధానాలకు మద్దతిచ్చే ఏ దేశానికైనా అదనంగా 10శాతం టారిఫ్‌లు విధిస్తాం. ఇందులో ఎలాంటి మినహాయింపులు ఉండవు అని ట్రంప్ స్పష్టంచేశారు. బ్రిక్స్ అమెరికా వ్యతిరేక విధానాలతో జతకట్టే దేశాలపై అదనంగా 10శాతం సుంకం విధించనున్నట్లు- ట్రంప్ ప్రకటించాడు. అమెరికన్ వ్యతిరేక విధానాలతో జతకట్టే ఏ దేశానికైనా అదనంగా 10శాతం సుంకం విధించబడుతుంది. ఈ విధానానికి ఎటువంటి మినహాయింపులు ఉండవని ట్రూత్ సోషల్ పోస్ట్‌లో ట్రంప్ పేర్కొన్నారు. ట్రంప్ తన పోస్ట్‌లో పేర్కొన్న ట్రంప్ అమెరికన్ వ్యతిరేక విధానాలు ఏమిటన్నవి వివరించలేదు. బ్రెజిల్, రష్యా, భారతదేశం, చైనా మరియు దక్షిణాఫ్రికాలు 17వ బ్రిక్స్ సమ్మిట్‌లో దాని సభ్యులు, భాగస్వాములు మరియు అవుట్‌రీచ్ ఆహ్వానితులు పాల్గొన్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విచక్షణారహిత దిగుమతి సుంకాలను బ్రిక్స్ నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. బ్రిక్స్ కూటమి 2009లో జరిగిన దాని మొదటి శిఖరాగ్ర సమావేశంలో బ్రెజిల్, రష్యా, భారతదేశం




మరియు చైనాలున్నాయి. తరువాత ఈ కూటమి దక్షిణాఫ్రికాను చేర్చుకుంది. గత సంవత్సరం ఈజిప్ట్, ఇథియోపియా, ఇండోనేషియా, ఇరాన్, సౌదీ అరేబియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, ఇండోనేషియాలను సభ్యులుగా చేర్చింది. బ్రెజిల్ వేదికగా బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు జరుగుతున్నవేళ ట్రంప్ ప్రకటన చర్చనీయాంశంగా మారింది. రియో డి జనీరో నగరంలో ఈ సదస్సు ప్రారంభమైంది. ఇందులో భారత ప్రధాని మోదీ సహా పలువురు దేశాధినేతలు, ప్రతినిధులు పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు అమెరికా విధానాలను ఉద్దేశిస్తూ సుంకాల అంశాన్ని వారు ప్రస్తావించి నట్లు వార్తలు వచ్చాయి. ఈనేపథ్యంలోనే ట్రంప్ స్పందించినట్లు తెలుస్తోంది. మరోవైపు, ప్రపంచ దేశాలతో ట్రేడ్ డీల్స్ అంశం పైనా ట్రంప్ పోస్ట్ చేశారు. వాణిజ్య చర్చలకు సంబంధించి సోమవారం నుంచి పలు దేశాలకు లేఖలు పంపించనున్నట్లు- తెలిపారు. కొత్త టారిఫ్‌లు, అమలు తేదీని అందులో స్పష్టంగా పేర్కొన్నట్లు- వెల్లడించారు. మరోవైపు, ఈ నూతన వాణిజ్య సుంకాల తాత్కాలిక నిలిపివేతను అగ్రరాజ్యం మరికొన్ని రోజులు పొడిగించింది. తొలుత జులై 9 డెడ్‌లైన్ ఉండగా.. తాజాగా ఆగస్టు 1 నుంచి నూతన టారిఫ్‌లను అమలుచేయనుంది. ఈమేరకు అమెరికా వాణిజ్య మంత్రి హోవార్డ్ లుట్నిక్ ధ్రువీకరించారు. దీంతో అగ్రరాజ్యంతో వాణిజ్య చర్చల కోసం ఇతర దేశాలకు మరింత సమయం లభించినట్లయ్యింది.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609